: fb.com/vaartha
epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్
14-3-2023
మంగళవారం
సంపుటి : 29
సంచిక : 42,
పేజీలు : 8+4
వెల : 6.50

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM


తెలుగు పాట ఖ్యాతి ఖండాంతరాలను దాటింది. కళలకు ఎల్లలు లేవని నిరూపించింది. ఆర్ఆర్ఆర్‌లోని 'నాటు నాటు' పాటకు ఆస్కార్ పురస్కారం భారతీయ చలన చిత్ర చరిత్రలో సరికొత్త అధ్యాయం. 95వ ఆస్కార్ పురస్కారానికి మొత్తం ఐదు పాటలు నామినేట్ కాగా, వాటిలో నాటు నాటు పాట మాత్రమే ఎంపిక కావడం ఒక విశేషమైతే, ఈ అత్యున్నత అవార్డు మరో భారతీయ డాక్యుమెంటరీ చిత్రానికి కూడా లభించడం మరో విశేషం.







తెలుగు పాట ఇప్పుడు ప్రపంచవ్యాప్తమైంది.
-రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ప్రతిష్టాత్మక గౌరవం అందుకున్న ఆర్ఆర్ఆర్ టీమ్‌కు అభినందనలు.
-ప్రధాని నరేంద్ర మోడీ



తెలుగు భాషలోని మట్టి వాసనలు వెలుగులోకి తెచ్చిన నాటు పాట.
-ముఖ్యమంత్రి కెసిఆర్



ఈ విజయం ఆర్ఆర్ఆర్ చిత్రానికే కాదు.. మొత్తం దేశానికి లభించిన అరుదైన గౌరవం.
-రాజమౌళి

# తెలుగు పాటకు పట్టాభిషేకం

## ఆస్కార్ అందుకున్న 'నాటు.. నాటు'

### ప్రపంచ గౌరవం సాధించిన 'ఆర్ఆర్ఆర్'
### లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ వేదికపై ఆనందడోలికల్లో
### రాజమౌళి, కీరవాణి, చంద్రబోస్ ఎన్టీఆర్, రామ్‌చరణ్
### కోట్లాది అభిమానుల జేజేలు అందుకున్న ట్రిబుల్ఆర్ టీమ్
### 'ది ఎలిఫెంట్ విష్పరర్స్' డ్యాక్యుమెంటరీ చిత్రానికి ఆస్కార్
### అభినందనలు తెలిపిన ప్రధాని, సిఎంలు కెసిఆర్, జగన్ ఇతర ప్రముఖులు


మరికొన్ని వార్తలు 2, 5 పేజీల్లో


**లాస్‌ఏంజెల్స్, మార్చి 13:** ప్రపంచం మొత్తం యావత్తుఎదురుచూసిన ఆస్కార్ అవార్డుల వేడుక అట్టహాసంగా కొనసాగింది. లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్స్‌లో సోమవారం ఉదయం ఐదున్నర గంటలకు ప్రారంభం అయిన ఈ వేడుకల్లో ఆర్ఆర్ ఆర్ చిత్రం పాట నాటునాటు ఇపుడు విశ్వవ్యాప్తం అయింది. అందరి ఆశలు అంచనాలకు తగినట్లుగానే ఆర్ఆర్ఆర్ ఆస్కార్ విజేతగా నిలిచింది. ఒరిజినల్ సాంగ్‌కేటగిరీలో నాటునాటు పాటకు ఈ అవార్డు రావడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అయింది. ఎనిమిది దశాబ్దాలు దాటిన తెలుగు సినీ చరిత్రలో ఇప్పటివరకూ ఏ తెలుగు సినిమాకు రాని ప్రపంచస్థాయి గుర్తింపు ఇది. దీనిపై యావత్ తెలుగుప్రజలు సంతోషం వ్యక్తంచేసారు. ఆర్ఆర్ఆర్ టీమ్‌కి అభిమానులతోపాటు సినీ సెలబ్రిటీలు రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు. ఆస్కార్ అవార్డు ఫస్ట్ ఇండియన్ ఫీచర్‌ఫిలిమ్‌కూడా ఆర్ఆర్ఆర్ కావడమే విశేషం. ఒరిజినల్‌సాంగ్‌కేటగిరీలో ఆర్ఆర్ఆర్ పాటకు అవార్డు దక్కింది. పాటకు సంగీతం అందించిన కీరవాణి, పాటను రాసిన రచయిత చంద్రబోస్ స్టేజ్ ఎక్కి అవార్డును అందుకున్నారు. స్టేజిపై కీరవాణి యావత్‌భారత అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 95వ అకాడమీ అవార్డుల్లో ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో 81 పాటలు పోటీపడ్డాయి. అందులో 15 పాటలను క్రోడీకరించారు. వాటినుంచి ఐదు పాటలను నామినేట్‌చేసారు. ఫిక్షనల్ పీరియాడిక్ మూవీగా ≫2

# మరో పరీక్ష కూడా లీక్



### సంచలనం సృష్టిస్తున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నపత్రాల లీకేజి స్కాం
### ఇద్దరు కమిషన్ ఉద్యోగులు సహా తొమ్మిది మంది అరెస్టు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షా పత్రాల స్కాంలో మిస్టరీ వీడింది. ఈ గోల్‌మాల్‌లో కమిషన్ ఉదో ్యగి పులిదిండి ప్రవీణ్ కుమార్ (32), అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అట్ల రాజశేఖర్ అలియాస్ అట్ల రాజశేఖర్ రెడ్డి ఉరఫ్ రాజు (35)తో పాటు మరో ఏడుగురు వున్నట్లు తేలింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి నాలుగు పెన్ డ్రైవ్‌లు, మూడు ల్యాప్‌టాప్‌లు, మరోకంప్యూటర్, తొమ్మిది సెల్‌ఫోన్లు, ఒక ఐ ప్యాడ్‌ను జప్తు చేశారు. దీ నికి సంబంధించిన వివరాలను దక్షిణ, పశ్చిమ మండల డిసిపి కిరణ్ కారె సోమవారం రాత్రి మీడియాకు వెల్లడించారు.

రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరగాల్సిన పట్టణ భవన ప్రణాళిక పర్యవేక్షణ అధికారుల పోస్టుల భర్తీ, ఈ నెల 15వ తేదీన జరగాల్సిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాల పేపర్ లీక్ అయిందనే నేపథ్యంలో వాటిని సర్కారు శనివారం రాత్రి ఉన్నపళంగా రద్దు చేయ డం తెలిసిందే. దీనిపై గుర్తు తెలియని వ్యక్తి 100కు ఫోన్‌చేసి ఈ గోల్‌మాల్‌పై పోలీసులకు సమాచారం అందించడంతో ఈ వ్యవహారం రట్టవడం విదితమే. కాగా దీ నిపై పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేసిన ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన బేగంబజార్ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు భిన్న కోణాల్లో విచారణ చేబట్టగా సంచ లన విషయాలు వెలుగు చూశాయి. ఈ గోల్‌మాల్ వెనుక కమిషన్ ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్‌గా వున్న ప్రవీణ్ కుమార్ (ఇతను కమిషన్ కార్యదర్శి అనితా రామచం ద్రన్ పిఎ కూడా) ప్రవీణ్ కుమార్ సూత్రధారిగా తేలింది. తనకు పరిచయం వున్న రేణుక (35) అనే ఒ ప్రభుత్వ ఉపాధ్యాయురాలి కోసం అతను ఈ గోల్‌మాల్‌కు పాల్పడినట్లు తేలింది. ఇందుకుగానూ అతను కమిషన్‌లో అవుట్ సోర్సింగ్ పద్దతిన టెక్నాలజి విభాగంలో పనిచేస్తున్న అట్ల రాజశేఖర్ (35)తో కలిసి వ్యూహం పన్నాడు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఇటీవల కంప్యూటర్లు అప్ గ్రేడ్ అవడంతో దీనికి సంబంధించిన అన్ని వివరాలను రాజశేఖర్ పూర్తిగా తెలుసుకున్నాడు. దీంతో పాటు కంప్యూటర్ పాస్‌వర్డ్‌లు, యూజర్ ఐడి కూడా ముందుగానే తెలుసుకున్నాడు. వీటి సహాయంతో రాజశేఖర్, ప్రవీణ్‌తో కలిసి ఆదివారం నాడు జరగాల్సిన పట్టణ భవన ప్రణాళిక పర్యవేక్షణ అధికారుల పోస్టుల భర్తీ, ఈ నెల 15వ తేదీన జరగాల్సిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను కమిషన్‌లోని కంప్యూటర్ల నుంచి పెన్‌డ్రైవ్‌లోకి మార్చుకున్నాడు. ఈ వ్యవహారం ఈ నెల రెండవ తేదీన జరిగింది. కంప్యూటర్ల నుంచి కాజేసిన పట్టణ భవన ప్రణాళిక పర్యవేక్షణ అ ధికారుల పోస్టులకు సంబంధించిన ప్రశ్నా పత్రం, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను ఆ తరువాత ప్రవీణ్ కుమార్ తనకు పరిచయం వున్న రేణుకతో పాటు ఆమె భర్త లవద్యావత్ దక్యా నాయక్ (38)లకు ఐదు లక్షల రూపాయలకు అమ్మారు. మరుసటి రోజున రేణుక ప్రవీణ్ కుమార్‌కు మరో ఐదు లక్షల రూపాయలు ఇచ్చింది. ఈ రెండు పరీక్షలతో పాటు ఈ నెల ఐదవ తేదీన జరిగిన ఎఈ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాన్ని కూడా రాజశేఖర్, ≫2



సోమవారం హైదరాబాద్‌లో క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో
# 90% పోలింగ్
### 16న ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం పోలింగ్ ముగిసే వరకు 90 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు ప్రకటించారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్‌ను నిర్వహించారు. అయితే సాయంత్రం 4గంటల లోపుగా పోలింగ్ కేంద్రాలకు ≫2



## సిబిఐ మాజీ డైరెక్టర్ కె.విజయరామారావు
# కన్నుమూత
### సిఎం కెసిఆర్, చంద్రబాబు, పలువురు మంత్రులు, నేతల సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 13:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సిబిఐ మాజీ డైరెక్టర్ కాకులమర్రి విజయరామారావు (86) కన్నుమూశారు. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబ సభ్యులు ఉదయం జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. పైగా కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స పొందుతూ రాత్రి 7 గంటల సమయంలో ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు వెల్లడించారు. ఆయన ఐపిఎస్ అధికారిగా ఎన్నో బాధ్యతలు నిర్వహించడంతో పాటు, రాజకీయాల్లోనూ క్రియాశీలకంగా పనిచేశారు. విజయరామారావు 1959 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. వరంగల్ ఏటూరునాగారంలో 1937 ఏప్రిల్‌లో జన్మించారు. ఆయన పాఠశాల విద్యాభ్యాసం నెల్లూరు జిల్లా వెంకటగిరిలో సాగింది. అనంతరం మద్రాసు యూనివర్సిటీలో బిఏ పూర్తి చేశారు. తర్వాత కొంతకాలం ఎస్ఆర్ఎస్ కాలేజీలో లెక్చరర్‌గా ఉద్యోగంలో చేరాడు. ≫2

# రభస.. రభస
### పార్లమెంటు లోపల, వెలుపల బిఆర్ఎస్ ఆందోళన



సోమవారం పార్లమెంటు వద్ద ఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ ఎంపీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి13:** ఈడీ,సిబిఐ వంటి దర్యాప్తు సంస్థల దాడులపైనా తక్షణమే ఉభయ సభల్లో చర్చించాలని,అదానీ వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) వేయాలని బిఆర్ఎస్ ఎంపీలు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్,విపక్ష ఎంపీల నినాదాలతో పార్లమెంట్ ఉభయ సభలు అట్టుడికాయి. రెండో విడత పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే, ఈడీ,సిబిఐ దర్యాప్తు సంస్థల దాడులు,అదానీ వ్యవహారంపై వెంటనే ఉభయ సభల్లో చర్చించాలని బిఆర్ఎస్ ఎంపీలు పట్టుబట్టారు. ఈ విషయమై లోక్‌సభలో పార్టీ లోక్‌సభా పక్ష నేత,ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభలో పార్టీ పార్లమెంటరీ నేత కె.కేశవరావు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. అయినా కేంద్రం పట్టించుకోకపోవడంతో పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ సభను స్తంభింపచేయడంతో ఉభయ సభలను తొలుత మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. తిరిగి సభలు సమావేశం కాగానే మళ్లీ అదే తీరుగా ఎంపీలు ఆందోళనకు దిగడంతో ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎంపీలు,విపక్షాల ఎంపీలతోకలిసి పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ≫2

## నిజామాబాద్‌లో ఘోర ప్రమాదం
### నలుగురు దుర్మరణం, పలువురికి గాయాలు
3లో





ఆలస్య రుసుములో రాయితీతో లాప్స్ అయిన మీ ఎల్ఐసి పాలసీని పునరుద్ధరించుకొనే అవకాశం.
కాల వ్యవధి -01/02/2023 నుండి 24/03/2023

ఈ సదవకాశాన్ని వదులుకోకండి!

| అందవలసిన మొత్తం ప్రీమియం | ఆలస్య రుసుములో రాయితీ శాతం | గరిష్ట రాయితీ పరిమితి |
|---|---|---|
| ₹1,00,000 వరకు | 25% | ₹2,500 |
| ₹1,00,001 నుంచి ₹3,00,000 వరకు | 25% | ₹3,000 |
| ₹3,00,001 మరియు అంతకు మించి | 30% | ₹3,500 |

*ప్లాన్ షరతుల ప్రకారం, పాలిసీలను మొదటి చెల్లించని ప్రీమియం తేదీనుండి, 5 ఏళ్ళలోగా పునరుద్ధరించుకోవచ్చు

ప్రత్యేకమైన ఆఫర్: ఈ క్యాంపెయిన్‌లో పునరుద్ధరించబడిన అన్ని అర్హతగల NACH మరియు బిల్ పే రిజిస్టర్డ్ పాలిసీలపైన ₹5.00 (GST మినహాయించుకుని)ల ఫ్లాట్ రేటుగా లేటు ఫీజు విధించబడుతుంది.

కనెక్ట్ అయి ఉండండి. ఎల్ఐసితో మీ మొబైల్ నంబర్, ఈమెయిల్ ఐడి మరియు ప్యాన్ వివరాలను అప్ డేట్ చేసుకోండి.

డౌన్ లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ 'ఎల్ఐసి డిజిటల్'
కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827
సందర్శించండి: licindia.in
8976862090 'Hi' చెప్పండి
వివరాలకై, మీ ఏజెంటుని/ దగ్గరలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా మీ నగరం పేరుని 56767474కి SMS చెయ్యండి.
LIC India Forever
IRDAI Regn No.: 512

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కల్పితమైన/మోసంతోకూడిన ఆఫర్ల గురించి జాగ్రత్తగా ఉండండి.
ఐఆర్‌డిఏఐ, ఇన్సూరెన్స్ పాలసీల అమ్మకం, బోనస్ ప్రకటనలు లేదా ప్రీమియంల పెట్టుబడి వంటి కార్యకలాపాలలో ప్రమేయం కల్పించుకోదు. అటువంటి కాల్స్ పొందిన ప్రజలు పోలీసులకి ఫిర్యాదు చెయ్యాలని అభ్యర్థిస్తున్నాము. రిస్క్ ఫ్యాక్టర్లు, షరతులు మరియు నిబంధనల గురించిన మరిన్ని వివరాలకై, ఒక అమ్మకాన్ని ముగించే ముందు దయచేసి సేల్స్ బ్రోచర్ని జాగ్రత్తగా చదవండి.

Azadi Ka Amrit Mahotsav
LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC/M1/2022-23/28/Tel

# మా సంతోషానికి అవధుల్లేవు..

**ఈ అవార్డు మొత్తం భారత దేశానికే గుర్తింపు!**

**జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్**



సోమవారం లాస్‌ఏంజెల్స్‌లో రాజమౌళి, ఎన్టీఆర్, రామ్‌చరణ్ తదితరులు

**లాస్‌ఏంజెల్స్,మార్చి 13:** ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ట్రిపుల్ ఆర్ చిత్రంలోని నాటునాటు పాటకు ఆస్కార్ రావడంతో ఇపుడు ఆపాట ప్రపంచదేశాల్లో మారుమోగుతోంది. అవార్డుల ప్రధానోత్సవానికి హాజరయిన ఆ చిత్రంలోని హీరో జూనియర్ ఎన్టీరామారావు మాట్లాడుతూ సంతోషంతో తనకు మాటలు రావడంలేదన్నాడు. కేవలం విజయం మాత్రమేకాదని, ఆర్‌ఆర్‌ఆర్ చిత్రానికే కాదని, మొత్తం భారత దేశానికి లభించిన అరుదైన గౌరవమని పేర్కొన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులోభారతీయ సినిమా మరింత దూరం వెళ్లగలదని ఆయన ఆకాంక్షించారు. కీరవాణి, చంద్రబోస్‌లకు ఈసందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారు. అలాగే డాక్యుమెంటరీ ఫిలిం యూనిట్ కిర్తీ గోన్సాల్వెజ్ ఇతర బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్‌నటుడు రామ్‌చరణ్ కూడా తాను పాల్గొన్న పాటకు అవార్డు రావడంపై హర్షం ప్రకటించారు. ఇందుకు ఆర్‌ఆర్‌ఆర్ టీమ్‌ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మా టీమ్ విజయం సాధించిందని, భారతీయ సినిమాగా ఆస్కార్ గెలిచామని భారత దేశం మొత్తానికి ఈ ఆస్కార్ వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. మాజీవితాల్లోట్రిపుల్ ఆర్ సినిమా అత్యంత ప్రత్యేకమైనదని, అలాగే భారతీయ చలనచిత్రరంగంలోకూడా ప్రత్యేకతను సంతరించుకున్నదన్నారు. చలనచిత్రరంగంలో కోహినూర్ వజ్రం లాంటివారు ఎస్ఎస్ రాజమౌళి, ఎంఎంకీరవాణిలని వారి కృషివల్లనే ఆస్కార్‌కు తెలుగు చలనచిత్రం చేరువ అయిందన్నారు.



సోమవారం లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఆస్కార్ వేదికపై నాటునాటు పాట ఆలపిస్తున్న దృశ్యం

# తెలుగు పాటకు పట్టాభిషేకం

≫ రాజమౌళి దర్శకత్వంలోరూపొందిన ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలోని నాటునాటు పాటలో ఎన్టీఆర్, రామ్‌చరణ్‌కలిసి డాన్స్‌చేయడం విశేషం. ఈ పాటను రాజమౌళి 17 రోజులపాటు చిత్రీకరించారు. వారంరోజులపాటు పాటను నృత్యదర్శకుడు ప్రేమ్‌రక్షిత్ రిహార్సల్స్ చేయించిన తర్వాత షూట్‌చేసారు. 150 మంది నర్తకులు, 200 మంది యూనిట్ సభ్యులతో ఈ పాట చిత్రీకరణ అంతా సందడిగా సాగింది. కీరవాణి సంగీత సార్థ్యం వహించిన ఈపాటను చంద్రబోస్ రాయగా రాహుల్‌సిప్లిగంజ్, కాలభైరవలు పాడిన సంగతి తెలిసిందే.

**ఆస్కార్ అవార్డు పొందిన భారత డాక్యుమెంటరీ**

ఆస్కార్ 95వ అవార్డుల ప్రధానోత్సవంలో భారతీయ చిత్రం తొలి అవార్డును సొంతంచేసుకుంది. బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్‌ఫిలిమ్‌విభాగంలో భారత్‌నుంచి నామినేట్ అయిన ది ఎలిఫెంట్ విస్పరర్స్ ఆస్కార్‌ను దక్కించుకుంది. ఈ మేరకు దర్శకురాలు కార్తికి గోన్సాల్వెజ్, నిర్మాత గునీత్ మోగ్నలు అవార్డులు అందుకున్నారు. తమ శ్రమను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డును అందించిన అకాడమీ బృందానికి ధన్యవాదాలుచెప్పారు. ఈ డార్యుమెంటరి ఒటిటి నెట్‌ఫ్లిక్స్‌లోప్రసారం అవుతోంది. రఘు, ఆమ్ము అనే రెండు అనాథ ఏనుగు పిల్లలు వాటిని ఆదరించిన దంపతుల కథను చిత్రంగామలిచారు. 42 నిమిషాల నిడి ఉన్న ఈచిత్రం కనిపించేది ఇద్దరు వ్యక్తులు, రెండు ఏనుగు పిల్లలే. కానీ



'ది ఎలిఫెంట్ విస్పరర్స్' డ్యాక్యుమెంటరీకి ఆస్కార్ అందుకుంటున్న దృశ్యం

దీనికోసం 450 గంటల ఫుటేజిని చిత్రీకరించి ప్రపంచం దృష్టిని ఆకిర్షఇంచి నేడు ఆస్కార్ వేదికపై భారత్ తరపున అవార్డును సొంతంచేసుకున్నారు. దర్శకురాలు కార్తికి గోన్సాల్వెస్ దర్శకురాలిగా తొలిప్రయత్నంలోనే ప్రతిష్టాత్మక అకాడమీ పురస్కారాన్ని సొంతంచేసుకున్న కార్తికి తన సినిమా పై వివరాలను అందించారు.



**14-3-2023 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
సప్తమి సా.04-59; జ్యేష్ఠ తె.04-32
వర్జ్యం ఉ.10-52 ల 12-24
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** సామాన్య ధన లాభం. ప్రత్యర్థుల వ్యూహాల వల్ల కార్య హాని.

**వృషభం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలుంటాయి, ఓర్పుతో వుండండి.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కర్కాటకం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృద్ధులను దర్శిస్తారు.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. విద్యార్థులకు శుభయోగం.

**కన్య:** వృత్తి వ్యాపారులకు లాభం. ఇతరులకు ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** మిత్రులను కలుసుకుంటారు. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**వృశ్చికం:** వ్యాపారులు రుణాలు చేయాల్సి వస్తుంది.

**ధనుస్సు:** వాహన యోగం. ఉద్యోగులు సంయమనంతో వుండడం మంచిది.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** కొత్త రుణాలు చేసి పాత రుణాలు తీరుస్తారు.

**మీనం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారమవుతాయి. శుభ యోగం.

- **పాలకుర్తి సంతోష శర్మ**, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మరో పరీక్ష కూడా లీక్

≫ ప్రవీణ్ కు మార్లు ధన్యా నాయక్‌తో పాటు వారి బంధువులు కేతావత్ నీలేష్ నాయక్ (28), కేతావత్ రాజేశ్వర్ (33), పతివత్ గోపాల్ నాయక్ 929), కేతావత్ శ్రీనివాస్ (30), కేతావత్ రాజేందర్ నాయక్ (31)లకు డబ్బులు తీసుకుని ముందుగానే ఇచ్చేశారు. ఇందులో కేతావత్ శ్రీనివాస్ నాయక్ మేడ్చల్ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే కీలకమైన పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రశ్నా పత్రాలను ప్రవీణ్, రాజశేఖర్‌లు డబ్బులు తీసుకుని విక్రయిస్తున్నట్లు తెలుసుకున్న శ్రీనివాస్ నాయక్, తన బావ అయిన ధన్యా నాయక్‌తో మాట్లాడి ఎఈ పరీక్ష ప్రశ్నా పత్రాన్ని కూడా సంపాదించాడు. కాగా చివరి నిమిషంలో ఈ గోల్ మాల్ వెలుగు చూడడంతో ఆదివారం నాడు జరగాల్సిన పట్టణ భవన ప్రణాళిక పర్యవేక్షణ అధికారుల పోస్టుల భర్తీ, ఈ నెల 15వ తేదీన జరగా ల్సిన వెటర్నరీ అసిస్టంట్ సర్జన్ పరీక్షలను రద్దు చేశారు. కాగా ఐదవ తేదీన జరిగిన ఎఈ పోస్టుల భర్తీకి సంబంధించిన పరీక్ష ప్రశ్నా పత్రం కూడా లీక్ అయినట్లు తేలిందని, దీనిపై స ర్కారుకు నివేదిక ఇచ్చినట్లు డిసిపి తెలిపారు. కాగా కమిషన్ ఉద్యోగులు ప్రవీణ్ కుమార్, రాజశేఖర్‌లు ఇంకా ఏమైనా పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాలను ఇదే విధంగా డబ్బులకు అమ్మారా...? అనే కోణంలో విచారిస్తున్నామని ఆయన తెలిపారు. అరెస్టు చేసిన నిందితులను రిమాండుకు తరలిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావుతో పాటు గోషామహల్ ఎసిపి సతీష్, బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:13/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 687114
2nd Prize Rs.7000/- 12356
3rd Prize Rs.3500/-
06150 07119 24929 28819 39478
44447 46088 54839 55676 94487
4th Prize Rs.200/-
2585 2614 3028 3717 4192 6028 7235
7614 8620 8902
5th Prize Rs.100/-
0900 2173 2279 3488 3954 5373 6099
6413 7365 7833
6th Prize Rs.50/-
0116 2189 2951 4353 5724 7248 8987
0228 2224 2999 4387 5741 7526 9042
0388 2280 3018 4499 5805 7576 9064
0513 2296 3411 4546 5824 7733 9182
0539 2318 3430 4570 5941 7772 9238
0575 2417 3471 4696 5949 7875 9247
0729 2442 3478 4956 5968 8003 9411
0856 2454 3680 5262 6017 8073 9456
0891 2460 3789 5282 6061 8278 9651
1005 2566 3851 5303 6301 8332 9801
1008 2647 3898 5343 6384 8469
1035 2717 3999 5379 6581 8625
1267 2848 4043 5524 6644 8736
1957 2857 4213 5540 6744 8905
2005 2876 4214 5550 6884 8933

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 271543
2nd Prize Rs.7000/- 71594
3rd Prize Rs.3500/-
20017 21093 26185 33252 42713
49959 52989 67722 87775 90845
4th Prize Rs.200/-
1386 2662 3083 3139 3184 3529 4792
6104 7799 8353
5th Prize Rs.100/-
0121 0434 0774 2899 6409 6687 7312
8042 8286 8563
6th Prize Rs.50/-
0548 2582 4453 5862 6886 8213 9224
0848 2657 4563 5887 6903 8407 9227
1114 2664 4600 6008 7270 8445 9250
1414 2867 4722 6070 7542 8461 9251
1452 3175 4723 6136 7724 8474 9500
1508 3213 4808 6174 7729 8605 9540
1660 3387 4885 6394 7801 8607 9679
1676 3395 5090 6473 7906 8664 9814
1689 3755 5113 6525 7920 8686 9827
1836 3851 5346 6596 7945 8735 9907
1893 4041 5461 6614 7995 8808
1918 4180 5528 6631 8036 8936
2292 4251 5621 6809 8081 8949
2466 4302 5673 6823 8189 9112
2492 4325 5721 6837 8192 9211

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:13/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 384867
2nd Prize Rs.7000/- 98267
3rd Prize Rs.3500/-
03023 06778 26930 28152 40185
40562 56198 56797 76789 92923
4th Prize Rs.200/-
1916 3908 4255 4603 5829 6074 6773
6954 8533 9645
5th Prize Rs.100/-
0189 0853 1418 1552 2430 4332 4641
7564 8385 9549
6th Prize Rs.50/-
0108 1690 3478 4990 6509 7324 9101
0115 1804 3532 4997 6538 7428 9138
0222 1874 3544 5024 6628 7462 9189
0260 1936 3726 5025 6629 7533 9194
0342 2041 3743 5042 6699 7602 9246
0362 2179 3991 5263 6943 7791 9326
0439 2320 4094 5274 6945 7794 9400
0613 2443 4204 5283 7009 8007 9430
0714 2668 4621 5394 7018 8125 9441
1133 2691 4816 5447 7058 8130 9451
1245 2701 4833 5600 7174 8192
1324 2806 4884 6155 7186 8207
1369 2893 4887 6216 7187 8291
1518 3215 4936 6295 7211 8349
1557 3435 4969 6484 7315 8651

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 744935
2nd Prize Rs.7000/- 70045
3rd Prize Rs.3500/-
11411 28327 33487 38953 51429
68007 81465 83814 91168 98536
4th Prize Rs.200/-
1363 2051 2535 3691 4310 6074 6493
7273 7828 8040
5th Prize Rs.100/-
0407 0795 1183 1824 2380 5111 5958
8053 8075 9649
6th Prize Rs.50/-
0330 1790 3496 5080 6840 7643 8799
0359 1819 3517 5222 6864 7763 8846
0380 2015 3634 5465 6876 7764 9013
0758 2027 3811 5488 6899 7805 9072
0780 2035 4069 5716 6952 7857 9221
0785 2102 4073 5736 6994 8197 9366
0819 2321 4150 5779 7067 8246 9435
1007 2323 4349 5849 7117 8262 9723
1153 2339 4399 6081 7169 8302 9908
1284 2501 4432 6113 7279 8322 9998
1329 2558 4851 6146 7288 8384
1355 2563 4864 6157 7292 8457
1468 2576 4908 6233 7354 8643
1476 2668 4986 6342 7414 8698
1641 2707 4991 6482 7437 8710

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:13/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 528629
2nd Prize Rs.7000/- 40198
3rd Prize Rs.3500/-
05714 14960 22103 29538 35921
47591 51778 71984 76763 81428
4th Prize Rs.200/-
0100 1124 1736 2142 2155 6173 6456
6699 7933 8930
5th Prize Rs.100/-
0780 1800 2106 2273 2328 4942 5282
5539 7716 7997
6th Prize Rs.50/-
0054 1714 3100 4170 6383 7926 9083
0187 1834 3289 4351 6397 7951 9181
0395 1944 3332 4509 6560 7999 9184
0425 2075 3560 4623 6584 8247 9285
0761 2094 3576 4707 6836 8317 9412
0775 2162 3631 4969 6996 8387 9452
0993 2248 3653 5070 7047 8395 9525
1044 2329 3682 5167 7076 8423 9633
1045 2334 3716 5253 7104 8531 9755
1282 2343 3958 5273 7187 8539 9774
1294 2373 3991 5453 7274 8758
1364 2604 4042 5683 7801 8780
1467 2768 4068 6061 7843 8865
1518 2821 4070 6255 7884 9023
1587 2969 4088 6336 7910 9042

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 469873
2nd Prize Rs.7000/- 12777
3rd Prize Rs.3500/-
05383 19575 19978 20221 23742
41084 61297 63631 77743 91304
4th Prize Rs.200/-
2659 3008 3164 3202 4114 5841 6412
6415 6630 9865
5th Prize Rs.100/-
0430 1291 2733 4052 4306 4492 8597
8956 9268 9853
6th Prize Rs.50/-
0033 1348 2903 4538 6172 7426 8779
0175 1551 2963 4771 6316 7696 8867
0247 1621 3025 4789 6325 7774 9038
0312 1670 3311 5034 6368 7784 9051
0341 1775 3434 5290 6423 7840 9078
0450 1855 3598 5324 6446 7885 9448
0476 1891 3604 5408 6474 8005 9532
0516 1949 3704 5435 6573 8019 9701
0590 2257 3736 5457 6636 8065 9800
0659 2440 3771 5526 6697 8104 9937
0701 2575 3851 5778 7084 8184
0716 2580 3865 5882 7104 8322
1087 2610 3942 5997 7182 8340
1180 2657 4204 6052 7326 8497
1313 2728 4464 6062 7363 8592

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:13/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 386845
2nd Prize Rs.7000/- 26370
3rd Prize Rs.3500/-
11169 11318 17346 22992 28211
34816 39561 50779 51545 85397
4th Prize Rs.200/-
0782 1356 1484 2164 4152 4598 5095
5806 6858 7047
5th Prize Rs.100/-
0107 0153 3559 4120 4447 5307 7336
7513 8319 8455
6th Prize Rs.50/-
0168 1409 2925 4410 5797 7816 9085
0201 1428 3118 4517 5882 7969 9226
0221 1561 3163 4708 5973 8009 9289
0250 1817 3184 4731 6159 8254 9534
0394 1889 3338 4732 6338 8313 9577
0412 2095 3359 4792 6385 8328 9581
0515 2179 3701 4927 6517 8384 9643
0587 2280 3715 4954 6696 8433 9676
0651 2377 3877 4972 7032 8562 9852
0907 2557 3951 5198 7384 8572 9869
0926 2583 4043 5427 7403 8650
1089 2644 4065 5476 7619 8756
1201 2707 4096 5494 7624 8911
1266 2775 4113 5498 7741 8975
1301 2914 4374 5579 7807 8981

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 194187
2nd Prize Rs.7000/- 39071
3rd Prize Rs.3500/-
06424 10151 19134 44374 46079
47512 47832 51245 54880 80363
4th Prize Rs.200/-
0479 1548 1560 2153 2935 3314 4418
6199 6266 6394
5th Prize Rs.100/-
1059 1623 2612 2900 3036 4678 4765
4835 5162 7747
6th Prize Rs.50/-
0021 0852 2530 3994 5585 7215 8957
0046 0894 2571 4042 5632 7246 9078
0093 0939 2644 4491 5713 7372 9234
0159 1182 2688 4760 5766 7697 9471
0218 1183 2762 4807 6059 7746 9673
0240 1344 2771 4853 6076 7924 9702
0255 1355 2799 4973 6087 8052 9704
0303 1400 2851 5001 6499 8109 9706
0471 1473 2984 5010 6782 8330 9836
0598 1526 3015 5157 6794 8568 9903
0635 1937 3271 5204 6870 8626
0713 1956 3337 5422 6917 8763
0797 1964 3401 5495 6982 8773
0821 2161 3572 5496 6993 8854
0840 2494 3943 5504 7047 8937

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:13/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 768723
2nd Prize Rs.7000/- 82823
3rd Prize Rs.3500/-
13422 14332 20111 50486 61135
61755 63296 65883 66287 90848
4th Prize Rs.200/-
2963 3339 3375 4011 5181 6179 7275
8721 9381 9387
5th Prize Rs.100/-
2153 4981 5932 6803 6968 8028 8108
8281 9296 9319
6th Prize Rs.50/-
0345 1827 3667 4549 6137 8167 9469
0375 2007 3692 4719 6243 8256 9477
0413 2431 3813 4800 6317 8295 9521
0593 2557 3899 5084 6524 8345 9651
0736 2645 3950 5144 6615 8357 9654
0809 2906 3998 5187 6729 8624 9716
0879 2965 4045 5250 6825 8857 9771
0888 3063 4062 5290 6839 8868 9778
1137 3092 4089 5337 7058 9024 9781
1211 3209 4144 5469 7342 9161 9837
1244 3224 4155 5611 7367 9180
1273 3230 4163 5792 7423 9363
1294 3256 4319 5808 7789 9393
1672 3380 4414 5881 7819 9417
1757 3424 4440 5983 7998 9432

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 237856
2nd Prize Rs.7000/- 57678
3rd Prize Rs.3500/-
03734 07685 16496 17592 32265
47388 64540 80004 93301 99851
4th Prize Rs.200/-
0135 0401 1318 2888 2985 3155 3176
3268 4478 9191
5th Prize Rs.100/-
0189 3154 3385 3623 5066 5679 6718
6871 6957 7438
6th Prize Rs.50/-
0011 1597 2994 4778 6203 7364 8977
0087 1917 3004 4826 6289 7552 9172
0119 2079 3085 4947 6477 7622 9210
0152 2097 3223 4948 6516 7723 9215
0303 2278 3369 5027 6566 7849 9318
0498 2380 3379 5088 6601 7982 9622
0559 2462 3596 5177 6710 8151 9653
0619 2492 3867 5242 6810 8158 9749
0766 2510 3881 5442 6813 8216 9856
0794 2546 3904 5546 6852 8424 9923
0865 2598 4024 5689 6947 8464
0904 2651 4036 6096 7045 8699
1213 2737 4391 6127 7070 8733
1336 2860 4394 6162 7280 8903
1356 2863 4518 6168 7354 8907

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:13/03/23

DAY - SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 449841
2nd Prize Rs.7000/- 16827
3rd Prize Rs.3500/-
13970 25496 35762 44789 49823
57069 71946 75215 84212 93632
4th Prize Rs.200/-
1667 2274 3165 4908 4960 5419 6414
6674 9155 9872
5th Prize Rs.100/-
0078 0615 2429 3862 3980 4322 4848
8971 9053 9395
6th Prize Rs.50/-
0043 1248 3219 4647 6180 7440 9118
0073 1583 3371 4702 6195 7559 9196
0109 1608 3562 4759 6250 7564 9346
0157 1632 3568 4817 6267 7621 9642
0245 1642 3801 4936 6311 7629 9709
0425 1687 3955 5168 6382 7685 9716
0523 1854 3998 5226 6404 7743 9793
0662 2094 4072 5305 6639 7917 9805
0754 2130 4153 5430 6748 7933 9852
0784 2268 4161 5550 6751 8070 9896
0832 2275 4205 5633 6845 8246
0918 2744 4282 5671 6919 8462
0952 2818 4463 5714 6975 8476
1189 2867 4509 6153 7274 8730
1237 3091 4616 6165 7348 8990

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 672958
2nd Prize Rs.7000/- 39574
3rd Prize Rs.3500/-
18464 18578 23480 24584 38267
55784 58334 63687 93642 97354
4th Prize Rs.200/-
0332 2655 4268 4384 5654 6535 7454
7496 8226 8927
5th Prize Rs.100/-
0987 1930 2950 4427 4550 5100 5972
6134 7871 9926
6th Prize Rs.50/-
0030 1805 3132 4515 6503 8301 9328
0032 1839 3256 4529 6537 8414 9362
0528 1892 3280 4951 7208 8476 9373
0606 1946 3415 5371 7266 8486 9519
0651 1996 3477 5398 7370 8525 9529
0842 2216 3498 5464 7468 8559 9634
0927 2243 3541 5509 7633 8830 9770
1023 2265 3563 5568 7729 8858 9822
1147 2418 3741 5693 7771 8860 9828
1160 2464 3813 5702 7905 8889 9920
1224 2631 3911 5781 8049 8947
1262 2665 4006 5913 8127 9068
1275 2668 4060 6056 8209 9224
1573 2763 4063 6301 8210 9241
1611 2831 4492 6368 8295 9290



సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకున్న స్టేట్ సివిల్ సర్వీసు అధికారులు

# రభస.. రభస

≫ ముందుకు చేరుకుని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబట్టుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. లోక్‌సభా పక్షనేత నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం కావాలనే పార్లమెంట్‌లో చర్చకు అనుమతించకుండా తప్పించుకుంటుందని అన్నారు. వాయిదా తీర్మానాలను తోసిపుచ్చుతుందన్నారు. అయినా సరే మళ్లీ వాయిదా తీర్మానాలను ఇస్తామని నామా స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్చించడం లేదని నామా ప్రశ్నించారు. ప్రధానంగా కేంద్ర దర్యాప్తు సంస్థల పనతీరుపై దేశ వ్యాప్తంగా పెద్ద ఎతునతన విమర్శలు,చర్చ జరుగుతోందని, దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించడం లేదన్నారు. కేంద్రం చెప్పు చేతల్లో నడుస్తున్నాయని మండిపడ్డారు. లేని కేసుల్లో ఇరికించి,దర్యాప్తు పేరుతో ఇబ్బంది పెడుతున్నారని, ఈవిషయమై ఎంపీల వాదనను పార్లమెంట్‌లో వినిపించేందుకు అవకాశం లేకుండా చేస్తున్నారని అన్నారు. ఈడీ,సిబిఐ దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున దుర్వినియోగం చేస్తోందని ధ్వజమెత్తారు. మోడీ సమాధానం చెప్పేంత వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని నామా పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలో 90% పోలింగ్

≫ వచ్చిన వారందరికీ ఓటువేసే అవకాశాన్ని అధికారులు కల్పించారు. ఇలా వచ్చిన వారు సాయంత్రం 5.30 గంటల వరకు కూడా కొన్ని పోలింగ్‌కేంద్రాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ తన ఓటు హక్కును అంబర్‌పేట్‌లో వినియోగించుకోగా..టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి హైదరాబాద్‌లోని ముషీరాబాద్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి తన ఓటు హక్కును ప్రభుత్వ జూనియర్ కాచిగూడలో వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కోసం మొత్తం 9 జిల్లాల్లో 139 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటుచేశారు. ఇందుకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఈ నెల 16న ఉదయం 8 గంటలకు ప్రారంభించనున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని, ప్రశాంతంగా పోలింగ్ జరిగిందని అధికారులు ప్రకటించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో మొత్తం 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 2017 లో జరిగిన ఎన్నికల్లో 23000 మంది ఓటర్లుగా నమోదుచేసుకోగా.. ఈ సారి ఎన్నికల్లో 29,720 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. మొదటి ప్రాధాన్యతా ఓటుతో గెలుపు ఫైనల్ కాకుండా రెండో ప్రాధాన్యతా ఓటు ద్వారా గెలుపు నిర్ణయం కానుంది. గెలిచే అభ్యర్థికి పోలైన ఓట్లలో 51 శాతం ఓట్లు వచ్చే వరకు ఎలిమీనేషన్ ప్రక్రియ ద్వారా లెక్కింపు కొనసాగనుంది

# కె.విజయరామారావు కన్నుమూత

≫ ఆ తర్వాత సివిల్స్‌కి ఎంపికయ్యారు. ఐపిఎస్ అధికారిగా ఉమ్మడి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పనిచేశారు. నెల్లూరులో ఎస్పీగా పనిచేశారు. జలగం వెంగళరావు, ఎన్టీఆర్ ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేశారు. రెండు దఫాలు హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హోమ్ సెక్రటరీగా పనిచేశారు. కేంద్రంలో పీవీ నరసింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో సిబిఐ డైరెక్టర్‌గా పనిచేశారు. 58 ఏళ్ల వయస్సులో ఆయన రిటైర్ కావాల్సి ఉన్నప్పటికీ, సిబిఐ డైరెక్టర్‌గా మరో ఏడాది పాటు ఆయన పదవీకాలాన్ని పెంచారు. పోలీస్ ఎన్‌కౌంటర్లకు సంబంధించిన భార్గవ కమిషన్ విచారణ విషయంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మానిటరింగ్ చేశారు. ఆయన ఐపిఎస్‌గా చేసిన సేవలకు కేంద్రం ఐపిఎం,పిపిఎం వంటి ఇండియన్ పోలీస్ మెడల్స్‌ను అందించి గౌరవించింది. ఆయన సిబిఐ డైరెక్టర్‌గా రిటైర్ అయిన తర్వాత రాజకీయాల్లోకి దిగారు. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హయాంలో 1999లో ఖైరతాబాద్ అసెంబ్లీకి పోటీచేసి అప్పటి దిగ్గజ కాంగ్రెస్ నాయకుడు పి. జనార్ధన్ రెడ్డిని భారీ మెజారిటీతో ఓడించారు. చంద్రబాబు నేతృత్వంలో ఆయన రోడ్డు భవలనా శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. ఆయన ఉమ్మడి రాష్ట్రంలో ఐపిఎస్ అధికారిగా ఉన్నప్పుడు పోలీస్ శాఖ నిర్వహించే సురక్ష పత్రికకు వ్యవస్థాపక ఎడిటర్‌గా పనిచేశారు. ఉమ్మడి ఎపికి సంబంధించిన పోలీసు మాన్యూవల్‌ను ఆయన తన బృందంతో కలిసి రచించారు.

1984లో ఎన్టీఆర్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి బలవంతంగా దించి నాదెండ్ల భాస్కరరావును సిఎం చేసిన సమయంలో ఆయన హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా పనిచేశారు. ఆ సమయంలో తెలుగుదేశం ఎంఎల్‌ఎలు ముషీరాబాద్‌లోని రామకృష్ణ స్టూడియోలో వుండగా కొందరు రౌడీలు వారిని బలవంతంగా నాడెండ్ల భాస్కరరావుకు మద్దతుగా తీసుకువెళ్లేందుకు ప్రయత్నించగా ఆ సమయంలో విజయరామారావుతో పాటు తూర్పు మండల డిసిపిగా వున్న కె. అరవిందరావు అడ్డుకున్నారు. దీని తరువాత నాదెండ్ల సర్కారు నెల రోజుల్లోనే కూలిపోయి ఎన్టీఆర్ తిరిగి సిఎంగా కావడం తెలిసిందే. కాగా పి.వి నరసింహారావు ప్రధాన మంత్రిగా వున్న సమయంలో విజయరామారావు సిబిఐ డైరక్టర్‌గా ఓ వెలుగు వెలిగారు. ఆయన హయాంలోనే కీలకమైన హవాలా కేసుల్లో నిందితులను వి చారించిన సిబిఐ నిందితులకు శిక్షలు పడేలా చేసింది. దీంతో పాటు ముంబాయి వరుస పేలుళ్ల కేసును, మరెన్నో ముఖ్యమైన కేసులను ఆయన హయాంలోనే సిబిఐ విచారించి ఓ కొలిక్కి తెచ్చింది. పోలీసు శాఖ నుంచి పదవీ విరమణ చేసిన తరు వాత విజయరామారావు రాజకీయాల్లో దిగారు.తొలిసారి ఖైరతాబాద్ నుంచి పోటీ చేసి గెలిచన తర్వాత మంత్రి పనిచేశారు. రెండసారి ఖైరతాబాద్ నియోజికవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. ఆయన అప్పటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉన్నారు. రాష్ట్ర విభజన తరువాత టిఆర్ఎస్ పిలుపు మేరకు ఆ పార్టీలో కొంతకాలం సేవలందించారు. పోలీసు శాఖలో మంచి వాగ్దాటి కలిగిన నాయకుడుగా ఆయనకు పేరుంది. జాతీయ పోలీసు అకాడమిలో జరిగిన అనేక సెమినార్లలో విజయరామారావు కీలక అంశాలపై తనదైన శైలిలో ఉపన్యాసాలు ఇచ్చారు. కంచు కంఠంతో విజయరామారావు ఇచ్చే ఉపన్యాసాలలో సమకాలీన అంశాలతో పాటు సున్నితమైన హాస్యంతో వుండే చతురోక్తులు వుండేవి. ఏ అంశంపైన అయినా ఆయన అన గర్గళంగా మాట్లాడేవారుగా పేరొందారు. కాగా విజయరామారావు మృతిపట్ల రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు పలువురు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విజయరామారావు మృత దేహానికి బుధవారం నాడు జూబ్లీహిల్స్‌లోని మహా ప్రస్థానంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

సిబిఐ మాజీ డైరెక్టర్,ఉమ్మడి రాష్ట్రంలో కేబినెట్ మంత్రిగా పనిచేసిన కె.విజయ రామారావు మరణం పట్ల ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారి మరణం పట్ల సిఎం కెసిఆర్ తన సంతాపాన్ని ప్రకటించారు. ప్రభుత్వ అధికారిగా,ప్రజాప్రతినిధిగా విజయరామారావు అందించిన ప్రజా సేవలు గొప్పవని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అనంతరం తెలంగాణ రాష్ట్రంలో విజయరామారావుతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని సిఎం ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**నేడు అధికారిక లాంఛనాలతో విజయరామారావు అంత్యక్రియలు**

దివంగతులైన మాజీ మంత్రి విజయరామారావు అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని సిఎం నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు చూసుకోవాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సిఎం కెసిఆదేశించారు. విజయరామరావు మరణం పట్ల టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు, పలు పార్టీ నేతలు సంతాపం తెలిపారు.

# బండి సంజయ్‌కి మహిళా కమిషన్ నోటీసులు

### రేపు విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 13:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యల కేసులో రాష్ట్ర మహిళా కమిషన్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు నోటీసులు జారీ చేసింది. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి... ఈ కేసును సుమోటోగా విచారించాలని నిర్ణయం తీసుకున్నారు. విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని డిజిపిని గతంలోనే కమిషన్ ఆదేశించింది. అయితే తాజాగా బండికి వ్యక్తిగతంగా మహిళా కమిషన్ నోటీసులు పంపింది. ఎమ్మెల్సీ కవితపై సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర మహిళా కమిషన్.... ఈనెల 15న ఉదయం 11 గంటలకు వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. మద్యం కేసులో కవితకు ఈడీ నోటీసుల సందర్భంగా బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే పెద్ద ఎత్తున ఆందోళనలు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు.... వివిధ పోలీస్ స్టేషన్లలో ఆయనకు వ్యతిరేకంగా ఫిర్యాదులు చేశారు.



కాగా, కవిత ఈడీ విచారణకు హాజరైన రోజు బండి సంజయ్ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి... ప్రధాని మోడీ, బండి సంజయ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని... వెంటనే కవితకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

క్షమాపణలు చెప్పకపోతే బిజెపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కాగా, ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తాను సమర్థించబోనని నిజామాబాద్ బిజెపి ఎంపీ అర్వింద్ స్పష్టం చేశారు. వెంటనే ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే మంచిదని హితవు పలికారు.

# పోడు భూముల పట్టాల పంపిణీపై స్టేకు హైకోర్టు నిరాకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 13:** పోడు భూములకు పట్టాల పంపిణీపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఆదివాసీల అటవీ హక్కుల చట్ట,నిబంధనల మేరకే పోడు భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ జరపాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి వేసిన పిటిషన్‌పై హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. పోడు భూములను క్రమబద్ధీకరించడం చట్ట విరుద్ధమని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. నిబంధనలు,సుప్రీంకోర్టు తీర్పునకు కూడా ప్రభుత్వ మెమో విరుద్ధంగా ఉందన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలన ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించాలని కోరుతూ ములుగు జిల్లాకు చెందిన సామాజిక కార్యకర్త కె.శ్రవణ్‌కుమార్ ఇంప్లీడ్ పిటీషన్ వేశారు.

అడవులపై ఆధారపడిన గిరిజనులకు ప్రయోజనాలు కల్పించడమే ఆదివాసీల అటవీ హక్కుల చట్టం ఉద్దేశమని శ్రవణ్‌కుమార్ తరఫు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదించారు.

ఇరువైపుల వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలోని ధర్మాసనం... స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ... తదుపరి విచారణను జూన్ 22కి వాయిదా వేసింది.

# ఆకాశమంత ఎత్తుకు.. మన బోస్.. చంద్రబోస్

### 60యేళ్ల సినీపరిశ్రమను వినీలాకాశానికి చేర్చిన ఆస్కార్ అవార్డు

**చిట్యాల, మార్చి 13, ప్రభాతవార్త :** దర్శకుడు రాజమౌళి నేతృత్వంలో రూపొందించిన త్రిబుల్ ఆర్ సినిమా ఆస్కార్ అవార్డుతో ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 60ఏండ్ల సినీ ప్రస్థానాన్ని నాటు నాటు పాటతో సినీ గేయ రచయిత చంద్రబోస్.. ఆస్కార్ అవార్డు అందుకొని దేశఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటాడు. లాస్ ఏంజెల్స్‌లో 95వ అకాడమి అవార్డుల ప్రధాన ఉత్సవంలో త్రిబుల్ ఆర్ సినిమాలోని చంద్రబోస్ రచించిన నాటు నాటు పాట టాలీవుడ్‌లో ప్రభంజనం సృష్టించింది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో దేశ ప్రజలు ఆశించిన మేరకు అవార్డును కైవసం చేసుకొని చరిత్రను తిరగరాసింది. నాటు నాటు పాటకు అస్కార్ అవార్డు రావడం పట్ల తెలంగాణతో పాటు తెలుగు రాష్ట్రాలు పలుకరించిపోయాయి. డి.రామానాయుడు ఆశీష్షులతో సినీపరిశ్రమలో ఆరంగ్రేటం చేసిన మన చంద్రబోస్ ఆస్కార్ అవార్డు అందుకొని బాస్‌గా చరిత్ర పుటల్లోకి ఎక్కారు. 1994లో తాజ్‌మహల్ చిత్రంలో మంచుకొండల్లోని చంద్రమా అనే పాట రాసి తొలి చిత్రంలో మంచి పేరు ప్రఖ్యాతలు అందుకున్నారు. నా ఆటోగ్రాఫీ స్వీట్ మోమొరీస్ సినిమాలో మౌనంగానే ఉండమని అనే పాటకు నంది అవార్డు అందుకున్నారు. అలాగే నేనున్నాను అనే సినిమాలో చీకటితో వెలుగే చెప్పెను నేనున్నానని అనే పాటతో రెండవసారి నంది అవార్డు అందుకొని సినిపరిశ్రమలో పేరు ప్రఖ్యాతలు గడించారు. సినీ పరిశ్రమలో సీనియర్ రచయితల సరసన చేరిన చంద్రబోస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన కనుకుంట్ల మధునమ్మ-నరసయ్య దంపతులుగా చివరి సంతానంగా జన్మించారు. ప్రాథమిక విద్యను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేశారు. 1984-85లో పదవ తరగతి పూర్తి చేశాడు. పాలిటెక్నిక్ ద్వారా ఎంట్రెన్స్ రాసి జెఎన్‌టియు యూనివర్సిటీలో బిటెక్ పూర్తి చేశాడు. చంద్రబోస్ తండ్రి వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. చిన్నతనం నుండి చంద్రబోస్‌కు పుస్తకాలు విరివిగా చదివే అలవాటు ఉందని గ్రామస్థులు తెలిపారు. బిటెక్ చదువుకుంటూ పాటలపై మక్కువతో డి.రామానాయుడు రూపొందించిన తాజ్ మహల్ చిత్రంలో మంచుకొండల్లోన చంద్రమ అనేపాటతో ప్రారంభమైన చంద్రబోస్ జర్నీ నాటు నాటు సాంగ్‌తో ఆస్కార్ అవార్డుకు చేరుకోవడం గర్వకారణంగా ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. విషయం తెలుసుకుని గ్రామంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేసి నినాదాలు చేశారు.



స్వగృహానందు స్వీట్ల పంపకాలు

**చంద్రబోస్ ఆస్కార్ అవార్డు అందుకోవడంపై గర్వపడుతున్నాం: సర్పంచ్ కర్రె మంజుల, అశోక్‌రెడ్డి**

సినీ పరిశ్రమలో తన పాటల బాణితో ఉర్రూతలూగించి, ఆస్కార్ అవార్డు అందుకుని భారతదేశ ఖ్యాతిని చాటిన చంద్రబోస్‌ను చూసి గర్వపడుతున్నామని సర్పంచ్ కర్రె మంజుల-అశోక్ రెడ్డి అన్నారు. తమ గ్రామ ఖ్యాతిని చాటిన చంద్రబోస్ మరెన్నో అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

**బాల్య స్నేహితుడిగా గర్వపడుతున్నా : దావు వీరారెడ్డి**

అస్కార్ అవార్డుతో సినీ పరిశ్రమలో ఒరవడి సృష్టించిన చంద్రబోస్ తన బాల్య స్నేహితుడు కావడం గర్వంగా ఉందని గ్రామానికి చెందిన దావు వీరారెడ్డి అన్నారు. జాతీయ స్థాయిలో దేశం గర్వపడే అవార్డుకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చల్లగరిగ గ్రామానికి చెందిన చంద్రబోస్ వర్తమాన సినీ గేయ రచయితగా ఎన్నో అవార్డులు అందుకొని, నేడు ఆస్కార్

# ఎమ్మెల్యేలకు ఎర కేసు.. సర్కారుకు తాత్కాలిక ఊరట

## సిబిఐ విచారణపై జూలై 31వ తేదీ వరకు స్టేటస్‌కో విధించిన సుప్రీంకోర్టు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంఎల్ఎలకు ఎరకేసులో రాష్ట్ర ప్రభుత్వానికి తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసు విచారణను సిబిఐకి అప్పగిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సర్కారు సుప్రీం కోర్టులో సవాల్ చేయడం తెలిసిందే. దీనిపై రెండు నెలలుగా సుప్రీం కోర్టులో విచారణ సాగుతుండడం విదితమే. ఇదే అంశమై సోమవారం నాడు జరిగిన విచారణలో సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి తాత్కాలిక ఊరట కలిగించే విధంగా ఈ కేసు విచారణలో సిబిఐ జోక్యాన్ని జూలై 31వ తేదీ వరకు నిలుపుదల చేస్తూ స్టేటస్ కో విధించింది. ఈ కేసును మెరిట్ ఆధారంగా విచారించాల్సిన అవసరం వుందని పేర్కొన్న సుప్రీం కోర్టు దీనిపై వేసవి సెలవుల తరువాత విచారిస్తామని పేర్కొంది.

రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపిల మధ్య రాజకీయ యుద్ధానికి దారితీసిన ఫాం హౌస్ కుట్ర కేసు అనంతరం ఎంఎల్ఎలకు ఎర కేసుగా మారడం తెలిసిందే. గత ఏడాది అక్టోబర్ నెలలో నగర శివార్లలోని మొయినాబాద్‌లో గల తాండూరు ఎంఎల్ఏ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో వెలుగు చూసిన ఈ కేసు అప్పట్లో సంచలనం రేప డం విదితమే. బిఆర్ఎస్‌కు చెందిన ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు వచ్చిన సింహయాజులు, నందకుమార్, రామచంద్ర భారతి అనే ముగ్గురు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోగా దీని తరువాత వీరిని విచారించగా వెలుగు చూసిన వివరాల ఆధారంగా బిజెపికి చెందిన అగ్రనేత బిఎల్ సంతోష్ సహ అనేక మందికి దీనిపై విచారించేందు కు ఏర్పాటైన సిట్ తాఖీదులు జారీ చేసింది. ఈ తాఖీదులకు స్పందించిన కొందరు విచారణకు హాజరు కాగా సంతోష్ సహ పలువురు హైకోర్టును ఆశ్రయించి స్టే పొం దారు. ఇదే సమయంలో ఈ కేసు విచారణను రాష్ట్ర పోలీసు శాఖ నుంచి తప్పించి సిబిఐకి ఇవ్వాలని హైకోర్టులో రెండు వేరు వేరు పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఇందు లో బిజెపి పిటిషన్‌ను డిస్మిస్ చేసిన హైకోర్టు మరో సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించి కేసు విచారణను సిబిఐకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

సింగిల్ బె ంచ్ ఇచ్చిన ఈ ఉత్తర్వులను ఆ తరువాత రాష్ట్ర సర్కారు డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా డివిజన్ బెంచ్ కూడా ఇదే తీర్పును ఖరారు చేసింది. ఇదే సమయంలో ఎం ఎల్ఎలకు ఎర కేసుకు సంబంధించిన అన్ని వివరాలు తమకు ఇవ్వాలని సిబిఐ అధికారులు రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి ఏడుసార్లు లేఖలు రాశారు. మరోవైపు రాష్ట్ర సర్కారు దీనిపై సుప్రీం కోర్టులో సవాల్ చేసి ఈ కేసు విచారణను సిబిఐకి ఇవ్వకుండా స్టే ఇవ్వాలని పోరాడుతోంది.

ఈ కేసు విచారణను రాష్ట్ర పోలీసు శాఖ ఏర్పాటు చేసిన సిట్‌కే ఇవ్వాలని సర్కారు కోరగా దీనిపై బిజెపితో పాటు మరో సంస్థ సుప్రీంలో వేరు వేరు పిటిషన్లు దాఖలు చేస్తూ ఇలా జరగకూడదని కోరాయి. ఎంఎల్ఎలకు ఎర కేసును సిబిఐకి ఇవ్వాల్సిందేనని ఆ పిటిషన్లలో వున్నాయి. దీనిపై సుమారు రెండు నెలలుగా సుప్రీం కోర్టులో హోరాహోహోరీగా వాదనలు జరుగుతున్నాయి. ఇదే అం శమై సోమవారం మరోమారు సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ కన్నా, జస్టిస్ సుందరేషులతో కూడిన ధర్మాసనం దీనిపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. మిస్‌లీనియస్ పిటిషన్లు లేని రోజున ఈ కేసు విచారణ చేబడతామని వెల్లడించింది. మెరిట్స్ ఆధారంగా ఈ కేసు విచారణార్హమా...? కాదా...? అన్నది ముందు తేల్చాలని పేర్కొంది. ఇదే సమయంలో కేసుకు సంబంధించి మెరిట్స్,హైకోర్టులోనూ అప్పీల్‌కు వెళ్లడం అంశాలపై నే వాదనలు వింటామని ధర్మాసనం వెల్లడించింది. ఇందుకు చాలా సమయం పడుతుందని, అందుకే ఈ కేసును జూలై 31వ తేదీ వరకు వాయిదా వేస్తున్నామని ధర్మాసనం పేర్కొంది. సుప్రీం కోర్టులో విచారణ పెం డింగ్‌లో వుండగా కేసు విచారణ జరపకూడదన్నది ప్రాథమిక సూత్రమని న్యాయమూర్తి కన్నా తెలిపారు. ఈ సం దర్భంగా సర్కారు తరపున వాదించిన సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది దుశ్యంత్ ధవే తన వాదనలు వినిపిస్తూ ఈ కేసు విచారణ నిమిత్తం సిబిఐ తమపై ఒత్తిడి తెస్తుందని, అనేకమార్లు లేఖ రాసిందని తెలిపారు. వేసవి సెలవుల వరకు కేసు విచారణ వాయిదా వేసినందున అప్పటి వరకు సిబిఐ విచారణపై స్టే విధించాలని ఆ యన కోరారు. దీనిపై స్పందించిన సుప్రీం కోర్టు దీనిపై స్టే ఇచ్చేందుకు నిరాకరించినా ఈ కేసు విచారణలో జూలై 31వ తేదీ వరకు సిబిఐ జోక్యం వుండ కుండా స్టే టస్‌కో విధించింది. అప్పటి వరకు సిబిఐ ఈ కేసుకు సంబంధించి ఎలాంటి పత్రాల కోసం సర్కారుపై ఒత్తిడి తేవద్దని ఆదేశించింది. అప్పటి వరకు స్టేటస్ కో వుంటు ందని పేర్కొంది.

# ఎండుతున్న పంటలు.. అందని నీటితడులు

### కరెంటు అప్రకటిత కోతలు
### ప్రాజెక్టుల కింద అందని నీరు
### అన్నదాతకు యాసంగి సాగు కష్టాలు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** యాసంగి పంటలకు సాగు నీటి కష్టాలు తప్పడం లేదు. నీటి తడులు అందకపోవడంతో పొలాల్లో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. చివరకు ఆరుతడి పంటలకు సైతం నీరందక ఎండిపోతున్నాయి. కొందరు రైతులు అయితే ఎండిపోయిన చేలును పశువులకు మేతగా వదిలివేస్తున్నారు. ఒక పక్క వ్యవసాయ విద్యుత్‌కు కోతలు, మరోపక్క ప్రాజెక్టుల నుండి నీరు అందకపోవడం, ఇంకోపక్క భూగర్భ జలాలు అడుగంటడం వంటి కారణాలతో వివిధ పంటలు ఎండిపోతున్నాయి. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రధానంగా వరి పంటకు ఎక్కువ నీటిని పెట్టాల్సిన పరిస్థితి తప్పనిసరి అయింది. అయితే దాదాపు 13 గంటలకు పైగా త్రీఫేజ్ విద్యుత్ సరఫరాలో కోతలు పెడుతుండటంతో, మోటార్లు తిరగక వరి పంటకు నీరందించడం గగనమవుతోంది. దీనికి తగినట్లుగా ప్రాజెక్టులు, కాలవ్వల కింద వరి సాగు చేసిన రైతుల పరిస్థితి కూడా దయనీయంగా తయారైంది. కాల్వల ద్వారా సరిపడా సాగు నీరు వస్తాయన్న ఆశతో వరి సాగు చేస్తే తడులు అందక తమ కళ్లముందే పంట ఎండిపోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. మరోపక్క భూగర్భ జలాలు క్రమేపీ అడుగంటుతున్నాయి. వరి పంట దిగుబడి విషయంలో ధాన్యం చేతికొస్తుందన్న నమ్మకానికి నీళ్ల సైతం వదలివేశారు. ఉమ్మడి జిల్లాల వారీగా చూసుకుంటే జిల్లాకు కనీసం 5.50 లక్షల ఎకరాల వరకూ వరి పంట ఎండిపోతున్నట్లు రైతాంగం ఆందోళన చెందుతోంది. ఎస్సారెస్పీ, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల కింద వారబందీ అమలు చేస్తుండటంతో చివరి ఆయకట్టు భూములకు నీరు చేరడం లేదు. ఫలితంగా దాదాపు 10 లక్షల ఎకరాల వరకూ వివిధ ప్రాజెక్టుల పరిధిలోని పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడింది. ఇప్పటికే చాలా చోట్ల పొలాలు నెర్రెలు బారుతుండగా, వాటిని కాపాడుకునేందుకు రైతులు తిప్పలు పడుతున్నారు. మంచిర్యాల జిల్లా గూడెం లిఫ్ట్ కింద సాగునీరు రాక హాజీపూర్, లక్సెట్టిపేట్ తదితర మండలాల్లో పంటలు ఎండిపోతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 30 వేల ఎకరాల ఆయకట్టుకు గాను ఈ యాసంగిలో 20 వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలు వేశారు. ఇందులో ఇప్పటికే 20 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయి ఎకరానికి 25 వేల రూపాయల వరకూ నష్టపోయినట్లు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. హన్మకొండ జిల్లా పరకాల రెవెన్యూ డివిజనల్‌లోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. కరీంనగర్ జిల్లాలో మిడ్‌మానేరు కెనాల్ పనులు పూర్తి కాకపోవడంతో మాదాపూర్, హన్మజిపల్లె, మైలారం తదితర గ్రామాలకు సాగు నీరందడం లేదు. అలాగే ఆసిఫాబాద్ జిల్లాలోని కుమరంభీం ప్రాజెక్టు కుడి కాల్వలు, డిస్ట్రిబ్యూటరీలు పూడుకుపోగా, కొన్ని చోట్ల కెనాల్స్ ధ్వంసమయ్యాయి. తద్వారా నీరు అందకపోవడంతో 5 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని చెబుతున్నారు.



నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు, గడ్డెన్న వాగు ప్రాజెక్టు, వనపర్తి జిల్లాలోని బీమా, భద్రాచలంలోని తాలిపేరు ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు పంటలకు నీరందక లక్షాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. అంతంత మాత్రంగా వస్తున్న నీరు ఎగువ భూములకే సరిపోతుండటంతో చివరి భూముల్లో పంటలు ఎండిపోతున్నాయి. నల్లగొండ జిల్లాలో రాజవరం, బోయగూడెం, యల్లాపురం తదితర ప్రాంతాల్లో దాదాపు 3,500 ఎకరాల్లోని పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో ఈ పంటలను కాపాడుకునేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. చినమునగాల తదితర ప్రాంతాల్లో అయితే ఎండిపోయిన పంటలను పశువులకు మేతగా వదిలేసినట్లు పలువురు రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# నిజామాబాద్‌లో ఘోర ప్రమాదం - నలుగురు దుర్మరణం

**నిజామాబాద్, మార్చి 13, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి మండలం చాంద్రాయన్‌పల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత అతి వేగంగా వస్తున్న కారు ముందుగా వెళుతున్న కంటైనర్ లారీని వెనకనుంచి బలంగా ఢీ కొట్టింది. దీనితో కారు ముందు భాగం నుజ్జునుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి వెళ్లి పరిశీలించారు. మృతుల్లో ముగ్గురు మహారాష్ట్ర కొండల్‌వాడీ ప్రాంతానికి చెందిన అన్నదమ్ములు గణేశ్, ఆదిత్యలు కాగా మరొకరు అంకల్‌వాడీ ప్రాంతానికి చెందిన ప్రకాశ్‌గా గుర్తించారు. మరో వ్యక్తి నిజామాబాద్ దుబ్బ ప్రాంతానికి చెందిన సాయిరాంగా గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ నుంచి నాగపూర్‌కు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈమేరకు పోలీసులు కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు హుటాహుటిన బయలుదేరి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతుల్లో గణేష్‌కు రెండేళ్ల క్రితం వివాహం కాగా అతని భార్య ప్రస్తుతం 9నెలల నిండు గర్భిణీ. కాగా ప్రకాశ్ అనే 26 ఏళ్ల యువకుడికి పెళ్లి నిశ్చయం అయ్యింది. మే నెల 2వ తేదీన వివాహం చేసేందుకు నిర్ణయించారు. సాయిరాం అనే యువకుడు రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్ వద్ద సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. తల్లిదండ్రులకు ఒక్కగా నొక్క కుమారుడని బంధువులు తెలిపారు. ఈ నలుగురు నిజామబాద్ సహా చుట్టుపక్కల ప్రాంతాలోని మొబైల్ దుకాణాలకు విడిపరికరాలు సరఫరా చేస్తుంటారని పోలీసులు తెలిపారు. వ్యాపారానికి సంబంధించిన పనిపై హైదరాబాద్ నుంచి తిరిగి వస్తుండగా చాంద్రాయణ్‌పల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రామచంద్ర పిళ్లైకి మరో మూడు రోజుల ఇడి కస్టడీ

## వాంగ్మూలం ఉపసంహరణపై కోర్టుకు ఇడి కీలక అంశాల సమర్పణ

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లైని మరో మూడు రోజుల ఈ డీ కస్టడీ ఇస్తూ ఢిల్లీలోని సిబిఐ ప్రత్యేక కోర్టు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. పిళ్లై కస్టడీ సోమవారంతో ముగియడం తో అతన్ని ఈడీ అధికారులు సిబిఐ ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. అనంతరం వారు సిబిఐ ప్రత్యేక కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేస్తూ ఈ కేసులో పిళ్లైని మరింత విచారించాల్సి వున్నందున మరో మూ డు రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరారు. ఈ కేసులో మరో నిందితుడు గోరంట్ల బుచ్చిబాబును ఈ నెల తొమ్మిదవ తేదీన విచారణ రావాలని కోరగా 13వ తేదీ వరకు అతను సమయం కోరాడని ఈడీ అధికారులు తమ పిటిషన్‌లో తెలిపారు. ఈ కేసులో పిళ్లైతో పాటు బుచ్చిబాబును కలిసి ఏకకాలంలో విచారించాల్సి వుందని, వారి నుంచి కొన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టాల్సి వుందని ఈడీ అధికారులు తెలిపారు. మరోవైపు పిళ్లై కస్టడీని మూడు రోజుల పాటు పొడిగించాలని ఈడీ కోరడం వె నుక మరో కారణం వుందని తెలిసింది. ఈ నెల 16వ తేదీన బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను విచారణకు రావాలని ఈడీ కోరడం తెలిసిందే. ఆ రోజున మరోసారి కవిత తో పాటు పిళ్లైని విచారించాలని ఈడీ భావిస్తోందని సమాచారం. ఇదే స మయంలో బుచ్చిబాబును కూడా అక్కడే వుంచి విచారణ చేయాలని ఈడీ భావిస్తోందని సమా చారం. ఈ క్రమంలోనే పిళ్లైని మరో మూడు రోజుల పాటు కస్టడీకి కోరినట్లుగా తెలిసింది. ఇందుకు సమ్మతించిన సిబిఐ ప్రత్యేక పిళ్లైని ఈ నెల 16వ తేదీ వరకు ఈడీ కస్టడీ ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది.

**కవితకు నోటీసులు ఇచ్చాకే పిళ్లై వాంగ్మూలం ఉపసంహరణ, ఇందులో దురుద్దేశం వుంది: ఇడి**

ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో తాను ఇచ్చిన వాంగ్మూలాన్ని ఉపసంహరించుకున్నట్లు సిబిఐ ప్రత్యేక కోర్టులో పిళ్లై దాఖలు చేసిన పిటిషన్‌పై ఈడీ అధికారులు సోమ వానం నాడు సిబిఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిళ్లైని మూడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌లో పిళ్లై వాంగ్మూల ఉ పసంహరణపైనా పలు అంశాలను పొందుపరిచారు. పిళ్లై వాంగ్మూల ఉపసంహరణ వెనుక దురుద్దేశం వుందని అందులో వారు పేర్కొన్నారు. లిక్కర్ స్కాంలో తాను కవితకు బినామి అని, ఆమె చెప్పినట్లుగానే తాను నడుచుకున్నానని, తనకు వేరే ఉద్దేశం ఏమీ లేదని, ఈ గోల్‌మాల్ అంతా కవితకు తెలిసే జరిగిందని, ఈ కేసులో సౌత్ గ్రూప్ వ్యవహారం అంతా కవిత కనుసన్నలలోనే జరిగిందని పిళ్లై తన వాంగ్మూలంలో పేర్కొనడం తెలిసిందే. ఈ వాంగ్మూలం ఆధారంగా కవితను ఈ నెల 11వ తేదీన ఈడీ అధికారులు తొమ్మిది గంటలకు పైగా విచారించడం విదితమే. కాగా కవితకు ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే ఒకరోజు ముందు పిళ్లై త న వాంగ్మూలాన్ని ఉపసంహరించుకున్నట్లు సిబిఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం సంచలనం రేపింది. తన వాంగ్మూలం ఈడీ అధికారుల ఒత్తిడి మేరకు ఇచ్చిందని, ఇదంతా తాను సహజంగా ఇచ్చింది కాదని అతను తన పిటిషన్‌లో వెల్లడించాడు. కాగా పిళ్లై పిటిషన్ ఉపసంహరణపై ఈడీ అధికారులు సోమవారం నాడు సిబిఐ ప్రత్యేక కోర్టులో పలు అంశాలను ప్రస్తావించారు. పిళ్లై కావాలని ఈ డ్రామా ఆడుతున్నట్లు వారు తెలిపారు. కవితకు నోటీసులు ఇచ్చిన తరువాత అతను ప్లేట్ పిరాయించాడని, ఇదంతా ముందస్తు పథకం ప్రకారమే జరిగిందని ఈడీ అధికారులు తెలిపారు. పిళ్లైపై తాము ఒత్తిడి తెచ్చామని అనడం అబద్ధమని వారు తెలిపారు. ఈ కేసులో పిళ్లై నేరం చేశాడని అనడానికి తమ వద్ద అన్ని ఆధారాలు వున్నాయని, సిసిటివి ఫుటేజిలు కూడా వున్నాయని ఈడీ అధికారులు తెలిపారు. ఈ కేసులో న్యాయవాదుల సమక్షంలో అవినీతి నిరోధక చట్టం కింద జరిగే విచారణ సాధ్యం కాదని, అందుకు నిబంధనలు అంగీకరించవని ఈడీ అధికారులు తెలిపారు. ఈ కేసు కు సంబంధించి బలమైన వ్యక్తి అయిన కవితను విచారణకు పిలిచేసరికి పిళ్లై వాంగ్మూలం ఉపసంహరించుకుని పథకం ప్రకారం కట్టుకథలు అల్లుతున్నాడని ఈడీ అధి కారులు కోర్టుకు తెలిపారు. పిళ్లై విచారణ అంతా వీడియో రికార్డింగ్ జరిగిందని, ఇందులో అన్ని వివరాలు వున్నాయని, అవసరం అయితే వీటిని కోర్టుకు సమర్పిస్తా మని ఈడీ అధికారులు తెలిపారు. పిళ్లై వాంగ్మూల ఉపసంహరణ పిటిషన్‌ను పరిగణలోకి తీసుకోవద్దని, దీనిని యథాతథంగా వుంచాలని ఈడీ అధికారులు కోరారు.

### వివేకానంద రెడ్డి హత్య కేసు..

# అవినాష్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టుకు సిబిఐ నివేదిక

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వివేకానంద రెడ్డి హత్యలో తనపై సిబిఐ ఎలాంటి తీవ్రమైన చర్యలు తీసుకోకుండా చూడాలని కడప ఎంపి అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సిబిఐ అధికారులు సోమవారం నాడు హైకోర్టుకు నివేదిక సమర్పించారు. దీనిపై విచారించిన హైకోర్టు తీర్పును రిజర్వ్ చేయడంతోపాటు అప్పటి వరకు అవినాష్ రెడ్డిని అరెస్టు చేయవద్దని సిబిఐని ఆదేశించింది. వైఎస్ వివేకా హత్య కేసులో అనుమానితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో సోమవారం విచారణ సుదీర్ఘంగా సాగింది. తనను సిబిఐ వేధిస్తోందని, వివేకానంద రెడ్డి హత్య కేసులో తనను అకారణంగా అరెస్టు చేసే అవకాశం వుందని, ఈ క్రమంలో తన అరెస్టును నివారించాలని ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. ఈ పిటిషన్‌ను గత శుక్రవారంనాడు విచారించిన హైకోర్టు అవినాష్ రెడ్డిని అరెస్టు చేయరాదని ఆదేశించడం విదితమే. దీనిపై సోమవారం నాడు విచారించిన హైకోర్టు సిబిఐ ఇచ్చిన నివేదికను పరిశీలించింది. ఇదే సమయంలో సిబిఐ తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. వివేకానంద హత్య కేసులో అవినాష్ పాత్ర వుందని తమ వద్ద ఆధారాలు వున్నాయని తెలిపారు. ఈ హత్య తరువాత సాక్ష్యాలను ఆయన ధ్వంసం చేశారని వారు ఆరోపించారు. ఇదే సమయంలో సిబిఐ కార్యాలయం వద్ద విచారణకు వచ్చిన తరువాత కార్యాలయం ఎదుట మీడియాతో మాట్లాడడం ఏమిటని కోరింది. దీనిపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. అనంతరం అవినాష్ రెడ్డి పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసింది.

# ఒడిఎఫ్ ప్లస్‌లో తెలంగాణ నెంబర్ వన్

### 12వేలకుపైగా గ్రామాల్లో వందకు వందశాతం స్వచ్ఛత

### డబుల్ ఇంజిన్‌తో పనిలేకుండా డబుల్ ప్రతిభను ప్రదర్శించాయి: మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 13:** తెలంగాణ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి చేరింది. ఇప్పటికే అనేక అవార్డులు,రివార్డులు,రికార్డులతో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణకు మరోసారి అవార్డు పంట పడింది. దేశంలో ఓడిఎఫ్ ప్లస్‌లో తెలంగాణ రాష్ట్రమే నెంబర్ వన్‌గా నిలిచింది. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన 4 తాజా(మార్చి 12,2023) సర్వేలో మరోసారి తెలంగాణ ప్రతిభ తేటతెల్లమైంది. ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలు, ఇండ్ల విభాగాల్లో 100 శాతం స్వచ్ఛత కనబరిచింది. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ సర్వేలోనూ 100శాతం స్వచ్ఛతను నమోదు చేసింది. దేశంలో అత్యధిక టాయిలెట్స్ ఉన్న 5రాష్ట్రాల్లో మొదటి స్థానంలో తెలంగాణ నిలిచింది. అయితే ఇదంతా కేవలం 9 ఏళ్లలోపే జరిగింది. ఇంత తక్కువ కాలంలో అత్యంత ప్రతిభ కనబరచిన తెలంగాణ ఈ మైలు రాయిని దాటడం విశేషం. డబుల్ ఇంజిన్‌కు,డబుల్ పనిచేస్తున్న సర్కార్లకు ఇదీ తేడా... అంటూ మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. తెలంగాణ పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖను,మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,ఆయన టీమ్‌ను అభినందించారు. మరోవైపు సిఎం దార్శనికత వల్లె ప్రగతి ద్వారానే ఇది సాకారం అయిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు గ్రామాలన్నీ బహిరంగ మల మూత్ర విసర్జన రహిత(ఓడీఎఫ్) ప్లస్ విభాగంలో చేరాయి. తాజాగా పూర్తి చేసిన కేంద్ర ప్రభుత్వ 4 సర్వేల ప్రకారం బహిరంగ మల మూత్ర విసర్జన రహిత, స్వచ్ఛ సర్వేక్షణ రెండు విభాగాల్లో రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల్లో నూటికి నూరు శాతం స్వచ్ఛత సాధించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. ఈ రెండేఉ విభాగాల్లోనూ మొదటి 5 రాష్ట్రాల్లో మొదటి రాష్ట్రంగా ఉంది. ఈ మేరకు ఓడిఎఫ్ ప్లస్‌గా స్వచ్ఛ భారత్ మిషన్ అధికారులు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన వసతులు,మౌలిక సదుపాయాలతో తెలంగాణ పల్లెలు దేశంలో ముందు వరుసలో నిలిచాయి.

**అవార్డులు సరే.. నిధులు, ప్రోత్సాహకాలు ఏవి?: ఎర్రబెల్లి**

ప్రశంసలు, అవార్డులు ఇచ్చినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి, అవార్డులు, రికార్డులతోపాటు నిధులు కూడా ఇవ్వాలని కేంద్రానికి మంత్రి ఎర్రబెల్లి విజ్ఞప్తి చేశారు.

# టిడిపి ఎంఎల్‌సి అభ్యర్థిగా పంచుమర్తి అనురాధ

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి ఎంఎల్‌సీ అభ్యర్థిగా ఆ పార్టీ నేత పంచుమర్తి అనురాధ నామినేషన్ వేసారు. అనురాధ టిడిపి ఎంఎల్‌లు గోరంట్ల బుచ్చయ్యచౌదరి. మాజీ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాన తదితరులు వెంటరాగా అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకుని నామినేషన్ వేసారు. శాసన సభనుంచి శాసనమండలి సభ్యులను ఎన్నుకునేం దుకు జరుగుతున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.టిడిపికి సాంకేతికంగా 23 మంది అభ్యర్థులున్నా,వారిలో నలుగురు పార్టీకి దూరంగా ప్రత్యేకంగా ఉంటున్నారు.అనురాధ నామినేషన్ సందర్భంగా తమ అభ్యర్థి విజయానికి అవకాశా లున్నాయని ఎంఎల్‌ఏ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.తమకు 23 మంది ఎంఎల్‌ఏలు ఉన్నా రని, వారందరికి పార్టీ అభ్యర్థికే ఓటు వేయాలని విప్ జారీ చేస్తామని తెలిపారు.




వార్త

సముద్ర తీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కాని, తమ అభీష్టాన్ని మాత్రం మార్చుకోరు.
-హోరేస్

# తెలుగు పాటకు విశ్వఖ్యాతి

కళలకు ఎల్లలు లేవు. తెలుగు చలన చిత్రంలోని పాట ఆస్కార్ పురస్కారం అందుకోవడంతో ఈ విషయం మరోసారి నిరూపితమైంది. రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన 'ఆర్ ఆర్ ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటకు 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' కేటగిరిలో పురస్కారం లభించడం నిజంగానే చరిత్రాత్మకం. అదేవిధంగా 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' డాక్యుమెంటరీ చిత్రానికి కూడా ఆస్కార్ లభించడం విశేషం. అంటే ఈసారి ఆస్కార్ పురస్కారాలు రెండు భారతీయ చిత్రాలకు లభించాయన్నమాట. ఆర్ఆర్ఆర్ చిత్రంలోని పాట ఇప్పటికే ఎంతో జనాదరణ పొందడమేగాక అంతర్జాతీయ ప్రశంసలు, అవార్డులు కూడా అందుకొంది. గత సంవత్సరం విడుదలైన ఈ చిత్రం రాజమౌళి దర్శకత్వం వహించిన మిగిలిన చిత్రాలకంటె ఎక్కువ వసూళ్లు చేసినట్లుగా చెబుతారు. అలా ఆర్థికంగానే గాక, అత్యున్నతమైన ఆస్కార్ పురస్కారం కూడా అందుకొని ఈ చిత్రం అంతర్జాతీయంగా కూడా పేరు ప్రతిష్టలు సాధించిందని చెప్పవచ్చు. 'నాటు నాటు' పాటకు చిత్రంలో అభినయించిన జూనియర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లకు కూడా విశేష ప్రశంసలు లభించాయి. ముఖ్యంగా సంగీతాన్ని అందించిన కీరవాణి, గీతరచన చేసిన చంద్రబోస్‌లకు దేశవిదేశాల్లోని అభిమానులందరు బ్రహ్మరథం పట్టారు. పాటను ఆలపించిన యువ నేపథ్య గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవలకు కూడా విశేషమైన ప్రశంసలు లభించాయి. ఈ పాట ఆస్కార్‌కు నామినేట్ అయినప్పటి నుంచే పురస్కారం లభించవచ్చనే ఊహాగానాలు కూడా పెరిగాయి. ఆస్కార్ అవార్డు గెలుపొందడానికి అవసరమైన అన్ని అర్హతలు గల పాటగా కూడా ప్రచారం జరిగింది. ఒక తెలుగు పాట ఆస్కార్‌కు నామినేట్ అయిందన్నప్పుడే 'ఆర్ ఆర్ ఆర్' చిత్రం చరిత్ర సృష్టించినట్లు భావించారు. గతంలో శంకరాభరణం వంటి సంగీత ప్రధాన చిత్రాలకు ఈ గౌరవం కోసం ప్రయత్నాలు జరిగినా అవి ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాయి. ఓ తెలుగు చిత్రం ఆస్కార్‌కు నామినేట్ కావడం కూడా ఇదే మొదటిసారి. నామినేట్ అయినా చాలా చిత్రాలు అవార్డును చేరుకోలేక పోతాయి. కానీ నాటు నాటు పాట మాత్రం నామినేషన్ నుంచి పురస్కారం పొందడం దాకా వెళ్లి భారతీయ చలన చిత్ర చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించింది. పాశ్చాత్య దేశాలకు చెందిన 105 మంది జ్యూరీ సభ్యులు పోటీపడిన అయిదు పాటల్లో 'నాటు నాటు'ను ఎంపిక చేయడంలోనే ఆ పాటలోని ప్రత్యేకత స్పష్టమవుతోంది. కోట్ల మంది హృదయాలను కొల్లగొట్టిన పాటగా ఆస్కార్ న్యాయనిర్ణేతల బృందం ఈ పాటను అభివర్ణించడం గమనించవలసిన అంశం. లేడీగాగా, టేలర్‌స్విఫ్ట్, రెహనా వంటి ప్రపంచ ప్రఖ్యాత గాయనీమణుల పాటను కూడా వెనక్కునెట్టి గోల్డెన్‌గ్లోబ్ అవార్డును కైవసం చేసుకున్నప్పుడే ఈ పాటలోని గొప్పతనం అందరికీ అర్థమైంది. మొత్తానికి తెలుగుదనంతో ఆస్కార్ మెట్లెక్కిన ఈ పాట పురస్కారం కైవసం చేసుకుని జేజేలు అందుకుంది. వివిధ భారతీయ భాషలలో గతంలోనే కొన్ని ఆస్కార్ పురస్కారాలు లభించినా, దక్షిణాది నుంచి ఒక చిత్రానికి లభించడం కూడా ఇదే మొదటిసారి. 1982లో విడుదలైన 'గాంధీ' సినిమాకు ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్‌గా భానుఅథయ్యా తొలిసారి ఆస్కార్ అందుకుని చరిత్ర సృష్టించారు. తర్వాత ప్రముఖ దర్శకుడు సత్యజిత్‌రే సినీరంగానికి చేసిన విశేష సేవలకు గాను 1992లో ఆస్కార్ కమిటీ గౌరవ పురస్కారాన్ని అందజేసింది. ఆ తర్వాత 81వ ఆస్కార్ (2009)వేడుకల్లో 'స్లమ్‌డాగ్ మిలియనీర్' చిత్రానికి రెండు అవార్డులు లభించాయి. ఉత్తమ ఒరిజినల్ సాంగ్, ఉత్తమ ఒరిజినల్ స్కోర్ విభాగాల్లో రెండు అవార్డులూ ప్రముఖ సంగీత దర్శకుడు ఎఆర్ రెహ్మాన్‌కే లభించడం అప్పట్లో ప్రపంచమంతా సంచలనం కలిగించింది. అలాగే బెస్ట్ సౌండింగ్ మిక్సింగ్ విభాగంలో రసూల్, బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో రచయిత గుల్జార్ ఆస్కార్ అందుకున్నారు. అయితే స్లమ్‌డాగ్ మిలియనీర్ కూడా ఆంగ్ల చిత్రమే. ఆ తర్వాత వివిధ చిత్రాలు ఆస్కార్ కోసం పోటీపడినా, 2019లో ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రంగా 'పీరియడ్ ఎండ్ ఆఫ్ ఎ సెంటెన్స్' మాత్రమే ఈ పురస్కారం అందుకోగలిగింది. అమెరికా లాస్‌ఏంజెల్స్‌లోని డోల్బీ థియేటర్‌లో జరిగిన 95వ వేడుకల్లో 'బెస్ట్ ఒరిజినల్ సాంగ్' కేటగిరిలో 'నాటు నాటు' పాటతో పాటు ఇతర దేశాలకు చెందిన మరో నాలుగు పాటలు కూడా పోటీ పడ్డాయి. చివరి వడపోతలో 'నాటు నాటు' ఎంపికయింది. అలాగే మరో రెండు భారతీయ చిత్రాలు ఈ యేడాది ఆస్కార్ బరిలో నిలిచాయి. ప్రముఖ దర్శకురాలు కార్తీకి గోన్సాల్వేస్ రూపొందించిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్ విభాగంలో నామినేషన్ దక్కించుకుంది. శౌనక్‌సేన్ దర్శకత్వం వహించిన 'ఆల్‌దట్‌బ్రీత్స్' బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో నామినేట్ అయింది. వాటిలో 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' ఒక్కటే చివరికి ఆస్కార్‌కు చేరువయింది. ఈ 95వ ఆస్కార్ వేడుకల్లో పది నామినేషన్స్ దక్కించుకుని, ఏడు కేటగిరీల్లో ఒక అమెరికన్ కామెడీ సినిమా కొత్త చరిత్ర సృష్టించింది. అలాగే 'ఆల్ దట్ బ్రీత్స్' చిన్న సినిమా తృటిలో అవార్డు కోల్పోయింది. ఎన్నో రోజులుగా, అందరిలో ఎంతో ఉత్సుకతను పెంచుతూ, ఆశలు పెంచుతూ 'ఆర్ ఆర్ ఆర్' సినిమా ఆస్కార్ అవార్డులకు నామినేట్ కావడమేగాక అవార్డు కూడా అందుకోవడంతో తెలుగు సినిమా ఖ్యాతి మరోసారి ఖండాంతరాలకు వ్యాపించింది. సంగీత దర్శకుడు కీరవాణి, గీతరచయిత చంద్రబోస్ ఆస్కార్ వేదికపై నిలుచుని పురస్కారం అందుకొంటుండగా ప్రతి తెలుగు హృదయమేగాక భారతీయులందరు కూడా ఎంతో ఆనందాన్ని పొందారు. ప్రపంచంలో అత్యున్నతమైన ఈ సినిమా పురస్కారాన్ని ముందు ముందు మరిన్ని భారతీయ చిత్రాలు ముఖ్యంగా మరిన్ని తెలుగు చిత్రాలు అందుకోవాలని ఆకాంక్షిద్దాం.

చెప్పదలచిన దానిని గురించి పూర్తిగా ఆలోచించు గాని, ఆలోచించిందంతా చెప్పకు. ఆలోచనలన్నీ నీవే అయినా, నీ మాటలన్నీ నీవిగా మిగలవు.



డెలాని

చిన్న చిన్న గౌరవమర్యాదలు, ఆదరాభిమానాలు సామాజిక జీవితంలో కనబరచడం ద్వారా మన స్వభావానికి నిండుదనం వస్తుంది.



కెల్లీ

## ప్రజావాక్కు



### వలంటీర్‌లకు ఎవరు జీతాలివ్వాలి?

రాష్ట్రంలో వలంటీర్ల అధికారిక విధులేంటని న్యాయస్థానం ప్రశ్నిస్తోంది. ముఖ్యమంత్రి ఇప్పటికే వారు ఉద్యోగులే కాదని స్పష్టంగా చెప్పారు. అయితే పలువురు మంత్రులు, అధికార పార్టీ శాసనసభ్యులు వలంటీర్లను అధికార పార్టీ కోసం పని చేయాలని సమావేశాలు పెట్టి మరీ ఆదేశిస్తున్నారు. వారు అధికార పార్టీ ప్రయోజనాల కోసమే నియమించబడ్డారు అనేది సుస్పష్టం. అలాగే నియమితులైన వలంటీర్లు అందరూ అధికార పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులే. మరి వారికి నెలనెలా వేతనాలు ప్రభుత్వం చెల్లించడమేమిటి? వారి వేతనాలు పార్టీ చెల్లించాలి కానీ ప్రభుత్వం కాదు కదా? రాష్ట్ర గవర్నర్ ఈ మేరకు ప్రభుత్వానికి స్పష్టంగా ఆదేశించాలి. ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాన్ని అధికార పార్టీ నుంచి రాబట్టాలి.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### టిఆర్టీ నోటిషికేషన్ కోసం ఎదురుచూపులు!

ఎనభైవేల ఉద్యోగాల్లో భాగంగా ఇప్పటికే వివిధ ఉద్యోగాలకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వడం నోటిఫికేషన్లు జారీ కావడం జరుగుతుంది. కానీ టెట్‌ముగిసి 10నెలలవుతున్నా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జారీకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడంవల్ల నాలుగు లక్షల మంది అభ్యర్థులు నిరాశలో ఉన్నారు. టీచర్ల పదోన్నతులు బదిలీల ప్రక్రియ హై కోర్టులో చిక్కువీడితే రాబోయే ఏప్రిల్, మే నెలలో ఈ ప్రక్రియ పూర్తి చేసినతర్వాత మళ్లీకొత్తగా టీచర్ల ఖాళీలు 9600నుండి 15వేల వరకు టీచర్‌పోస్టుల ఖాళీలవివరాలు వెల్లడి అవుతాయి. కొత్త ఖాళీలకు మే లేదాజూన్‌లో ఆర్థికశాఖ అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తే అప్పుడు టెట్ నిర్వహిస్తే జులై, ఆగస్టు తర్వాతనే టిఆర్టీ నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఎక్కువ ఉంది. మళ్లీటెట్‌అవసరం లేదనుకుంటేఉపాధ్యాయ ఖాళీలభర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జూన్‌లో జారీ అయ్యే అవకాశం ఉంది.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో శాసనమండలి ఓటర్ల నమోదులో అనేక అక్రమాలు చోటుచేసుకోవడం, కొంతమంది అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ అభ్యర్థులకు అనుకూలంగా సమావేశాలు నిర్వహించడంపై వివిధ రాజకీయ పక్షాలు ఆధారాలతోసహా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఎన్నికల సంఘం ఫిర్యాదులపై తక్షణం దర్యాప్తు జరిపి నిజానిజాలను నిగ్గు తేల్చాలి. తప్పులు జరిగితే చట్టప్రకారం క్రిమినల్ ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకొని దోషులను కఠినంగా శిక్షించాలి.

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

### పొలాల బీడు దేనికి సంకేతం?

రాష్ట్రంలో రబీ సాగు విస్తీర్ణం 10 లక్షల ఎకరాలు తగ్గిందన్న వార్త వ్యవసాయ రంగం దుస్థితికి అద్దంపడుతున్నది. వర్షాలు సమృద్ధిగా పడినా పొలాలు బీడు పెడుతున్నారంటే పాలకులు వాస్తవ పరిస్థితి మదింపు చేసుకోవాలి. మరోవైపు ఊళ్లకు ఊళ్లే బతుకుతెరువు కోసం వలస బాటపడుతున్నాయి. రుణాల ఊబిలో చిక్కుకున్న రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రాష్ట్రంలో కరవు మాటే లేదన్న ముఖ్యమంత్రికి ఈ నిజాలు తెలియవా? 70శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రంలో ఇలాంటి దౌర్భాగ్య స్థితిలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుంది. పాలకులు మోసపూరిత మాటలు కట్టిపెట్టి వ్యవసాయం లాభసాటి వృత్తిగా కొనసాగడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. రైతు సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసి వారి సలహా, సూచనల మేరకు సత్వర నిర్ణయాలు తీసుకుని వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బస్సులలో వికలాంగుల సీట్లు

తెలంగాణ రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులలో వికలాంగుల కోసం కేటాయించిన సీట్లలో వికలాంగులకు కూర్చునేఅవకాశం ఇవ్వాలి. కానీ అలా జరగడం లేదు. ఇతరులు ఆ సీట్లో కూర్చొని వికలాంగులకు సీటు ఇవ్వడం లేదు. వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైవర్, కండాక్టర్ తప్పనిసరిగావారికి కేటాయించిన సీట్లలో వారే కూర్చునే విధంగా చూడాలి. ఇతరులు కూర్చుంటే 500రూపాయల ఫైన్ వేసేవిధంగా ప్రభుత్వం నిబంధనలనురూపొందించాలి. వికలాంగులులేకపోతేవృద్ధులు, బాలింతలు, మహిళలు కూర్చునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### వినియోగదారులకు న్యాయం జరిగేనా?

వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986 ప్రకారం తమ అవసరార్థం వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేసేవారు వినియోగదారులు. కొనుగోలుదారు అనుమతితో ఆ వస్తువులు, సేవలు వినియోగించుకునేవారు సైతం వినియోగదారులే. ఈ నిర్వచనం ప్రకారం మన అందరం ఏదో ఒకరకంగా వినియోగదారులమే. టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో నకిలీ వస్తువులు కూడా అధికమవుతున్నాయి. నకిలీ వస్తువులు, ఎమ్మార్పీ కన్నా అధికంగా విక్రయించడం లాంటి వాటిని అరికట్టేందుకు వినియోగదారుల సమాచార కేంద్రం కృషి నామమాత్రంగా ఉంటే న్యాయం ఎలా జరుగుతుంది.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మహిళా బిల్లుకు మోక్షమెప్పుడు?

*కేంద్రంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంకా బిల్లు ముందుకు కదలలేదు. ప్రస్తుతం లోక్‌సభలో 14 శాతం, రాజ్యసభలో 11శాతం మాత్రమే మహిళా సభ్యులు ఉన్నారు. దీనిని బట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు అవశ్యకత తెలుసుకోవచ్చు. మహిళలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలంటే 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందవలసి ఉంది. కేంద్రంలో పూర్తి స్థాయి మెజార్టీలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టంగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలనే ఆలోచనకు మూలం గ్రామ పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన రాజ్యాంగ సవరణ.గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవుల్లో మూడింట ఒక వంతు (33 శాతం) మహిళలకు కేటాయిస్తూ 1993లో జరిగిన రాజ్యాంగ సవరణ ఈ బిల్లుకు మూలం.*

**డా.జొన్నకూటి ప్రమోద్‌కుమార్**

మూడు దశాబ్దాలుగా కేంద్రంలోని ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నాయి. రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందినప్పటికీ లోక్‌సభ ఆమోదం పొందలేదు. సోమవారం నుండి జరిగే రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించి మహిళల రుణం తీర్చుకోవాల్సిన అవసరం ఉంది. 2014,2019 ఎన్నికల సమయంలో బిజెపి తన మేనిఫెస్టోలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు తెలిపి పార్లమెంటులో ఆమోదిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంకా బిల్లు ముందుకు కదలలేదు. ప్రస్తుతం లోక్‌సభలో 14 శాతం, రాజ్యసభలో 11శాతం మాత్రమే మహిళా సభ్యులు ఉన్నారు. దీనిని బట్టి మహిళా రిజర్వేషన్ బిల్లు అవశ్యకత తెలుసుకోవచ్చు. మహిళలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలంటే 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందవలసి ఉంది. కేంద్రంలో పూర్తి స్థాయి మెజార్టీలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టంగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలనే ఆలోచనకు మూలం గ్రామ పంచాయతీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చేసిన రాజ్యాంగ సవరణ.గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవుల్లో మూడింట ఒక వంతు (33 శాతం) మహిళలకు కేటాయిస్తూ 1993లో జరిగిన రాజ్యాంగ సవరణ ఈ బిల్లుకు మూలం. మహిళా రిజర్వేషన్ బిల్లును 1996 సెప్టెంబరు 12న అప్పటి ప్రధాన మంత్రి హెచ్‌డి దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మొదటిసారి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అయితే ఇప్పటికీ ఇది చట్టరూపం దాల్చలేదు. లోక్‌సభ, శాసనసభ స్థానాల్లో 33శాతం స్థానాలను మహిళలకు కేటాయించాలని, చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచాలని, వారి ప్రతిభాపాటవాలను దేశం కోసం, ప్రజల కోసం వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. మూడు సార్వత్రిక ఎన్నికల్లో రొటేషన్ ప్రాతిపదికపై ఈ రిజర్వేషన్లను అమలు చేయవలసి ఉంటుంది. అంటే మూడు సార్వత్రిక ఎన్నికల్లో ఒకసారి మాత్రమే ఒక నియోజకవర్గాన్ని మహిళలకు కేటాయిస్తారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 1996 సెప్టెంబరు 12న అప్పటి ప్రధాన మంత్రి హెచ్‌డి దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మొదటిసారి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కానీ దీనికి ఆమోదం లభించలేదు. గీతాముఖర్జీ నేతృత్వంలోని సంయుక్త పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును నివేదించింది. ఈ



కమిటీ తన నివేదికను 1996 డిసెంబరు 9న లోక్‌సభకు సమర్పించింది. 1998 జులై 13న ఈ బిల్లును ప్రవేశపెట్టేందుకు అప్పటి న్యాయశాఖ మంత్రి ఎం తంబిదురై (ఎన్డీయే ప్రభుత్వం) సమాయత్తమవుతుండగా, ఆర్జేడి ఎంపి సురేంద్రప్రసాద్ యాదవ్ సభ వెల్‌లోకి వెళ్లి స్పీకర్ జిఎంసి బాలయోగి వద్దనున్న ఈ బిల్లు ప్రతులను లాక్కొని చింపేశారు. ఈ బిల్లును 1999లో ఎన్డీయే ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కానీ ఆమోదం లభించలేదు. 2002లో మరోసారి ప్రవేశపెట్టింది. దీనికి మద్దతిస్తామని కాంగ్రెస్, వామపక్షాలు హామీ ఇచ్చాయి. 2003లో అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం రెండుసార్లు ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఏకాభిప్రాయం కుదరక పోయినా ఈ బిల్లుకు ఆమోదం పొందాలనుకుంటున్నామని బిజెపి అప్పట్లో ప్రకటించింది. అదే సంవత్సరం మే నెలలో ప్రతిపక్ష ఎంపిలు లోక్‌సభ వెల్‌లోకి దూసుకెళ్లి, ఈ బిల్లును ప్రస్తుత రూపంలో అనుమతించబోమని స్పష్టం చేశారు. 2004లో లోక్‌సభ ఎన్నికలకు కాస్త ముందు వాజ్‌పేయి మాట్లాడుతూ ఈ బిల్లు నిలిచిపోవడానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. 2004 సార్వత్రిక ఎన్నికల్లో యూపిఏ కనీస ఉమ్మడి కార్యక్రమంలో ఈ బిల్లు గురించి ప్రస్తావించారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే లోక్‌సభ, శాసనసభల్లో మూడింట ఒక వంతు స్థానాలను మహిళలకు కేటాయిస్తూ చట్టం చేసేందుకు నాయకత్వం వహిస్తామని తెలిపింది. 2005లో బిజెపి ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అయితే మహిళలకు కోటాలో కోటా కులం ప్రాతిపదికపై ఉండాలని బిజెపి నేతలు కొందరు డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు కాలదోషం పట్టకూడదనే ఉద్దేశంతో 2008లో రాజ్యసభలో ప్రవేశపెట్టారు. రాజ్యాంగం (నూట ఎనిమిదవ సవరణ) బిల్లు, 2008 లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు రిజర్వ్ చేయాలని కోరింది. ఈ బిల్లులోని అంశాలు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు రిజర్వు చేయబడిన మొత్తం సీట్లలో మూడింట ఒకవంతు ఆ సమూహాల మహిళలకు లోక్‌సభ, శాసనసభలలో రిజర్వు చేయబడుతుంది. రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతంలోని వివిధ నియోజకవర్గాలకు రొటేషన్ ద్వారా రిజర్వ్డు సీట్లను కేటాయించవచ్చు. ఈ సవరణ చట్టం ప్రారంభమైన 15 సంవత్సరాల తర్వాత మహిళలకు సీట్ల రిజర్వేషన్లు నిలిచిపోతాయి. 2010 మార్చి 9న ఈ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సమాజ్‌వాది పార్టీ, లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడి ఈ బిల్లును గట్టిగా వ్యతిరేకించాయి. వెనుకబడిన కులాలకు చెందిన మహిళలకు మహిళా రిజర్వేషన్లలో ప్రత్యేక రిజర్వేషన్లు ఉండాలని ఈ పార్టీలు పట్టుబట్టాయి. ఈ బిల్లుకు మోక్షం కలగాలంటే లోక్‌సభ కూడా ఆమోదించవలసి ఉంది. లోక్‌సభలో ఆధిక్యత గల పార్టీ ప్రస్తుత అధికార బిజెపి దీనిని ఆమోదించే విధంగా పరిస్థితులను చక్కదిద్దగలుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా తల్చుకుంటే మహిళా రిజర్వేషన్ల బిల్లును కూడా ఆమోదింపచేసి, ప్రజాదరణను సొంతం చేసుకోగలుగుతారు. ●

# యువతపై చెడు ప్రభావాన్ని చూపుతున్న మొబైల్‌ఫోన్లు!

**కోట దామోదర్**

మానవ మేధస్సును ఉపయోగించి ఎప్పటికప్పుడు అనేక కొత్త యంత్రాలు, సాంకేతికతలు ఆవిష్కరింపబడుతున్నప్పటికీ అవి మనిషిపై మంచి, చెడు ప్రభావాలను చూపడం సహజమే. నేడు మనిషి కనిపెట్టిన సాంకేతిక సాధనాల్లో ఒకటైన మొబైల్ ఫోన్ మానవాళికి ఒక పక్క విలువైన సమాచారాన్ని అందచేస్తున్నప్పటికీ మరో పక్క యువత విలువైన సమయాన్ని వృధా చేస్తోందని, వారిపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోజుల్లో ఇంటర్నెట్ వల్ల ఎన్ని లాభాలో అన్ని నష్టాలు కూడా ఉన్నాయని అందరు అనుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ లాభ, నష్టాలు అనేవి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మనం ఉపయోగించే పద్ధతిపై ఆధారపడి ఉంటుందన్న విషయం మాత్రం సుస్పష్టం. మొబైల్ ప్రధాన లక్ష్యాలు దూరంగా ఉన్న వారి సమాచారం తెలుసుకొనుటకు, వైద్యం, విద్య, బ్యాంకింగ్ సేవలు, రైలు, రవాణా సేవల సమాచారాన్ని అందించడంతో పాటు సందేశాలు పంపడం, సంగీతం వినడం, సినిమాలు చూడడం, చరిత్ర తెలుసుకోవడం, లాంటి చాలా ప్రయోజనాలు ఉన్నాయనేది అందరికి తెలిసిందే. ఈ మధ్యకాలంలో మొబైల్స్ వాడకం విపరీతంగా పెరిగిపోయిందని ఓ సర్వే వెల్లడించింది. నవంబరు 2022 సర్వే గణాంకాల ప్రకారం ప్రపంచ జనాభా 8 బిలియన్లు. అందులో 5.44 బిలియన్ మొబైల్స్ ఉపయోగిస్తున్నారు. ఈ ఆధునిక ప్రపంచంలో ఇది ప్రతి ఒక్కరికీ నిత్యావసర వస్తువుగా మారింది, మొబైల్ లేకుండా జీవించలేం అనే స్థాయికి చేరుకుంది. నేటి తరం వారు మాత్రం మొబైల్స్‌కి బానిసై నిద్ర లేచినప్పటి నుండి పడుకునే దాకా గంటల తరబడి అవసరం లేని విషయాల కోసం అమూల్యమైన సమయాన్ని వృధా చేస్తూ, పనికిరాని విషయాల మీద పట్టు సంపాదించి అవసరం లేని తగాదాలలో తలదూర్చి, పనికొచ్చే విషయాలను పక్కనపెట్టి తమ బంగారు భవిష్యత్తు కోసం ఆలోచన చేయకుండా మొబైల్స్‌తో కాలక్షేపం చేస్తున్నారు. మొబైల్ ఇప్పుడు కౌమారదశలో ఉన్న వారి దైనందిన జీవితంలో అంతర్భాగంగా ఉంది. మొబైల్ యువతపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు చెబుతున్నప్పటికీ కొంత మంది యువత మొబైల్ ఆధారంగా విద్యార్థులకు తెలియని విషయాలను తెలుసుకోవడానికి ఒక అభ్యాస సాధనంగా ఉపయోగపడుతుందని నిరూపిస్తున్నారు. మొబైల్ ఫోన్ల ద్వారా ఆన్‌లైన్‌లో ప్రశ్నను శోధించడం, ఆన్‌లైన్‌లో వార్తలపై సమాచారాన్ని పొందడం, ఆన్‌లైన్‌లో విద్య వీడియోలను చూడటం వంటివి చేస్తున్నారు. మొబైల్‌ఫోన్‌లతో అభ్యాసన శైలి ప్రభావాన్ని పెంచడమే కాకుండా టీనేజ్ వారికి సులభంగా అధ్యయనం చేయడంలో కూడా ఇది సహాయపడుతుంది. కరోనా సమయంలో విద్య, ఉపాధి కల్పనలో అనేక మార్పులు వచ్చిన సంగతి అందరికి తెలిసిందే. ఇంటర్నెట్, మొబైల్ సేవలు విద్యార్థులకు ఇంటి నుండి చదువుకునే అవకాశాన్ని అందించాయి. ఉద్యోగులు కూడా కరోనా నుండి బయటపడటానికి ఇంటి నుండి పనిచేశారు. కంప్యూటర్, మొబైల్, కాలిక్యులేటర్ ఆవిష్కరణకు ముందు పిల్లలపై ఎలాంటి సాంకేతిక పరిజ్ఞాన ప్రభావం లేదు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన గణిత లెక్కలు ఎలాంటి ఆధారం లేకుండా అవలీలగా చేసేవారు. కానీ కాలక్రమేణా కంప్యూటర్, మొబైల్, కాలిక్యులేటర్ రాకతో విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి లోపంతోపాటు బద్ధకస్తులుగా తయారవుతున్నారు. అంతేకాకుండా మొబైల్ ఆవిష్కరణకు ముందు పిల్లలు, యువకులు ఇతరుల కంటే ఎక్కువ సృజనాత్మకతను కలిగి ఉండేవారు. అలాంటిది మొబైల్ వచ్చాక సృజనాత్మకతను కోల్పోతున్నారు. ఈవిషయాన్నీ తాజాగా అధ్యయనం చేసిన పరిశోధకులు వెల్లడించారు. మొబైల్ విడుదల చేసే రేడియేషన్ గుండెను దెబ్బతీస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ సేపు మాట్లాడటం వల్ల వినికిడి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని, చెవి, ముక్కు, గొంతు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువగా మొబైల్ ఫోన్లు వాడడం వల్ల మెదడుపై ప్రభావం చూపుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ఈ మధ్య ఫుడ్‌కి సంబంధించిన అప్లికేషన్స్ రావడం వల్ల చాలామంది బయట నుండి ఫుడ్ఆర్డర్స్ చేస్తూ ఇంట్లో వంటికి ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అందువల్ల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఆరోజుల్లో టెక్నాలజీ లేదు కాబట్టి చుటుపక్కల వాళ్లు చెప్పేవే వార్తలు అనుకునేవారు. కానీ నేడు ఇంటర్నెట్ ప్రపంచంలో మానవ సంబంధాలన్నీ స్మార్ట్‌ఫోన్‌తోనే కాలం గడుపుతున్నాయి. గ్రామాల్లో కూడా వీధుల్లో కూర్చుని మాట్లాడుకునే వారు కరవయ్యారు. దీంతో పెద్దవాళ్లు కూడా సాయంత్రం అయితే చాలు టీవీల ముందు,లేదా ఫోన్ పట్టుకుని కాలం వెళ్లదీస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్స్‌తో సమయం వృధా చేసుకుంటూ మానవ సంబంధాలను దూరం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సోషల్‌మీడియా నుండి దూరంగా ఉంచాలి. వారిని సరైన మార్గంలో ఉంచడానికి సోషల్ మీడియా, మొబైల్ గేమ్స్ కాకుండా పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి. తద్వారా భావోద్వేగ సమతుల్యతను కాపాడుకుంటూ ఉన్న శిఖరాలను అధిరోహించే అవకాశం ఉంది. ●

# పెరుగుతున్న ధరలను నియంత్రించలేరా?

**బొల్లిముంత సాంబశివరావు**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రాజకీయ, ఆర్థిక విధానాల ఫలితంగా దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతూ ఉన్నాయి. పెరుగుతున్న ధరలు, పేద, సామాన్య ప్రజల జీవితాలను కల్లోలభరితం చేస్తున్నాయి. గత మూడు సంవత్సరాల వ్యవధిలో కుటుంబ ఖర్చురెట్టింపుపైగా పెరిగాయి. దేశంలో ఏర్పడిన ద్రవ్యోల్బణం, నిత్యావసర ఆహార పంటల ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించలేకపోవడం, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం, ఆహార పంటలపై కార్పొరేట్ సంస్థల ఆధిపత్యం, బడా వ్యాపారుల లాభార్జన ధరల పెరుగుదలకు కారణంగా ఉన్నాయి. గత మూడు సంవత్సరాల కాలంలో ఆహార వస్తువుల ధరల పెరుగుదల ఈ విధంగా ఉంది. బియ్యం 2020లో కిలో 40 రూపాయలుంటే నేడు 55 నుంచి 60 రూపాయలకు పెరిగింది. జనవరి 2023లో సన్నబియ్యం ధర క్వింటాల్‌కు వెయ్యి రూపాయలు పెరిగింది. చింతపండు ధర విపరీతంగా పెరిగింది. అటవీ గిరిజనులకు చింతపండు వారి ఆదాయంలో కీలకమైన పంట. ప్రధానంగా గిరిజనుల నుంచి, గిరిజన కార్పొరేషన్ చింతపండును సేకరిస్తుంది. గిరిజనులకు ఎప్పుడు గిరిజన కార్పొరేషన్ న్యాయమైన ధర ఇవ్వలేదు. అదొక దోపిడీ దారుగా మారింది. న్యాయమైన ధర కోసం గిరిజనులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. 2020లో గిరిజనుల దగ్గర గింజ చింతపండు 32 రూపాయలకు కొనుగోలు చేసింది. మైదాన ప్రాంత వ్యాపారులు మాత్రం 45 రూపాయల దాకా కొనుగోలు చేశారు. దీన్ని గమనిస్తే గిరిజన కార్పొరేషన్ దోపిడీ ఏవిధంగా ఉందో తెలుస్తుంది. చాలా సందర్భాల్లో గిరిజన కార్పొరేషన్, వ్యాపారులు అతి తక్కువ ధర ఇస్తున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం 140 రూపాయలుగా ఉన్న చింతపండు నేడు కిరాణ షాపుల్లో 260 రూపాయలుగా ఉంది. కిలో 30 రూపాయలుగా ఉన్న గోధుమలు నేడు 40పైగా ఉంది. కందిపప్పు 150 నుంచి రూ.170చేరింది. పాలు మూడు సంవత్సరాల క్రితం లీటరు 60 రూపాయలైతే నేడు 70కి చేరింది. వంటగ్యాస్ సిలెండర్ ధర గత నాలుగేళ్లలో 56 శాతం పెరిగింది. 2019లో సిలిండర్ ధర 706.50 రూపాయలుగా ఉంటే నేడు రూ.1150కి పెరిగింది. గ్యాస్ ధర నిరంతరం పెరుగుతూ ఉంటే, అదేవిధంగా గ్యాస్‌పై ఇస్తున్న సబ్సిడీ తగ్గుతూ వస్తున్నది. 2018-19లో గ్యాస్‌పై 37,209 కోట్లు సబ్సిడీ ఇస్తే 2019-20 ఆర్థిక సంవత్సరంలో 24,172 కోట్లకు తగ్గింది. 2020-21లో 11,896 కోట్లకు, 2021-22లో 1,811 కోట్లకు సబ్సిడీ తగ్గిపోయింది. దీన్ని గమనిస్తే పేదలకు ఇచ్చే సబ్సిడీలను కేంద్ర ప్రభుత్వం మంగళం పాడుతుండటం వెల్లడవుతుంది. 2023లో అత్యధికంగా గ్యాస్ ధరలను పెంచుతామని కంపెనీలు ప్రకటించాయి. ఇది సామాన్యులకు మరింత భారంగా మారుతుంది. చమురు కంపెనీలకు భారీ లాభాలను చేకూరుతాయి. దేశంలో గ్యాస్ ధరలను ప్రతినెల మొదటి తేదీన ప్రభుత్వ యాజమాన్యంలోని చమురు కంపెనీలు మార్పులు చేస్తాయి. దాని ఆధారంగా వాటి షేర్లధరలు నిర్ణయించబడతాయి. అనేక కంపెనీల షేర్ల ధరలు నేడు పెరిగాయి. కంపెనీలు లాభపడి షేర్లధరలు పెరిగినప్పుడు వంట గ్యాస్ ధర



ప్రభుత్వం పెంచాల్సిన అవసరం లేదు. పెట్రోల్ లీటర్ ధర 2020లో 75 నుండి 80 రూపాయలుంటే నేడు 120చేరింది. మున్ముందు దాని పెరుగుదల భయం గొలుపుతున్నది. 2022 సంవత్సరం ఏప్రిల్ 12 కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం 2021 మార్చినెలతో పోలిస్తే 2022 మార్చి నాటికి ఆహార ధరల పెరుగుదల రెట్టింపు అయింది. ద్రవ్యోల్బణం 2021 మార్చి నాటికి 3.94 శాతం పెరిగింది. అది 2022లో 8.04 శాతానికి పెరిగింది. ఇదే విధంగా ధరల సూచిక 4.81 నుండి 7.66 శాతానికి పెరిగింది. 2022లో 8.4 శాతంగా ఉంది. దేశం మొత్తం మీద ఆహార ద్రవ్యోల్బణం ఏడాది కాలంలో 4.87 శాతం నుంచి 7.68 శాతానికి, ధరల సూచిక గత 17 నెలల్లో గరిష్టంగా 6.95 శాతం పెరిగింది. గ్రామాల్లోని ప్రజలు 2022లో ఇన్ఫ్లేషన్ వలన (ధరల పెరుగుదల) ముఖ్యంగా ఆహార ధరల పెరుగుదల ఏప్రిల్‌లో 8.04 శాతానికి చేరింది. 2021 మార్చిలో ఇది 3.94 ఉంది. కన్స్యూమర్ ఫుడ్‌సప్లయ్ ఇండెక్స్ (సిఎఫ్‌పిఐ) ఆధారంగా లెక్కించిన ఆహార ధరల ఇన్ పెరుగుదల 2022 ఫిబ్రవరిలో 5.8 శాతం రికార్డు అయిందని నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీసు (ఎన్ఎస్ఓ) ప్రకటించింది. వంట నూనెలు, కూరగాయలు, తృణధాన్యాలు, పాలు, మాంసం, చేపలు వంటి వాటి ధరలు పెరగడం అందుకు కారణంగా చెబుతున్నారు. ఆహార ధాన్యాలు అవసరాలకు మించి ఉత్పత్తి జరుగుతున్నప్పుడు ధరలు ఎందుకు పెరుగుతున్నాయి. గోధుమల ఎగుమతులపై ఎందుకు నిషేధం ఉంది. 70వేల కోట్లతో ప్రతి సంవత్సరం వంటనూనెలు ఎందుకు దిగుమతి చేసుకుంటున్నాం. నూనె ధరలను విదేశీ కంపెనీలు నిర్ణయిస్తాయి. నూనెల దిగుమతులపై విధించిన పన్నుల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి యేటా 35వేల కోట్ల ఆదాయం సమకూరుతున్నది. ఈ పన్నులు రద్దు చేస్తే దిగుమతి ఖర్చులు తగ్గి వాటి ధరలు తగ్గుతాయి కదా! ధరలు తగ్గడం కన్నా పన్నుల ద్వారా వచ్చే ఆదాయమే కేంద్ర ప్రభుత్వం ముఖ్యమని అనుకుంటున్నదా! దీన్ని గమనిస్తే ధరలు పెరగడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమే కదా. ధరలు పెరుగుదల వలన ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి అవసరాలను తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా సరుకులు పూర్తిగా అమ్ముడుగాక పోవడంతో పారిశ్రామికవేత్తలు ఉత్పత్తులు తగ్గించడం కోసం, ఆ మేరకు కార్మికులను తొలగిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు దాన్నుండి బయటపడేందుకు కార్మికుల సంఖ్యను తగ్గించడమే పారిశ్రామికవేత్తల విధానంగా ఉందేగాని అందుకు కారణమైన విధానాలను వ్యతిరేకించడం లేదు. ధరల పెరుగుదలకు బడా పెట్టుబడిదారులు కూడా కారణం కాబట్టి జాతీయ స్వభావం కలిగిన పెట్టుబడిదారులు,వారి మనుగడ కోసమైనా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ముందుకు రావాలి. ధరల పెరుగుదల ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. నిరుద్యోగం పెరుగుతూ ఉన్నది. 2022 మార్చిలో 7.28 ఉన్నది ఏప్రిల్- జూన్‌లో 12.6 శాతం పెరిగింది. 2004-06 నుంచి 2011-12 వరకు క్యాజువల్, రెగ్యులర్ కార్మికుల వేతనాల పెరుగుదల 5.2 శాతంగా ఉంటే 2018-19 నాటికి 1.05శాతానికి తగ్గింది. 2022 సంవత్సరం జనవరిలో ఉపాధి పొందుతున్న 15ఏళ్లకు పైబడిన వారి శాతం 43.1శాతం నుంచి 40.9 శాతం తగ్గింది. ఆహార ధాన్యాల కొరతకు, ధరల పెరుగుదలకు పాలకులు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలే కారణం. దేశవాళి నూనె గింజల పంటలకు ప్రభుత్వ ప్రోత్సాహం లభించకపోవడం, వాటికి న్యాయమైన ధరలు లభించకపోవడం వలన నష్టపోతున్న రైతాంగం ఆ పంటల నుంచి వైదొలగడం ప్రారంభమై సాగు విస్తీర్ణం తగ్గతూ, ఉత్పత్తి తగ్గుతున్నది. పాలకులు నూనె గింజల పంటలకు చేయూతనిచ్చి న్యాయమైన ధరలు కల్పిస్తే నూనె ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి దిగుమతులను పరిమితం చేయగలుగుతారు. విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయగలుగుతారు. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 444, మృతి ఒక్కరు

### దేశంలో మొత్తం బాధితులు 4,46,90,936

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి 13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 444 కేసులు నమోద య్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,90,936కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,56,345 మంది కోలుకోగా 3809మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,782కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహా రాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,38,437కి చేరగా,79,89,462 మంది వరకు కోలుకున్నారు.1,48,424మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,31,624కి చేరింది.అందులో 67,58,479మంది కోలుకున్నారు.71,590మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్‌కేసుల సంఖ్య 40,74,788కి చేరింది.అందులో 40,33,955 మంది కోలుకున్నారు.40,312మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,95,238కి చేరింది. అందులో 35,56,953 మంది కోలుకున్నారు. 38,050మంది మరణించారు.

## ఐపిఎస్ అధికారిణిని పెళ్లి చేసుకోనున్న పంజాబ్ మంత్రి



**చండీగఢ్, మార్చి13:** పంజాబ్ రాష్ట్ర విద్యాశాఖమంత్రి హర్జోత్‌సింగ్‌బెయిన్స్ త్వరలో వివాహం చేసుకోనున్నారు. పంజాబ్‌లో ఐపిఎస్ అధికారిణిగా పని చేస్తున్న జ్యోతియాదవ్‌తో ఆయనకు నిశ్చితార్థం జరిగిందని ఆమ్‌ఆద్మీ పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ జంటకు ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్తార్‌సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల చివరి వారంలో వీరి వివాహం జరగనున్నది. ఆనంద్‌పూర్‌సాహిబ్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన హర్జోత్ పంజాబ్ విద్యాశాఖమంత్రిగా పని చేస్తున్నారు. 32యేళ్ల హర్జోత్..ఆప్ యువజన విభాగానికి నేతృత్వం వహిం చారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో సాహ్నేవాల్ నుంచి పోటీ చేసిన ఆయన ఓడి పోయారు. జ్యోతియాదవ్ మాన్సా జిల్లా ఎస్పీగా పని చేస్తున్నారు. పంజాబ్ కేడర్‌కు చెందిన జ్యోతియాదవ్ స్వస్థలం హర్యానాలోని గురుగ్రామ్. లూధి యానా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా పని చేస్తున్న సమయంలో లూధి యానా సౌత్ ఎమ్మెల్యే రాజిందర్ పాల్ కౌర్‌తో ఓ వివాదం ద్వారా జ్యోతి అం దరి దృష్టిని ఆకర్షించారు. కౌర్ ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యే. గతేడాది జులైలో కౌర్ నియోజక పరిధిలో జ్యోతి ఆధ్వర్యంలో పోలీసులు కొందరు నేరస్థుల కోసం సోదాలు నిర్వహించారు. అయితే, ముందుగా తనకు ఆ సమాచారం ఎందుకు ఇవ్వలేదని జ్యోతితో కౌర్ వాదనకు దిగారు. ఆ తర్వాత ఇద్దరూ సర్దుకుపోయారు.

## గ్యాంగ్‌స్టర్ అతీక్‌అహ్మద్ భార్య హైకోర్టులో బెయిల్ పిటిషన్

### ఆమె కోసం గాలిస్తున్న యుపి పోలీసులు



**ప్రయాగ్‌రాజ్, మార్చి 13:** ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్ స్టర్, మాజీ ఎంపి అతీక్ అహ్మద్ భార్య శాయిస్తా పర్వీన్ యాంటిసిపేటరీ బెయిల్ కోసం సోమవారం అలహా బాద్ హైకోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు ఆమె ఆచూకీ కోసం పోలీసులు రూ.25 వేల రివార్డు ప్రకటించారు. యుపిలో ఫిబ్రవరి 24న జరిగిన ఉమేష్‌పాల్ హత్య కేసులో అతీక్ అహ్మద్, ఆయన సోదరుడు అష్రఫ్,శాయిస్తా పర్వీన్ నిందితులుగా ఉన్నారు. ప్రస్తుతం అతీక్ అహ్మద్ గుజరాత్ జైలులో ఉండగా, శాయిస్తా పర్వీన్, వీరి కుమారుడు అసద్‌సహా పలువురు నిందితులు పరారీలో ఉన్నారు. ఉమేష్‌పాల్ భార్య ఫిర్యాదుతో పర్వీన్‌తోపాటు మిగతా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. పర్వీన్ బెయిల్ పిటిషన్ మరో వారంలో విచారణకు రానున్నట్లు భావిస్తున్నారు. ఈ కేసులో తమ కుటుంబ సభ్యులను రాజకీయ దురుద్దేశంతో ఇరికించారని, తాను అమాయకురాలినని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నట్లు తెలుస్తోంది. పర్వీన్ కుమారుడు అసద్ నేపాల్‌కు పారిపోయినట్లు అనుమానిస్తున్నారు. అతనిపై రూ.2.5 లక్షల రివార్డును పోలీసులు ప్రకటించారు.2005లో జరిగిన బిఎస్పి ఎమ్మెల్యే రాజుపాల్ హత్య కేసులో అతీక్ అహ్మద్ ప్రధాన నిందితుడు. ఈ కేసులో ముఖ్య సాక్షి అయిన ఉమేష్‌పాల్‌తోపాటు ఆయన ఇద్దరు అంగ రక్షకులను ఇటీవల కాల్చి చంపారు.ఈ హత్యాకాండకు పాల్పడిన ఐదుగురు షూటర్లలో అసద్ కూడా ఒకరు.

## ఇండిగోలో ప్రయాణికుడి మృతి



**న్యూఢిల్లీ, మార్చి 13:** దేశ రాజధాని ఢిల్లీ నుంచి దోహా బయల్దేరిన ఓ ఇండిగో విమానంలో మెడికల్ ఎమర్జెన్సీ చోటు చేసుకుంది. విమానం లో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది విమా నాన్ని వెంటనే దారిమళ్లించి పాకిస్తాన్‌లోని కరాచీలో అత్యవసరంగా దించేశారు. ల్యాండ్ అయిన తర్వాత ఎయిర్‌పోర్టు మెడికల్ బృందం ఆ ప్రయాణికుడిని పరీక్షించగా, అప్పటికే మృతి చెందినట్లు వెల్లడించింది. దీంతో ఆ ప్రయాణికుడి మృతదేహంతో సహా విమానం తిరిగి ఢిల్లీఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈ ఘట నపై ఇండిగో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. విమానంలోని ఇతర ప్రయాణికులను దోహా పంపిం చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపింది. కాగా మృతుడు నైజీ రియాకు చెందిన 60యేళ్ల అబ్దుల్లా అని గుర్తించారు. అతడి మరణానికి గల కారణాలపై పూర్తి స్పష్టత లేదు.

## ఢిల్లీ ఎమ్మెల్యేల జీతాలు 66శాతం పెంపు!



**న్యూఢిల్లీ, మార్చి 13:** ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశానికి ముందు ఎమ్మెల్యేల జీతాలు, అలవెన్సులు 66శాతానికిపైగా పెరిగాయి. గత యేడాది జులై 4వ తేదీన ఎమ్మెల్యేల జీతాలు పెంచుతూ ఢిల్లీ అసెంబ్లీ తీర్మానం చేసింది. ప్రస్తుతం ఆ నిర్ణయానికి భారత రాష్ట్రపతి ఆమోదం లభించింది. 12యేళ్ల తర్వాత ఢిల్లీ ఎమ్మెల్యేల జీతాలు పెరిగాయి. ఢిల్లీ ప్రభుత్వ లా డిపార్ట్‌మెంట్ నోటిఫికేషన్ ప్రకారం, ఎమ్మెల్యేలకు ఇప్పుడు నెలకు రూ.90వేలు లభించనుంది. గతంలో రూ.54వేలు మాత్రమే ఉన్న జీతాలు అమాంతం పెంచుతూ ఢిల్లీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్, ప్రతిపక్షనేతలకు కూడా జీతం, అలవెన్సులు నెలకు రూ.72వేల నుంచి రూ.లక్షా 70వేలకు పెంచినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఎమ్మెల్యేల మూలవేతనాన్ని నెలకు రూ.12వేల నుంచి రూ.30వేలకు, మంత్రులకు నెలకు రూ.20వేల నుంచి రూ.60వేలకు పెంచారు. రోజువారీ భత్యం కూడా రూ.1000 నుంచి రూ.1500కి పెంచారు. జులై 2022లో ఢిల్లీ అసెంబ్లీ ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలను పెంచుతూ ఢిల్లీ అసెంబ్లీ తీర్మానాన్ని ఆమో దించింది. ఈ ప్రతిపాదనకు రాష్ట్రపతి ఆమోదం లభించడంతో లా డిపార్ట్‌మెంట్ జీతాల పెంపునకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఇక మాజీ శాసన సభ్యుల పెన్షన్లు కూడా పెరిగాయి. ఇంతకుముందు కేవలం నెలకు రూ.7,500 అందుకునే వారంతా ఇక నుంచి నెలకు 15వేల రూపాయలు అందుకోనున్నారు. జీతాల పెంపు తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ విప్ దిలీప్ కుమార్ పాండే స్పందించారు. ప్రస్తుతం ఎమ్మెల్యేల జీతాలు పెరిగినప్పటికీ, ఈ జీతాలు ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేల జీతాలతో పోలిస్తే తక్కువేనని గుర్తుచేశారు. 2015లో ఓ సారి ఢిల్లీ ప్రభుత్వం ఎమ్మెల్యేల జీతాలు పెంచడానికి ప్రయత్నించింది. 2.10 లక్షల నెల జీతం ఇవ్వాలని ప్రతిపాదిం చింది. ఈ ప్రతిపాదనను కేంద్ర హోంశాఖ కొట్టిపారేసింది.

# పుతిన్ ప్రత్యర్థి నవాల్నీ డాక్యుమెంటరీకి ఆస్కార్

**లాస్‌ఏంజెల్స్,మార్చి 13:** ఆస్కార్ 95 అవార్డుల్లో నవాల్నీ డాక్యుమెంటరీ చిత్రానికి ఒక ప్రత్యేకత ఉంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ విధా నాలన్నీ తీవ్రస్థాయిలో విమర్శించిన విపక్షనాయకుడు అలెక్సీ నవాల్నీపై ఈ డాక్యుమెంటరీని తీసారు. ఆదేశ ప్రతిపక్షనేత నవాల్నీ జీవితం ఆధా రంగా తెరకెక్కించారు. అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్‌పై పోటీచేయడంతో దేశ వ్యాప్తంగా ఆదరణ లభించింది. ఈక్రమంలోనే 2020లో సెర్బియా పర్య టనలో ఉన్నప్పుడు ఆయనపై విషప్రయోగం జరగడం సంచలనం సృష్టిం చింది. నవాలన్నీ నరాల్లోకి విషపూరిత ఇంజక్షన్‌ను ఎక్కించడంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. జర్మనీలో కొన్నినెలలపాటు చికిత్స తీసుకని ప్రాణాలతో బయటపడ్డ ఆయన 2021లో జనవరిలో రష్యాకు వచ్చీరాగానే పోలీసులు ఆయన్ను ఎయిర్‌పోర్టులోనే అరెస్టు చేసారు. నిధులు దుర్విని యోగం సహా పలు అభియోగాలపై ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు అప్పట్లో రష్యా అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత ఆయనను కోర్టులో హాజరుపరచగా జైలుశిక్ష విధించింది.

46 యేళ్ల నవాల్నీ గడచిన రెండేళ్లుగా జైలులోనే ఉన్నారు. ఈ పరిణామాలు మొత్తంప్రపంచాన్ని ఆకర్షించాయి. ఈక్రమంలోనే నవాల్నీ రాజకీయ జీవితం, ఆయనపై విషప్రయోగం, అరెస్టు తదితర నిజజీవిత



అంశాలు ఆధారంగా కెనడాకు చెందిన దర్శకుడు డేనియల్ రోహెర్ నవాల్నీపేరుతో ఓ డాక్యుమెంటరీ ఫిలిమ్ తెరకెక్కిం చారు. ఈ యేడాది ఈ చిత్రం ఆస్కార్‌కు నామినేట్‌కాగా ఉత్తమ డాక్యు మెంటరీ ఫీచర్‌ఫిలిమ్‌గా అకాడమీ అవార్డు సొంతంచేసుకుంది.

## గోవా రిసార్టులో పర్యాటకులపై కత్తులతో దాడి

# సిఎం ఆగ్రహం, నిందితుల అరెస్ట్

**పనాజీ, మార్చి 13:** గోవా బీచ్ సమీపంలో ఇటీవల ఢిల్లీ నుంచి వెళ్లిన పర్యాటకులపై జరిగిన దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. దాంతో, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి





ప్రమోద్ సావంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హింసకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంజునా ప్రాంతంలోని ఓ రిసార్టు వద్ద జరిగిన ఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడగా, మిగతావారికి స్వల్ప గాయాలయ్యాయి. ఆదివారం స్పాజియో లీజర్ రిసార్ట్‌లోకి వెళ్లిన పర్యాటకులకు అక్కడి సిబ్బందితో స్వల్ప వాగ్వాదం జరిగింది. దాంతో, పర్యాటకులు మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. సిబ్బందిని మేనేజర్ చీవాట్లు పెట్టారు. దానిని మనసులో పెట్టుకున్న రోషన్(సిబ్బందిలో ఒకడు)..ఆ కుటుంబం రిసార్టు నుంచి బయటకు వచ్చిన సమయంలో తన స్నేహితులతో కలిసి పిడిగుద్దులు గుద్దడంతోపాటు కత్తులు, బెల్టులతో దాడి చేశాడు. ఈ దాడిలో జతిన్‌శర్మ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఆయన ఆ దాడికి సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. సిసిటివి ఫుటేజీ ఆధారంగా నిందితు లను గుర్తించారు. రిసార్టులో రిసెప్షనిస్ట్‌గా పని చేసే రోషన్‌తోపాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరంతా అంజునా ప్రాంతానికి చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ఈ కేసు లో నిందితుల పట్ల పోలీసులు మెతకగా వ్యవ హరిస్తున్నారని బాధితులు ఆరోపించారు. దాంతో, దర్యాప్తు అధికారిపై ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించారు.

# పార్లమెంటును కుదిపేసిన 'అదానీ'రగడ

**న్యూఢిల్లీ, మార్చి 13:** హిండెన్‌బర్గ్ ఆదానీ వ్యవహారంపై పార్లమెంటు ఎలాంటి కమిటీనీ నియమించలేదని స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఈ వ్యవహారాలపై దర్యాప్తు చేస్తోందని లోక్‌సభలో మంత్రి ప్రహ్లాద్‌జోషి వివరించడంతో విపక్షాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో రెండోవిడత సమావేశాలు తొలిరోజే విపక్ష సభ్యుల గందం గోళంతో సభలువాయిదాపడ్డాయి. ఆదాని వ్యవహారంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని విపక్షాలు మొత్తం పట్టుబట్టాయి. అయితే దీనిపై ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్‌చౌదరి మాట్లాడుతూ ఇండోనేసియా బొగ్గును ఆదాని దిగుమతి చేసుకోవడంపై ప్రత్యేక దర్యాప్తు జరుగుతోందని వివరించారు. ఆదాని అంశంపై విపక్ష సభ్యులు అనేకమంది పలు ప్రశ్నలను ప్రభుత్వానికి సంధించారు.వీటిపై మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆదానిగ్రూప్, హిండెన్‌బర్గ్ ఆరోపణలపై విచారణ ఏదైనా నిర్వహించారా అన్నదానికి మంత్రి నో అని సమాధానం ఇచ్చారు. జనవరి 24వ తేదీ నివే దికలో అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్బర్గ్ రీసెర్చి ఆదాని గ్రూప్ స్టాక్ అవకత వకలకు పాల్పడిందని, అకౌంటింగ్ మోసాలు చేసిందని ఆరోపించారు. డొల్లకంపెనీల సాయంతో స్టాక్‌ధరలను ఒక్కసారిగా పెంచి చూపించిం దన్నారు. అయితే హిండెన్‌బర్గ్ ఆరోపణలను ఆదాని ఖండించింది.ఇవన్నీ నిరాధారమని, వ్యూహాత్మకంగా తమ గ్రూప్ కంపెనీలను దెబ్బతీసేందుకు జరుగుతున్న కుట్రగా అభివర్ణించింది. ఆదాని గ్రూప్‌లోని తొమ్మిది లిస్టెడ్ కంపెనీలు 60శాతం మార్కెట్ విలువలు నష్టపోయాయయని హిండెన్‌బర్గ్ నివేదికవచ్చిన వెంటనే ఇవన్నీ కూలబడ్డాయని చెప్పారు. అలాగే సెబీ సెక్యూరిటీ మార్కెట్ల నియంత్రణ సంస్థ అని అంతేకాకుండా ఇందుకు సంబంధించి స్థిరమైన లావాదేవీల నిర్వహణకు గాను ఇన్వెస్టర్ల సొమ్ముకు భద్రత కల్పించేందుకు సెబీ పర్యవేక్షణ చేస్తుందని మంత్రి చౌదరి వివరిం చారు. ఎలాంటి ఆరోపణలు ఉల్లంఘనలు వెల్లువెత్తినా సెబీ ఏసంస్థపైన అయినా దర్యాప్తుచేస్తుందని అన్నారు. అందువల్ల ఆదాని గ్రూప్ కంపెనీలపై వచ్చిన మార్కెట్‌ల ఆరోపణలపై దర్యాప్తుజరుగుతున్నదని చెప్పారు. అంతకుమించి మంత్రి వివరాలు ఇవ్వకపోవడంతో విపక్షాలు మళ్లీ తీవ్ర నిరసన తెలిపాయి. ఇండోనేసియానుంచి ఆదానిగ్రూప్ బొగ్గు దిగు మతులకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం విచారణకు ఆదేశించింది. బాంబే హైకోర్టు ఆదాని గ్రూప్‌కు ఇచ్చిన ఊరట ఉత్తర్వులపై స్టేవిధించింది. బాంబే హైకోర్టు వివిధ దేశాలకు పంపించిన ఎల్‌ఆర్‌లనుంచి ఊరట నిచ్చింది. వీటన్నింటినీ సుప్రీం నిలిపివేసి డిఆర్‌ఐ విచారణకు ఆదేశించింది. ఇక హిండెన్‌బర్గ్ ఆరోపణలపై చౌదరి మాట్లాడుతూ సెబీ ఇప్పటికే సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చిందని, ఇప్పటికే ఆరోపణలపై విచారణ జరగు తోందని, మార్కెట్ కార్యకలాపాలపైనా దర్యాప్తుచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈనెల 2వ తేదీనే సెబీని దర్యాప్తుపూర్తి చేయాలని, రెండు నెలల్లోపు నివేదిక ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బిఎస్‌ఇ సెన్సెక్స్‌లో ఆదాని గ్రూప్‌సంస్థల మార్కెట్ విలువలు 60 శాతానికిపైగా నష్టపోయాయయని, బిఎస్‌ఇ సెన్సెక్స్‌లో ఈగ్రూప్ విలువ మొత్తం ఒకటిశాతంగా నిఫ్టీలో ఉందని అన్నారు. ఇక ప్రభుత్వరంగంలోని జీవితబీమాసంస్థ ఆదానిగ్రూప్‌నకు 6182.64 కోట్ల రూపాయలు ఆదానికి ఇచ్చిందని వివరించారు. ఐదు ప్రభుత్వరంగ బీమా సంస్థలు కూడా ఈ గ్రూప్‌నకు ఎలాంటి రుణం, నిధుల అందచేత లేదని వివరించాయన్నారు.

# ఆస్కార్ అవార్డులు పొందిన చిత్రాల జాబితా

**లాస్‌ఏంజెల్స్, మార్చి 13:** అంగరంగ వైభవంగా సాగిన ఆస్కార్ అవార్డుల వేడుకలో ఈసారి తెలుగు చలనచిత్రం ప్రపంచస్థాయిలో తన సత్తాను చాటింది. ఉదయం ఐదున్నర గంటల నుంచి లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీథియేటర్‌లో ప్రారంభం అయిన అవార్డుల పంపిణీ అత్యంత అట్టహాసరంగా జరిగింది. ఈ అవార్డుల్లో అత్యధికంగా ఎవ్రిథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్ చిత్రం ఏడు అవార్డులను సొంతంచేసుకుని 2023 షో టాపర్‌గా నిలిచింది. ఆర్‌ఆర్‌ఆర్ తో పాటు ది ఎలిఫెంట్ విస్పరర్స్ మనదేశానికి రెండు అవార్డులు తెచ్చిపెట్టాయి. 95వ అకా డమీ అవార్డులు అందుకున్న వ్యక్తులు చిత్రాల జాబితాను ఆస్కార్ నామినేషన్ ప్రకటించింది.

**ఉత్తమచిత్రంగా ఎవ్రిథింగ్ ఎవ్రీవేర్ ఎట్‌వన్స్,**

**ఉత్తమనటి:** మిచెల్‌యో (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్‌ఎట్‌వన్స్)

**ఉత్తమ నటుడు :** బ్రెండన్ ఫ్రేజర్(దివేల్)

**ఉత్తమ దర్శకుడుగా** డేనియల్ క్వాన్, డేనియల్ షినెర్ట్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్)

**ఉత్తమ ఒరిజినల్‌సాంగ్‌గా** నాటునాటు (ఆర్‌ఆర్‌ఆర్)

**ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్** నవాల్నీ

**ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే:** ఉమెన్ టాకింగ్

**ఉత్తమ ఒరిజినల్‌స్క్రీన్‌ప్లే :** ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్,

**ఉత్తమ కాస్ట్యూమ్స్ డిజైన్:** బ్లాక్‌పాంథర్ వకాండ ఫరెవర్

**ఉత్తమ అంతర్జాతీయ ఫీచర్‌ఫిలిమ్** ఆల్‌క్వైట్ ఇన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్

**ఉత్త సహాయనటుడుగా** కే హుయ్‌క్వాన్ (ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్')

**ఉత్తమ యానిమేటెడ్‌ఫీచర్:** గిల్లెర్మో డెల్ టోరోస్ పినోచియో



**ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్:** అవతార్ దివే ఆఫ్ వాటర్

**ఉత్తమ సినామాటోగ్రఫీ:** ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్

**ఉత్తమసహాయనటిగా :** జామీ లీకర్టిస్(ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్'

**ఉత్తమ ఫిలిం ఎడిటింగ్:** ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్‌వన్స్

**ఉత్తమస్కోరు:** ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్

**ఉత్తమసౌండ్:** టాప్‌గన్ మావెరిక్

**ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్:** ఆల్‌క్వైట్ ఆన్‌ది వెస్ట్రన్‌ఫ్రంట్

**ఉత్తమ మేకప్:** హెయిర్ స్టైలింగ్: దివేల్

**ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్‌సబ్జెక్ట్:** ది ఎలిఫెంట్ విస్పరర్స్

**ఉత్తమ షార్ట్‌ఫిలిం యానిమేటెడ్:** దిబాయ్ ది మోల్ దిఫాక్స్ అండ్‌ది హార్స్

**ఉత్తమ షార్ట్‌ఫిల్మ్ లైవ్ యాక్షన్ :** యాన్ ఐరిష్ గుడ్‌బై చిత్రాలకు దక్కాయి.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు

### రికవరీలు పెరుగుతున్నా తగ్గని కొత్తకేసులు

### 68.16 కోట్ల మంది బాధితులు, 68.12 లక్షల మృతులు

**జెనీవా, మార్చి 13:**ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి .సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.16 కోట్లమందికికరోనాసోకి 68.12 లక్షలమందిచనిపోయారు. మరో 40,314 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.45 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.69 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.22 లక్షలమంది చనిపోయారు. మరో 6446 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.72 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.15 లక్షలమంది చనిపోయారు. మరో 7531 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.02 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో 21.47 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.38 లక్షలమంది చని పోయారు. మరో 15,549 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.80 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమంది చనిపోయారు. మరో 10,185 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,07,312 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,610 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,64,250 మందిపరిస్థితి మరింతగా విషమించిందని తెలుస్తోంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.40 కోట్ల మందికిపైగా బాధితులుంటే వారిలో 26,243 మంది చనిపోయారు. రిక వరీలు 1.38 కోట్ల మందికిపైగా రికవరీలుంటే వారిలో 1,39,648 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు ఆదేశాలు ప్రకటించాయి.

## సొంత పట్టణాన్ని నిర్మించనున్న ఎలాన్ మస్క్



**టెక్సాస్, మార్చి 13:** ప్రపంచ కుబేరుడు, అమెరికాకు చెందిన ఎలాన్ మస్క్ సొంతంగా ఓ పట్టణాన్ని నిర్మించేందుకు ప్రణాళికను రూపొందించారని వాల్‌స్ట్రీట్ జర్నల్ తెలిపింది. టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్‌కు సమీపంలో 3500 ఎకరాల భూమిని మస్క్‌కు సంబం ధించిన కంపెనీలు కొనుగోలు చేశాయి. 'స్నెయిల్ బ్రూక్' పేరుతో పట్టణాన్ని నిర్మించే పనుల్లో మస్క్ నిమగ్నమయ్యారని ఆ కథనం పేర్కొంది. మస్క్‌కు చెందిన కంపెనీలైన టెస్లా, బోరింగ్ కంపెనీ, స్పేస్ ఎక్స్‌లకు సంబంధించిన ఉత్పత్తి కేంద్రాలన్నీ ఆస్టిన్‌కు సమీపంలోనే ఉన్నాయి. 100కుపైగా ఇళ్లను కొత్త పట్టణంలో నిర్మించనున్నారు. వాటిని తమ సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు మార్కెట్ ధర కంటే తక్కువ రేట్‌కు అద్దెకు ఇచ్చే ప్రణాళికను మస్క్ రూపొందించినట్లు తెలుస్తోంది.ఆ పట్టణంలో స్విమ్మింగ్‌పూల్, జిమ్, క్రీడామై దానం లాంటి ఇతర ఏర్పాట్లు కూడా చేయనున్నారు. టెస్లా ప్రధాన కార్యాల యంతోపాటు తన వ్యక్తిగత నివాసాన్ని కాలిఫోర్నియానుంచి టెక్సాస్‌కు మారు స్తానని గతంలోనే మస్క్ ప్రకటించడం గమనార్హం. మస్క్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ను కొందరు ఊహాస్వర్గం(యుటోపియా)గా వర్ణిస్తున్నారు. 16వ శతాబ్దానికి చెందిన బ్రిటీష్ సామాజిక తాత్వికుడు థామస్ మోర్ తన యుటోపియా అనే గ్రంథంలో ఓ ఊహాస్వర్గం గురించి వర్ణించాడు.

## థాయ్‌లాండ్‌లో వాయుకాలుష్యంతో 2 లక్షలమంది ఆస్పత్రుల్లో చేరిక



**బ్యాంకాక్, మార్చి 13:** థాయ్‌లాండ్‌లో గాలి కాలుష్యం రోజురోజుకూ పెరుగుతోంది. వాయు కాలుష్యం వల్ల గతవారం 13 లక్షలమంది అస్వస్థకు గురి కాగా, వారిలో దాదాపు రెండు లక్షలమంది ఆస్పత్రుల్లో చేరారని థాయ్‌లాండ్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. వాహన కాలుష్యం, పరిశ్రమల నుంచి విడుదలయ్యే కర్బన ఉద్గారాలు, పంట వ్యర్థాలు తగులబెట్టడం వల్ల వెలువడే పొగ కారణంగా థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో గాలి నాణ్యత తీవ్రంగా పడిపోయింది. దాంతో, గర్భిణీ స్త్రీలు, పిల్లలు బయటకు రావొద్దని అక్కడి ఆరోగ్యశాఖ సూచించింది. 50 జిల్లాల్లో గాలి కాలుష్యం సురక్షితంకాని 2.5 పిఎం స్థాయికి పడిపోయింది. గాలిలో ఉండే అతి సూక్ష్మ ధూళి కణాలు మనిషి రక్తంలో చేరి శరీర అవయవాలను దెబ్బతీస్తాయి. ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో వాయు కాలుష్యం ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించిన ప్రామాణికాలను దాటిపోయింది. అందుకే తమ దేశ ప్రజలను ఇంటి నుంచే పని చేయాలని, ఒవేళ బయటకు వస్తే ఎన్ 95 మాస్కులు ధరించాలని సూచించామని థాయ్ ఆరోగ్యశాఖ పేర్కొంది. పిల్లలు గుమికూడే పాఠశాలలు, పార్కులులాంటి చోట్లో నో డస్ట్ రూమ్స్ పేరుతో ఎయిర్ ప్యూరిఫయర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. బ్యాంకాక్ తర్వాత చియాంగ్‌మై నగరంలో వాయు కాలుష్యం అధికంగా ఉన్నట్లు వెల్లడించింది.

## గతేడాది బ్రిటన్‌లోకి 683మంది భారతీయుల అక్రమ వలస

**లండన్, మార్చి 13:** గతేడాది 683మంది భారతీయులు తమ దేశంలోకి అక్ర మంగా ప్రవేశించారని బ్రిటన్ హోంశాఖ నివేదికలో పేర్కొన్నారు. యుకె లోకి అక్రమ వలసలు పేరుతో ఈ నివేదికను వెల్లడించారు. భారత్ నుంచి అక్రమ వలసలు అంతకుముందు రెండేళ్లతో పోలిస్తే ఈ సంఖ్య అత్యధికమని తెలిపారు. 2020లో 64మంది, 2021లో 67మంది భారతీయులు బ్రిటన్‌లోకి చొర బడ్డారని పేర్కొన్నారు. బ్రిటన్‌లోకి అక్రమంగా ప్రవేశించినవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, వారిని శరణార్థులుగా పరిగణించబోమని ఆ దేశప్రధాని రిషి సునాక్ ఇటీవల అక్కడి పార్లమెంట్‌లో స్పష్టంచేశారు. ఇంగ్లీష్ ఛానల్ ద్వారా చిన్నపడవల్లో బ్రిటన్‌లోకి భారతీయులు ప్రవేశిస్తున్నట్లుగా తెలుస్తోంది.

## చైనాను వణికిస్తున్న ఇన్‌ఫ్లూయెంజా

### కరోనా తరహా లాక్‌డౌన్‌లు



**బీజింగ్, మార్చి 13:** ఇన్ ఫ్లూయెంజా కేసులు రోజు రోజుకు విపరీతంగా పెరుగు తున్న కారణంగా చైనా హడ లెత్తిపోతోంది. దీంతో నివా రణ చర్యగా జియాన్ నగరం లో కరోనా లాక్‌డౌన్ తరహా ఆంక్షలు విధిస్తున్నారు అధికారులు. గత వారంతో పోలిస్తే పాజిటివిటీ రేటు 25.1 శాతం నుంచి 41.6 శాతానికి పెరిగినట్లు చైనా అంటువ్యాధుల నియంత్రణ కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు కొవిడ్ పాజిటివిటీరేటు 5.1శాతం నుంచి 3.8శాతానికి పడిపో యింది. ఇన్‌ఫ్లూయెంజా వ్యాప్తిని నియంత్రించేందుకు కరోనాకు తీసుకున్న చర్యలే తీసుకుంటామని అధికారులు తెలిపారు. స్కూళ్లు, వ్యాపార కార్యకలా పాలు మూసివేస్తున్నట్లు వెల్లడించారు. జియాన్ నగరంలో దాదాపు 1.3 కోట్ల మంది నివసిస్తున్నారు. అధికారుల లాక్‌డౌన్ నిర్ణయాన్ని వీరు వ్యతిరేకిస్తు న్నారు. లాక్‌డౌన్ విధించడం కంటే వ్యాక్సిన్ ఇవ్వడం ఉత్తమమని జియాంగ్ నగరవాసులు చెబుతున్నారు. వ్యాపార కార్యకలాపాలు నిలిపివేస్తే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.

## రైతుల ఆత్మహత్యలు: 'మహా'మంత్రి వ్యాఖ్యలపై

## ప్రతిపక్షాల మండిపాటు, క్షమాపణకు డిమాండ్



**ముంబయి, మార్చి 13:** రైతుల ఆత్మ హత్యలపై మహారాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అబ్దుల్ సత్తార్ చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. రైతులు ఆత్మహ త్యలు చేసుకోవడంలో కొత్తదనమేమీ లేదు, అలాంటి సంఘటనలు ఎన్నో యేళ్లుగా జరుగుతున్నవే అని సత్తార్ అన్నారు. ఆదివారం తన నియోజక వర్గమైన సిల్లాడ్ ప్రాంతంలో పంట నష్టాలను పరిశీలించేందుకు వెళ్లినసంద ర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రైతుల కోసం తమ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని, కేవలం ఒక్క రూపాయికే పంటల బీమా కల్పిస్తున్నదని సత్తార్ అన్నారు. సత్తార్ వ్యాఖ్యల్ని కాంగ్రెస్, ఎన్‌సిపి, శివసేన(ఉద్ధవ్ వర్గం) నేతలు ఖండించారు. రైతుల కష్టాలను అపహాస్యం చేసేలా మాట్లాడటం తగదని ఎన్‌సిపి నేత అజిత్ పవార్ అన్నారు. రైతులకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నానాపటోలే డిమాండ్ చేశారు. వివాదాస్పద వ్యాఖ్యలకు సత్తార్ కొత్తేమీ కాదని, గతంలోనూ ఆయన ఇలాంటి మతితప్పిన మాటలు మాట్లాడారని శివసేన(ఉద్ధవ్ వర్గం) నేత భాస్కర్ జాదవ్ అన్నారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందనేందుకు మంత్రి చేసిన వ్యాఖ్యలే నిదర్శనమని జాదవ్ అన్నారు. శివసేన చీలిపోయిన తర్వాత షిండే వర్గంలో చేరిన సత్తార్..గతేడాది నుంచి పలుమార్లు వివాదాల్లో చిక్కుకున్నారు. మహారాష్ట్రలో జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫలితాల విషయంలో మోసం జరిగినట్లు తేలడం, అందులో తన ఇద్దరు కుమార్తెలు డిబార్ కాగా, సత్తార్ స్పందించిన తీరు వివాదాస్పదమైంది. ఉద్ధవ్ థాకరే కుమారుడు ఆదిత్యథాకరేను చోటాపప్పు అంటూ కామెంట్ చేయడంపైనా ఉద్ధవ్ వర్గం కార్యకర్తల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది.

# ఇంటర్ పరీక్షలకు 1,473 కేంద్రాలు

● ప్రశాంతంగా నిర్వహించేలా ఏర్పాటు ● విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా అవగాహన కల్పించాలి ● వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి ● హాజరుకానున్న 9,47,699 మంది విద్యార్థులు ● జిల్లా కలెక్టర్లు, డిఐఇఒలతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేపటి(బుధవారం) నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ మంత్రి పి సబితాఇంద్రారెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఒత్తిడికి, భయాందోళనలకు గురికాకుండా విజయవంతంగా పరీక్షలు రాయాలని మంత్రి విద్యార్థులకు సూచించారు. ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. 15న మొదటి సంవత్సరం విద్యార్థులకు.. 16న ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారులతో మంత్రి సబితాఇంద్రారెడ్డి సోమవారం విడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్, ఇంటర్ బోర్డు సిఒఇ జయప్రదబాయి, జెవిస్ ఎగ్జామ్స్ వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పరీక్షల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లను చేయా లన్నారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఒత్తిడి, ఆందోళనకు లోనుకాకుండా చూడా ల్సిన బాధ్యత యాజమాన్యాలతోపాటు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ఉందన్నారు. పరీక్షలపై విద్యార్థులకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తిచేసి వారిలో మనోధైర్యాన్ని నింపాలని మంత్రి సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు మంత్రి స్పష్టం చేశారు. స్టేట్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఇందుకోసం ఫోన్ నంబర్ 040-24601010, 040-24655027ను ఏర్పాటు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 1,473 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పరీక్షలకు 9,47,699 మంది హాజరుకానున్నారని, పరీక్షలను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్నామని.. అయితే ఉదయం 8.45 గంటలలోపుగా పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు వెళ్లాలని మంత్రి సూచించారు. లక్షలాది మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్న నేపథ్యంలో సజావుగా జరిగేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో హైపవర్ కమిటీలను కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేశామని, పరీక్షల నిర్వహణా బాధ్యత ఈ కమిటీలదేనని మంత్రి స్పష్టం చేశారు. జిల్లాల్లో అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పొరపాట్లు జరగ కుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రంలోనూ ఒఆర్ఎస్‌తోపాటు విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రంలో నిఘా కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా బస్సులను నడిపేలా ఆర్‌టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తక్షణమే పరిష్కరించేందుకు ప్రతి జిల్లాకు ప్రత్యేక అధికారు లను నియమిస్తున్నామని మంత్రి తెలిపారు. హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం విద్యార్థులకు కల్పించామని.. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకు కౌన్సెలర్ల ద్వారా వారికి మోటివేషన్ ఇప్పించి పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయించాలని అధికారులను మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు.

**ఇంటర్ పరీక్షల వివరాలు..**

రాష్ట్రంలో ఇంటర్ వార్షిక పరీక్షల కోసం 1,473 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో 614 ప్రభుత్వ జూనియర్ కాలేజీలుండగా.. 859 ప్రైవేటు కాలేజీలున్నాయి. 1,473 మంది సీఎస్, డీవోలను నియమించారు. 26,333 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. 75 మంది ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను, 200మంది సిట్టింగ్ స్క్వాడ్స్‌ను నియమించారు. పరీక్షలకు 9,47,699 మంది హాజరవుతుండగా.. వారిలో 4,82,677మంది మొదటి సంవత్సరం విద్యార్థులు.. 4,65,022 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులున్నారు.

## ఆస్కార్ విజేతలకు వామపక్ష నేతల అభినందనలు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ఆస్కార్ అవార్డును సొంతం చేసుకున్న ఆర్ఆర్ఆర్ చిత్ర బృందానికి సీపీఐ, సీపీఐఎం నేతలు అభినందనలు తెలిపారు. మన దేశానికి చెందిన ఆర్ఆర్ఆర్ చిత్రంలోని ఒరిజినల్ పాట కేటగిరిలో నాటు నాటు పాటకు, ది ఎలిఫెంట్ విష్పరర్స్ చిత్రానికి ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్‌ఫిల్మ్ విభాగాల్లో ఆస్కార్ పురస్కారాలు లభించడంపట్ల చిత్ర బృందానికి సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అభినందనలు తెలిపారు. 2009 తరువాత రెండు అవార్డులు గెలుచుకోవడం, అందునా తెలుగు సినిమాకు మొదటిసారి ఆస్కార్ రావడం హర్షణీయమన్నారు.

**సిపిఐ నారాయణన అభినందనలు..**

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఆస్కార్ అవార్డులు రావడం పట్ల సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ సంతోషం వ్యక్తం చేశారు. కళ.. కళ కోసం కాదని.. ప్రజల కోసమన్నారు. ద ఎలిఫెంట్ విష్పరర్స్‌కు ఆర్ఆర్ఆర్‌కు ఆస్కార్ అవార్డులు రావడం మనకు గర్వకారణమని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. రాజమౌళి, కీరవాణి, చంద్రబోస్ సహా ఆర్ఆర్ఆర్ టీం సభ్యులకు అభినందనలు తెలిపారు. రాంచరణ్, ఎన్‌టీఆర్ పోట్లగిత్తల్లా తమ విశ్వరూపానిన ప్రదర్శించారని నారాయణ గుర్తు చేశారు. కేంద్రం హోం మంత్రి ఆఫీసు నుంచి పార్లమెంటు సభ్యులకు వార్నింగ్ ఇస్తున్నారని నారాయణ మండిపడ్డారు. పార్లమెంట్ ఆవరణలో ఎంపీలకు నిరసన తెలిపే హక్కు లేదా? అని ప్రశ్నించారు. ఎంపీలకు ఇచ్చిన వార్నింగ్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్దఎత్తున పోరాటం చేస్తామని నారాయణ హెచ్చరించారు.

## ఉర్దూ అకాడమీలో షార్ట్ సర్క్యూట్

### విలువైన డాక్యుమెంట్లు దగ్ధం

**హైదరాబాద్ (గోషామహల్), మార్చి 13, ప్రభాతవార్త:** నాంపల్లిలోని హజ్‌హౌస్ భవనంలోని నాలుగ అంతస్తు ఉర్దూ అకాడమీలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన సోమవారం సాయంత్రం ఆరున్నర గంటలకు అబిడ్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ నరేష్ కథనం ప్రకారం....హౌజ్‌భవనంలో నాలుగవ అంతస్తులో ఉర్దూ అకాడమీ కొనసాగతుంది. రోజు మాదిరిగానే ఉర్దూ అకాడమీలో విధులను నిర్వహిస్తున్న ఉదో్యగులు కూడా వెళ్లి పోతున్నారు. ఉర్దూఅకాడమీ నుంచి మంటలు వ్యాపిస్తున్నాయి. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది కొందరు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కూడా అగ్నిమాపకదళానికి సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకున్న రెండు ఫైరింజన్ల ద్వారా మంటలను ఆర్పివేసి అదుపులోకి తీసుకువచ్చారు. షార్ట్ సర్క్యూట్ ద్వారా మంటలంటుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఉర్దూ అకాడమీలోని డాక్యుమెంట్లు, పుస్తకాలు మంటలంటుకుని కాలిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ బి.ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఎస్ఐ నరేష్ దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రొపికోనజోల్ పురుగుమందు బ్యాన్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** మెస్సర్స్ రైమ్ ఆర్గానిక్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్‌కు చెందిన ప్రొపికోనజోల్ పురుగు మందుపై తెలంగాణ వ్యవసాయ శాఖ బ్యాన్ విధించింది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో వీటి వివరాలను తెలిపింది. బ్యాచ్ నెంబరు ఆర్‌బి-2201కు చెందిన ప్రొపికోనజోల్ పురుగు మందు ప్యాకింగ్, లేబ్లింగ్, లీఫ్‌లెట్ పరీక్షలో రూల్ 5 (సి), ఇన్సెక్టిసైడ్ రూల్స్, 1971 ప్రకారం సెంట్రల్ ఇన్సెక్టిసైట్ ప్రయోగశాల నందు పరీక్షించగా, అది నాసిరకంగా తేలిందని తెలిపింది. అందువల్ల ఈ బ్యాచ్ నెంబరు కలిగిన మెస్సరస్ రైమ్ ఆర్గానిక్స్ అండ్ కెమికల్స్‌కు చెందిన ప్రొపికోనజోల్ క్రిమి సంహారిక పురుగు మందును నిలిపివేయడమైనదని స్పష్టం చేసింది. కావున రైతులు ఈ విషయాన్ని గమనించాలని సూచించింది.

## వ్యవసాయ మార్కెట్‌ల్లో రూ.5 భోజనం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణలోని వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో 5 రూపాయల భోజన సౌకర్యం కల్పించాలని సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించిన విధి విధానాలను త్వరలో ఖరారు చేయనుంది. తెలంగాణలో 192 ప్రధానమైన వ్యవసాయ మార్కెట్ యార్డులు, 87 ఉపయార్డులు ఉన్నాయి. వీటిలో వ్యవసాయ పంటల మార్కెటింగ్ సీజన్ సమయంలో ప్రతీ రోజూ దాదాపు 10 వేల మంది వస్తుంటారు. తమ పంటలు అమ్ముకునేందుకు రైతులు, వాటిని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు వ్యవసాయ మార్కెట్ యార్డులకు వస్తుంటారు. అయితే ఈ యార్డుల్లో ఎక్కడా భోజన సౌకర్యాలు లేవు. ఈ నేపథ్యంలో రాయితీపై 5 రూపాయలకే భోజన సౌకర్యం కల్పించాలని మార్కెటింగ్ శాఖ ప్రతిపాదించింది.

## 17 నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలపై వేటు

### లైసెన్సులు రద్దు చేసిన రిజర్వ్ బ్యాంక్

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** దేశంలోని 17 నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సి)కు చెందిన సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తూ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయం తీసుకుంది. రిజిస్ట్రేషన్లు రద్దు చేసిన 17 నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల్లో ధన్‌బాద్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్, సూర్య వాణిజ్య అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్, జైనెక్స్ ఇండియా లిమిటెడ్, జయమ్ వ్యాపార ప్రైవేట్ లిమిటెడ్, జేఎమ్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రధాన కంపెనీలు సైతం ఉన్నాయి.

ఆర్‌బిఐ చట్టం 1934లోని సెక్షన్ 45 ఐఏ (6) ద్వారా సంక్రమించిన అధికారాల మేరకు ఈ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల రిజిస్ట్రేషన్లను రద్దు చేసినట్లు స్పష్టం చేసింది. ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పలు కోపరేటివ్ బ్యాంకులపై ఆంక్షలు, అపరాధరుసుం విధించింది. ఇప్పుడు నాన్ బ్యాంకింగ్ సంస్థల అక్రమాలపై కొరడా ఝుళిపిస్తోంది. గత ఏడాది డిసెంబరు 13న మూడు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు తమ సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్లను రిజర్వ్ బ్యాంక్‌కు సరెండర్ చేశాయి. ఇప్పుడు మరో 17 కంపెనీల లైసెన్సులు రద్దు చేయడంతో అవి కూడా తమ రిజిస్ట్రేషన్లను సరెండర్ చేయాల్సి ఉంటుంది.

## బిఆర్ఎస్ కార్యక్రమాల సమన్వయంపై మంత్రి కెటిఆర్ దృష్టి

● జిల్లాల వారీగా ప్రత్యేకంగా పార్టీ ఇన్‌చార్జీల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 13:** భారత రాష్ట్ర సమితి విస్తృతంగా చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. పార్టీ శ్రేణులు అందరినీ ఏకం చేసేలా విస్తృతంగా చేపట్టనున్న ఆత్మీయ సమ్మేళనాలు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు, నియోజకవర్గ ప్రతినిధుల సభ, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం కార్యక్రమాలను రానున్న మూడు, నాలుగు నెలల పాటు పార్టీ విస్తృతంగా చేపట్టేందుకు నిర్ణయించింది.

ఈ మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ ఒకరోజు ముందు పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ప్రత్యేకంగా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలను అమలు చేసేందుకు ప్రత్యేకంగా పార్టీ తరఫున ఏర్పాటు చేసిన ఈ బృందం, జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యేలతో ఆయా కార్యక్రమాల అమలును సమన్వయం చేస్తుందని తెలిపారు. ఈ మేరకు పార్టీ నియమించిన నాయకులు తమకు బాధ్యతలు తప్పజెప్పిన జిల్లాల మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో వెంటనే సమావేశమై పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన కలిసి సమన్వయం చేసుకోవాలని సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో కెటిఆర్ విజ్ఞప్తి చేశారు.

పార్టీ కార్యక్రమాల సమన్వయం కోసం జిల్లాల ఇన్‌చార్జీల నియామక వివరాలు ఇలా ఉన్నాయి: వనపర్తి, జోగులాంబ గద్వాల-తక్కళ్ళపల్లి రవీందర్‌రావు(ఎమ్మెల్సీ), మేడ్చల్-పల్లా రాజేశ్వర్‌రెడ్డి(ఎమ్మెల్సీ), కరీంనగర్, రాజన్న సిరిసిల్ల-బస్వరాజు సారయ్య(ఎమ్మెల్సీ), నల్లగొండ-కడియం శ్రీహరి (ఎమ్మెల్సీ), వికారాబాద్-పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి(ఎమ్మెల్సీ), రంగారెడ్డి-ఎల్.రమణ(ఎమ్మెల్సీ), భద్రాద్రి కొత్తగూడెం-భానుప్రసాద్(ఎమ్మెల్సీ), సంగారెడ్డి-వెంకట్‌రామ్‌రెడ్డి(ఎమ్మెల్సీ), మెదక్-ఎగ్గె మల్లేశం(ఎమ్మెల్సీ), మహబూబ్‌నగర్, నారాయణపేట-కసిరెడ్డి నారాయణరెడ్డి(ఎమ్మెల్సీ), యాదాద్రి భువనగిరి-డాక్టర్ యాదవరెడ్డి(ఎమ్మెల్సీ), నాగర్‌కర్నూల్-పట్నం మహేందర్‌రెడ్డి(ఎమ్మెల్సీ), భూపాలపల్లి, ములుగు-అరికెల నర్సారెడ్డి(మాజీ ఎమ్మెల్సీ), సిద్దిపేట-బోడకుంట్ల వెంకటేశ్వర్లు(జనరల్ సెక్రటరీ), హనుమకొండ, వరంగల్-ఎంఎస్ ప్రభాకర్(ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్), నిర్మల్, ఆదిలాబాద్-వి.గంగాధర్‌గౌడ్(ఎమ్మెల్సీ), మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్-నారదాసు లక్ష్మణ్(మాజీ ఎమ్మెల్సీ), జనగామ-కోటిరెడ్డి(ఎమ్మెల్సీ), మహబూబాబాద్-పురాణం సతీష్(మాజీ ఎమ్మెల్సీ), కామారెడ్డి-దండే విఠల్ (ఎమ్మెల్సీ), నిజామాబాద్-బండ ప్రకాశ్(ఎమ్మెల్సీ), జగిత్యాల-కోలేటి దామోదర్(పార్టీ సెక్రటరీ), పెద్దపల్లి -ఎర్రోళ్ల శ్రీనివాస్(కార్పొరేషన్ చైర్మన్), హైదరాబాద్-డా.దాసోజు శ్రావణ్(సీనియర్ నాయకులు), ఖమ్మం-శేరి సుభాష్‌రెడ్డి(ఎమ్మెల్సీ), సూర్యాపేట-మెట్టు శ్రీనివాస్(కార్పొరేషన్ చైర్మన్) నియమితులయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య తదితరులు

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 28, 29 తేదీల్లో ఢిల్లీలో మహాధర్నా

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 28, 29 తేదీల్లో చలోఢిల్లీ చేపట్టి జంతర్‌మంతర్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం బంజారాహిల్స్‌లోని సంఘం జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్, ఎస్సీ వర్గీకరణ అవసరం లేదని తేల్చి చెప్పినా వివిధ రాజకీయ పార్టీలు తమ ఓటుబ్యాంకు స్వార్థ రాజకీయాల కోసం దళితుల మధ్య చిచ్చు రేపుతున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణకు వత్తాసుపలికే రాజకీయ పార్టీలకు మాలలు ఓటుతోనే తగినబుద్ధి చెబుతారని హెచ్చరించారు. హలో మాల -చలో ఢిల్లీ అనే రీతిలో మాలల ఆత్మగౌరవం కోసం లక్షలాదిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు జంగా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మన్నె శ్రీధర్‌రావు, బంగి ఆనందరావు, గ్రేటర్ అధ్యక్షుడు బైండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలి

### కార్మికుల ఆత్మహత్యలను నివారించాలి

### ప్రభుత్వానికి రాష్ట్ర గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికుల బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బకాయిలు చెల్లించి కార్మికుల ఆత్మహత్యలను నివారించేలా చర్యలు తీసుకోవాలని యూనియన్ గౌరవాధ్యక్షులు పాలడగు భాస్కర్, రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత 4 నుంచి 7 నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకుండా బకాయిలు పెట్టారని అన్నారు. బకాయి వేతనాల కోసం అనేక ఆందోళనలు చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో కార్మికులు భిక్షాటన చేసి జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ నెల 12న కామారెడ్డి జిల్లా బీబీపేట పంచాయతీ కార్యాలయంలో కార్మికుడు కొంగరి బాబు ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. బకాయి వేతనాల చెల్లింపు కోసం సీఐటీయూ అధ్వర్యంలో 17 రోజులపాటు 350 కిలోమీటర్ల పాదయాత్ర కూడా నిర్వహించినట్టు తెలిపారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా బకాయిగా ఉన్నా వేతనాలను చెల్లించాలని, ఆత్మహత్యలను నివారించాలన్నారు.

అలాగే ఆత్మహత్య చేసుకున్న కొంగరి బాబు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ చదరంగంలో గ్రామ పంచాయతీ సిబ్బంది సమిధలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థకు విడుదల చేయాల్సిన కేంద్ర ఫైనాన్స్ నిధులను విడుదల చేయకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలతోపాటు.. ఈజీఎస్ స్కీంలో పనిచేసే కూలీలకు సైతం బిల్లులు చెల్లించలేకపోతు న్నారని విమర్శించారు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి నెల గ్రామపంచాయతీలకు చెల్లించాల్సిన స్టేట్ ఫైనాన్స్ నిధులను సైతం చెల్లించకపోగా.. ట్రెజరీలు చెల్లింపులపై ఫ్రీజింగ్ విధించడంతో వేతన బకాయిల సమస్య తీవ్రతరం అయిందన్నారు. రాజకీయ పార్టీల క్రీడలో గ్రామపంచాయతీ కార్మికులను బలి చేయొద్దని భాస్కర్ డిమాండ్ చేశారు.

## సిపిఐ, సిపిఎం ఐక్య ఉద్యమాలు

### ఏప్రిల్ 9న వామపక్షాల విస్తృతస్థాయి సమావేశం

### పాల్గొననున్న జాతీయ ప్రధాన కార్యదర్శులు

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని ఎదగకుండా చేయడం కోసం.. అలాగే ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఐక్యంగా ముందుకు సాగాలని సీపీఐ, సీపీఎం నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో సీపీఐ, సీపీఎం రాష్ట్ర నాయకుల సంయుక్త సమావేశం ఆదివారం సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబి భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ తరపున రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతా రాములు, జూలకంటి రంగారెడ్డి, జాన్ వెస్లీ, పోతినేని సుదర్శన్‌తో పాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు. దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు, బాధ్యతల గురించి సమావేశంలో చర్చించినట్టు నాయకులు తెలిపారు. రాబోయే కాలంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు మరింత ధృడంగా ఐక్యంగా వ్యవహరించాలని సమావేశం నిర్ణయించినట్టు చెప్పారు. మార్చి నెలలో సీపీఎం, ఏప్రిల్, మే నెలల్లో సీపీఐ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ప్రచారోద్యమాలను జయప్రదం చేయాలని.. కేంద్ర పార్టీలు విడిగా పిలుపునిచ్చినప్పటికీ పరస్పరం సంఘీభావాలు, సహకారంతో రాష్ట్రంలో ఈ ఉద్యమం ద్వారా ప్రజల్లోకి చొచ్చుకుపోవాలని సమావేశం నిర్ణయించినట్టు నాయకులు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ వ్యతిరేక శక్తుల ఐక్యతకు కృషి చేస్తూ పొత్తులు, ఎత్తులలో ఉభయ కమ్యూనిస్టులు ఐక్యం గా వ్యవహ రించాలని సమా వేశంలో నిర్ణయించారు. ఉభయ పార్టీల శ్రేణులందరిలో ఉమ్మడి రాజకీయ అవగాహన, ఐక్య కార్యాచరణ స్ఫూర్తిని నింపేవిధంగా ఏప్రిల్ 9న హైదరాబాద్‌లో సీపీఎం, సీపీఐ పార్టీల మండల, జిల్లా, రాష్ట్రస్థాయి నాయకుల ఉమ్మడి సమావేశం నిర్వహించాలని.. ఈ సమావేశానికి పార్టీ అఖిలభారత కార్యదర్శులు సీతారాం ఏచూరి, రాజాలతోపాటు కేంద్ర నాయకులు కె నారాయణ, బీవీ రాఘవులు పాల్గొంటారని పార్టీల నాయకులు తెలిపారు.

## క్రీడాభివృద్ధి కార్యక్రమాలపై సాట్స్ సమీక్షా సమావేశం

### హాజరైన చైర్మన్ ఆంజనేయగౌడ్, సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్) చేపడుతున్న వివిధ కార్యకలపాలపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎల్బీ స్టేడియంలోని అథారిటీ కాన్ఫరెన్స్ హాల్‌లో చైర్మన్ ఆంజనేయగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి క్రీడా శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడా ప్రాధికార సంస్థ పరిధిలో ఉన్న స్టేడియాలు వాటి నిర్వహణ, జిల్లా యువజన అభివృద్ధి, క్రీడా సంక్షేమ అధికారుల పనితీరు, జిల్లాల్లో చేపట్టాల్సిన క్రీడాభివృద్ధి కార్యక్రమాలు, స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీలలో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలు గురించి ఈ సమీక్షా సమావేశం చర్చించారు. అలాగే వచ్చే వేసవికాలంలో నిర్వహించాల్సిన క్రీడాశిక్షణ శిబిరాలు, క్రీడా శిక్షకులు, క్రీడాకారులకు కావాల్సిన వివిధ సదుపాయాల ఏర్పాట్లపై చర్చించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు సుజాత, ధనలక్ష్మి, అనురాధ, చంద్రారెడ్డి, స్టేడియం అడ్మినిస్టేటర్లు జి.రవీందర్, సుధాకర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, గోకుల్, రవి, సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ఆంజనేయగౌడ్, సుందీప్‌సుల్తానియా తదితరులు

## బిసి గురుకులాల్లో 6, 7,8 తరగతులు ఇంటర్, డిగ్రీల్లో సీట్లు ఖాళీ

### ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల అహ్వానం

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** తెలంగాణలోని వెనుకబడిన తరగతుల గురుకులాల్లో 6, 7, 8, ఇంటర్, డిగ్రీలో సీట్లు ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీకి ప్రవేశ పరీక్ష నిమిత్తం దరఖాస్తులను అహ్వానిస్తోంది. 6, 7, 8 తరగతుల్లో ప్రవేశానికి గాను దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 20 చివరి తేదీ కాగా, దీనికి సంబంధించిన ప్రవేశ పరీక్ష మే 10వ తేదీన నిర్వహించనున్నారు. అలాగే ఇంటర్, డిగ్రీలకు ఏప్రిల్ 16 గడువు తేదీ కాగా, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29న నిర్వహించాలని నిర్ణయించింది. అగస్టు 31 నాటికి అన్ని తరగతుల్లోనూ ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేయనుంది.

## నేడు టిఎస్ సెట్ పరీక్ష

### సభ్య కార్యదర్శి మురళీ కృష్ణ

**హైదరాబాద్, మార్చి 13, ప్రభాతవార్త:** నేడు(మంగళవారం) రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్టేట్- స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్-సెట్)-2023 పరీక్ష జరగనుంది. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నట్టు సెట్-2023 సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ మురళీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఉదయం 29 కేంద్రాల్లో 8185 మందికి.. మధ్యాహ్నం 30 కేంద్రాల్లో 8548 మందికి పరీక్షను నిర్వహించనున్నారు. రేపు(బుధవారం) ఉదయం 29 కేంద్రాల్లో 8458 మందికి.. మధ్యాహ్నం 29 కేంద్రాల్లో 8030 మందికి పరీక్షను నిర్వహించనున్నారు. తరువాత ఈ నెల 17న ఉదయం 26 కేంద్రాల్లో 8449 మందికి.. మధ్యాహ్నం 27 కేంద్రాల్లో 8588 మందికి పరీక్షను నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌ను 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్‌ను 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు.




## ఆర్సీబీ ఖాతాలో ఐదో ఓటమి

### ఆరువికెట్ల తేడాతో ఢిల్లీకేపిటల్స్ గెలుపు

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జొనాస్సెన్

**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌లో సోమవారం జరిగిన ఆర్సీబీ, ఢిల్లీకేపిటల్స్ జట్లమధ్య జరిగిన పోరులో మరోసారి ఆర్సీబీ ఓటమి పాలయింది. వరుసగా ఐదో మ్యాచ్‌లో కూడా ఓటమి చెందడాన్ని చూస్తే ఆర్సీబీ జట్టులో నిరాశ నిస్పృహలు పెరిగినట్లు స్పష్టం అవుతోంది. ఆరువికెట్ల తేడాతో ఢిల్లీకేపిటల్స్ విజయం సాధించింది. 151 పరుగుల లక్ష్యంతోబరిలోకి దిగిన ఢిల్లీ చివరి బంతికి విజయం సాధించింది. అలైస్ క్యాప్సీ 38 పుగులు, కాప్ 32 పరుగులు,జెమీమారోడ్రిగ్స్ 32 పరుగులు, జెస్ జొనాసెన్ 25పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టుకు విజయం సాధించిపెట్టారు. ఆర్సీబీ బౌలర్లలో ఆశా శోభనా రెండు వికెట్లు తీయగా ప్రీతిబోస్, మేఘన్‌స్కాట్ చెరొక వికెట్‌తీసారు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ వుమన్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 151 పరుగులుచేసింది. ఎలిస్‌ఫెర్రీ 678 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచింది. రిచాఘోష్ 37 పరుగులుచేసింది. ఢిల్లీ బౌలరక్లలో శిఖాపాండే మూడు వికెట్లు తీస్తే తారానొరిస్ ఒక వికెట్ తీసింది. టాస్‌గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఢిల్లీ కేపిటల్స్ ఆర్సీబీ బ్యాటర్లను ఎక్కడికక్కడ కట్టడిచేయగలిగింది. ఆర్సీబీ ఇపుడు పాయింట్లపట్టికలో చివరిస్థానంలో ఉంది. ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడు గెలిచి ఒక్క ఓటమితో ఆరు పాయింట్లతోఢిల్లీ కేపిటల్స్ రెండో స్థానంలో ఉంది. కాగా మ్యాచ్‌లోప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జెస్ జోనాస్సెన్‌ను ఎంపికచేసారు.

## ఎపి గవర్నర్‌తో పవన్ భేటీ

### తమ పార్టీ విధానాలను గవర్నర్‌కు వివరించిన జనసేన అధినేత



**విజయవాడ, మార్చి 13, ప్రభాతవార్త:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జనసేన పార్టీ కార్యాలయం నుంచి బయలు దేరిన పవన్ కల్యాణ్ రాజ్‌భవన్‌కు చేరుకున్నారు.

ముందుగా గవర్నర్‌ను కలుసుకునేందుకు అనుమతి తీసుకున్న పవన్‌కు రాజ్‌భవన్‌లో సిబ్బంది సాదర స్వాగతం పలికారు. పవన్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో కొద్ది సేపు భేటీ అయ్యారు. రాష్ట్ర గవర్నర్‌గా ఆయన దేశ అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తిగా పనిచేసిన అనంతరం రావడం ఆనందదాయకమని పవన్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను అభినందించారు.

తమ పార్టీ నేపథ్యం, ఆలోచనా విధానాలు తదితరంశాలను పవన్ ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు. వర్తమాన రాజకీయాలు, రాష్ట్ర పరిస్థితులు, తాజా పరిణామాలపై పవన్ గవర్నర్‌తో చర్చించారు. పవన్‌తో కలిసి జనసేన పార్టీ రాజకీయ వ్యవహా రాల ఇన్‌చార్జి గవర్నర్‌ను కలుసుకున్నారు. గవర్నర్‌ను కలిసిన అనం తరం పవన్ తిరిగి తన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన అక్కడ పార్టీ ముఖ్యనేత లు, కార్యకర్తలతో పలుఅంశాలపై మాట్లాడారు.

**నేడు మచిలీపట్టణంలో జనసేన పార్టీ 10వ ఆవిర్భావసభ**

జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఈ నెల 14న మచిలీ పట్టణంలో జరుగుతుంది. ఈ సభకు విజయవాడ నుంచి పవన్‌కల్యాణ్ తన రాజకీయ ప్రచార యాత్ర కోసం సిద్ధం చేసుకున్న వారాహి వాహనంపై తొలిసారిగా బందరు చేరుకుంటారు. ఇందుకోసం జెఎస్పీ రూపొందించిన రూట్‌మ్యాప్‌కు పోలీసులు కొద్దిపాటి మార్పులతో అనుమతి నిచ్చారు. ఇక మచిలీ పట్టణంలో జనసేన ఆవిర్భావసభకు అనుమతి ఉందని, సభకు ర్యాలీలుగా, ఇతరత్రా హంగామాలు చేసేందుకుఅనుమతి లేదని కృష్ణాజిల్లా ఎస్పీ జోసెఫ్ ప్రకటించారు.

దీనిపై జెఎస్పీ కార్యకర్తలు అభ్యంతరాలు వ్యక్తం చేసారు. పార్టీ నాయకులు ఎస్పీతో మాట్లాడి కొన్ని ఆంక్షల నుంచి కొన్ని సడలింపులు పొందినట్లు సమాచారం! ఆవిర్భావ సభ కోసం నాలుగు రోజులుగా విజయవాడలోనే పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్రీకరించి పవన్ పలు సన్నాహక కార్యక్రమాలు చేపట్టారు. బీసీలు, కాపుల సదస్సులు నిర్వహించారు.

మచిలీపట్టణంలో నిర్వహించే ఆవిర్భావ సభలో పవన్ పార్టీ స్టాండ్, ఎన్నికల సందర్భంగా అనుసరించనున్న వ్యూహాన్ని ప్రకటించనున్నారు.

## స్వలింగ వివాహాల చట్టబద్ధతపై విచారణను

### రాజ్యాంగ ధర్మాసనానికి సిఫారసు చేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, మార్చి 13:** స్వలింగవివాహాలకు చట్టబద్ధత కల్పించాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు.. ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫారసు చేసింది. ఈ పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పార్దీవాలాతో కూడిన ధర్మాసనం..ఇది చాలా ముఖ్యమైన అంశంగా పేర్కొంది. ఓవైపు పౌరుల ప్రాథమిక హక్కుయైన హుందాగా జీవించే హక్కు, ప్రత్యేక వివాహ చట్టంలాంటివి ఈ అంశంతో ముడిపడి ఉన్నందున విస్తృత ధర్మాసనం ద్వారా తీర్పు చెప్పాల్సి ఉంటుందని త్రిసభ్య ధర్మాసనం అభిప్రాయపడింది. దీనిపై తదుపరి విచారణ ఏప్రిల్ 18న జరుగుతుందని తెలిపింది. స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఓ అఫిడవిట్‌ను సమర్పించింది. స్వలింగ వివాహాలను వ్యతిరేకిస్తూ పిటిషన్లను కొట్టి వేయాలని కోర్టుకు సూచించింది. అలాంటి వివాహాలు భారతీయ కుటుంబ వ్యవస్థకు విరుద్ధమని స్పష్టం చేసింది. అలాంటి వాటికి చట్టబద్ధత కల్పిస్తే.. వ్యక్తిగత చట్టాలు, సామాజిక విలువల మధ్య సమతుల్యత దెబ్బతింటుందని పేర్కొంది. సోమవారం జరిగిన విచారణకు కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్‌మెహతా సుప్రీంకోర్టుకు హాజరయ్యారు.

## వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు

### ముస్లిం ఖాజీల పదవీకాలం పదేళ్లు పొడిగింపు, విజయవాడలో హౌజ్‌హౌస్ నిర్మాణం: ఎపి సిఎం జగన్

**విజయవాడ,మార్చి13,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్‌బోర్డు ఆస్తులను రక్షించే దిశగా పటిష్టమైన కార్యచరణను చేపడుతున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. విజయవాడలో హాజ్‌హౌస్‌ను నిర్మించాలన్న ముస్లిము మత పెద్దల విజ్ఞప్తి మేరకు అందుకు అనుగుణంగా చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన స్థల సేకరణకు అధికారులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. ముస్లిం ఖాజీల పదవి కాలాన్ని మూడేళ్ల నుంచి 10 ఏళ్లకు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయాల భవనాలను వేగవంతంగా పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. సయ్యద్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదించామన్నారు. సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి హాజరైన ముస్లిం సంఘాల ప్రతినిధులతో సిఎం జగన్ సమావేశమయ్యారు., ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులు అన్యాక్రాంతమవుతున్న విషయాన్ని సిఎం దృష్టిలో వారుపెట్టారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మదరసాలలో విద్యావాలంటీర్లు జీతాల చెల్లింపు, ముస్లింల అభ్యున్నతికి సలహాదారుల నియామకం వంటి అంశాలను వారు సీఎం జగన్‌కు తెలిపారు. కడపలో అసంపూర్తిగా ఉన్న హౌజ్ నిర్మాణం చేపట్టాలని సిఎం జగన్ ముస్లిమ్ మత పెద్దల విజ్ఞప్తి మేరకు ఆదేశించారు. అన్ని మతాల భూముల ఆస్తులు పరిరక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీని నియమించాలని సీఎం జగన్ ఆదేశించారు. జిల్లా స్థాయిలో ఈ కమిటీల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జేసీ, ఎస్పీలతో ఒక కమిటీ వేసి, జిల్లా స్థాయిలో ఒక సమన్వయకమిటీ ఏర్పాటు చేయాలన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో ఖాజీల పదవీ కాలం మూడేళ్లుగా నిర్ణయించిందన్నారు. ఖాజీల రెన్యువల్ కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని ముస్లిం మతపెద్దలు సీఎం జగన్‌కు వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయంలో ఖాజీల పదవీ కాలం మూడేళ్లుగా నిర్ణయించిందని సిఎం దృష్టికి ముస్లిం మత పెద్దలు తీసుకుని వచ్చారు. ఖాజీల పదవీ కాలాన్ని పెంచడంతో పాటు రెన్యూవల్ విధానాన్ని సులభతరం చేయాలని సీఎం జగన్ కోరారు. వారి వినతిపై సీఎం జగన్ స్పందించి వెంటనే ఆదేశాలు ఇచ్చారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో సులభతరమైన రెన్యువల్ విధానాన్ని ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు. మదరసాలల్లో పనిచేస్తున్న విద్యా వాలంటీర్ల జీతాల సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. తన వద్దకు వచ్చిన ముస్లిం పెద్దలందరికి ఆయన పేరు, పేరునా కృతజ్ఞతలు తెలిపారు. భగవంతుడి దయ వలన, మీ అందరి ఆశీర్వాదం వలన, ప్రజల చల్లని దీవెనలు, సహాయ, సహకారాలతో తమ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఇది మనందరి ప్రభుత్వం అన్న విషయం మనసులో పెట్టుకోవాలన్నారు. ఇవాళ మిమ్మల్ని పిలిచామన్నారు. మీరు చెప్పిన అన్ని అంశాలను యుద్ధ ప్రతిపాదికన పరిష్కరిస్తామన్నారు. మీరు చెప్పిన అన్ని సమస్యలను పరిష్కరించడంతో పాటుగా అవసరమైన నిధులను కేటాయిస్తామన్నారు. అన్ని సమస్యలకు సానుకూలమైన పరిష్కారం ఇదన్నారు. ముస్లిం మైనార్టీలకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. వారికి తమ ప్రభుత్వం ఇచ్చినన్ని పదవులు ఏ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. డిప్యూటీ సీఎం, శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు కార్పోరేషన్ చైర్మన్ పదవులు అందించామన్నారు. ఈ దపా మన లక్ష్యం 175 స్థానాలకు 175 స్థానాలు గెలవడం, కచ్చితంగా దాన్ని సాధిస్తామన్నారు. ప్రతి ఇంటికి, ప్రతి గడపకు మంచి చేసామన్నారు. దేవుడి దయతో ఇదంతా చేయగలిగానన్నారు. ఇక్కడికి వచ్చిన మీ అందరికి ధన్యవాదాలన్నారు.



ముస్లిం మత పెద్దలతో ఎపి సిఎం జగన్



## సిరిసిల్ల బిడ్డలను విడుదల చేయండి

### యుఎఇకి మంత్రి కెటిఆర్ విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి13:** దుబాయ్‌లో శిక్ష అనుభవిస్తున్న తెలంగాణకు చెందిన ఐదుగురు ప్రవాస భారతీయులను విడుదల చేయాలని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యుఏఈ) ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సోమవారం విజ్ఞప్తి చేశారు. ప్రగతి భవన్‌లో తనతో సమావేశమైన యుఏఈ రాయబారి అబ్దుల్ నసీర్ అల్శాలికి మంత్రి కెటిఆర్ పలు వివరాలను అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన శివరాత్రి రవి, నాంపల్లి వెంకట్, దండుగుల లక్ష్మణ్, శివరాత్రి హనమంతులు ప్రస్తుతం దుబాయిలో ఒకే కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-39

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి13:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 39 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,045 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3245 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,85,50,773 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,702 మంది కోలుకోగా (99.48శాతం) సోమవారం 20 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 232కు చేరింది. సోమవారంజిహెచ్‌ఎంసి పరిధిలో 22 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## రాహుల్ క్షమాపణలు చెప్పాల్సిందే..



**న్యూఢిల్లీ, మార్చి 13:** విదేశీ గడ్డ మీద భారత ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశంలో రాజకీయంగా ప్రకంపనలు సృష్టించాయి. తాజాగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనూ ఈ వ్యాఖ్యలు దుమారం రేపాయి. రాహుల్ వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డ కేంద్ర ప్రభుత్వం ఆయన క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్‌చేసింది. దీంతో పార్లమెంట్ ఉభయ సభలు దద్దరిల్లాయి. పార్లమెంట్ మలి విడత బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ మొదలవ్వగానే కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. లండన్ గడ్డపై రాహుల్ గాంధీ భారత్‌ను అవమానించారు. మన దేశ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని విదేశాలను కోరారు. ఆయన వ్యాఖ్యలను ఈ సభలోని సభ్యులంతా ఖండించాలి. రాహుల్ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి అని రాజ్‌నాథ్ డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలకు బిజెపి మిత్రపక్ష నేతలు కూడా మద్దతు పలికారు. అయితే రాజ్‌నాథ్ విమర్శలను కాంగ్రెస్ సభ్యులు వ్యతిరేకించారు. ప్రధాని మోడీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై విదేశాల్లో విమర్శలు గుర్పించారని గుర్తుచేస్తూ ఆందోళన చేపట్టారు.

అటు రాజ్యసభలోనూ ఇదే విషయంపై గందరగోళం చోటు చేసుకుంది. పెద్దల సభ ప్రారంభం కాగానే కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ రాహుల్ వ్యాఖ్యలనుపరోక్షంగా ప్రస్తావించారు. ఓ సీనియర్ రాజకీయ నాయకుడు విదేశీ గడ్డపై భారత ప్రజాస్వామ్యాన్ని అవమానించడం సిగ్గచేటు. ఎమర్జెన్సీ విధించిన సమయంలో ఓ కాంగ్రెస్ నేతచట్టాల ప్రతులను చించేసినప్పుడు మన ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది. ఇప్పుడు కాదు అని గోయల్ మండిపడ్డారు. తన వ్యాఖ్యలకుగానూ ఆ నేత క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే గోయల్ వ్యాఖ్యలను కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే తీవ్రంగా ఖండించారు. ఎగువ సభలో సభ్యుడు కాని ఓ వ్యక్తిని సభకు పిలిచి క్షమాపణ చెప్పాలని అడగడం ఆమోదనీయం కాదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. అయితే ఖర్గే వ్యాఖ్యలను ట్రెజరీ బెంచ్ సభ్యులు మధ్యలోనే అడ్డుకున్నారు. దీంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

## సైన్యాన్ని 'గ్రేట్ వాల్ ఆఫ్ స్టీల్'గా మలుస్తాం: జిన్‌పింగ్



**బీజింగ్, మార్చి 13:** దేశ స్వారభౌమత్వాన్ని పరిరక్షించేందుకు తమ బల గాలను ఉక్కు సైన్యంగా తీర్చిదిద్దుతామని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ వ్యవహారాలతో పాటు ప్రపంచ పాలనా వ్యవస్థ సంస్కరణలు, అభివృద్ధిలో చైనా క్రియాశీల పాత్ర పోషిస్తుందని తెలిపారు. దేశాధినేతగా మూడోసారి బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిన్‌పింగ్ మొదటిసారి ప్రసంగించారు. 2025 నాటికి చైనాను ఒక గొప్ప ఆధునిక సామ్యవాద దేశంగా నిర్మించే, జాతీయ పునరుజ్జీవనాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనపై ఉందని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. చైనా పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా జిన్‌పింగ్ ఈ మేరకు మాట్లాడారు. దేశాభివృద్ధికి భద్రతే పునాది. సుసంపన్నతకు స్థిరత్వం అవసరం. ఈ క్రమంలోనే చైనా సాయుధ బలగాల ఆధునికీకరణ చేపడతాం. చైనా సార్వభౌమాధికారం, భద్రత, అభివృద్ధిని సమర్థంగా రక్షించగల శక్తిగా సైన్యాన్ని ఆధునికీకరణ చేపడతాం. చైనా సార్వభౌమాధికరం, భద్రత, అభివృద్ధిని సమర్థంగా రక్షించగల శక్తిగా, సైన్యాన్ని 'గ్రేట్ వాల్ ఆఫ్ స్టీల్'గా మలుస్తాం. సరికొత్త భద్రతా విధానాలతో ముందుకెళ్తాం' అఇన జిన్‌పింగ్ ప్రకటించారు. మరోవైపు తైవాన్ వ్యవహారంలో ఇతర దేశాల జోక్యాన్ని, వేర్పాటువాద కార్యకలాపాలను చైనా బలంగా వ్యతిరేకిస్తుందని జిన్‌పింగ్ చెప్పారు. జాతీయ పునరేకీకరణ ప్రక్రియను దృఢంగా ముందుకు తీసుకు వెళ్తా మని స్పష్టం చేశారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో అమెరికాతో పోటీ, భారత్ వంటి పొరుగు దేశాలతో సరిహద్దు వివాదాల మధ్య జిన్‌పింగ్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

## తెలుగు భాషలోని మట్టి వాసనలు వెలుగులోకి తెచ్చిన నాటు పాట

### నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడంపై సిఎం కెసిఆర్ హర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి13:** ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు పాటకు ఉత్తమ ఒరిజనల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ అవార్డు రావడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. విశ్వ సినీ యవనిక మీద ఒక తెలుగు సినిమా సత్తా చాటుతూ, ప్రపంచ చలన చిత్ర రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డును గెలుచుకోవడం తెలుగువవారిగా మనందరికీ గర్వకారణమని సిఎం కెసిఆర్ అన్నారు. అస్కార్ అవార్డు పొందిన నాటు నాటు పాటలో పొందుపరిచిన పదాలు, తెలంగాణ సంస్కృతికి, తెలుగు ప్రజల రుచి, అభిరుచికి, ప్రజా జీవన వైవిధ్యానికి అద్దం పట్టాయని సిఎం అన్నారు. తెలుగు భాషలోని మట్టి వాసనలను, ఘాటును, నాటు పాట ద్వారా గొప్పగా వెలుగులోకి తెచ్చిన పాట రచయిత, నాటి ఉమ్మడి వరంగల్ నేటి జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని చల్లగరిగె గ్రామ బిడ్డ చంద్రబోస్‌ను సిఎం ప్రత్యేకంగా అభినందించారు. సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణికి, కూర్పులో భాగస్వాములైన దర్శకుడు రాజమౌళి, గాయకులు రాహుల్‌సిప్లిగంజ్, కాలభైరవ, నటులు రామచరణ్, జూనియర్ ఎన్టీఆర్, కొరియోగ్రాఫర్ ప్రేమ్ రక్షిత్, సినిమా నిర్మాద డివివి దానయ్య, ఇతర సాంకేతిక సిబ్బందికి సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నిర్మాణ విలువలపరంగాను, సాంకేతికంగాను హాలీవుడ్ కు ఏమాత్రం తీసిపోని విధంగాతెలుగు సినిమా పరిశ్రమలో చిత్రాలు రూపొందుతుండటం గొప్ప విషయమని సిఎంఅన్నారు. ఆస్కార్ అవార్డుతో తెలంగాణ కేంద్రంగా, హైదరాబాద్‌గడ్డమీద దినదినాభివృద్ధి చెందుతున్న తెలుగు సినిమా పరిశ్రమ కీర్తి దిగంతాలకు వ్యాపించిందని సిఎం పేర్కొ న్నారు. ఈ అవార్డు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకే కాకుండా తెలుగు, ద్రావిడ భాషలకు యావత్తు భారత దేశానికి గర్వకారణంగా అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు సినీ ప్రేక్షకులకు ఇది పండుగరోజు అని, తెలుగు సినిమా పరిశ్రమ ఎదుగుదలకు తెలంగాణ ప్రభుత్వ కృషి ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## మే 1న సిపిఎస్‌పై ఎపి ఉద్యోగుల ఉప్పెన

**తిరుమల, మార్చి 13 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రజాసంకల్పయాత్ర చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంతో మే 1న సిపిఎస్ ఉద్యోగుల ఉప్పెన కార్యక్రమం చేపడుతున్నట్లు రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల అసోసి యేషన్ ఉపాధ్యక్షుడు చీర్ల కిరణ్ తెలిపారు. మే 1న భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు ఉప్పెన కార్యక్రమానికి హాజరై సిపిఎస్ రద్దుపై నినదించడం జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేస్తామని చెప్పిన జగన్ ఇప్పుడు జిపిఎస్, బిపిఎస్ అని ఉద్యో గులను మోసం చేశారని విమర్శించారు. సిపిఎస్ ఉద్యోగులను మోసం చేసి ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఉద్యోగుల పక్షాన నిలబడి, సిపిఎస్‌ను రద్దుచేసి పాత ఫెన్షన్‌ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నట్లు కిరణ్ తెలిపారు.

## చెన్నై పద్మావతి అమ్మవారి ఆలయంలో 17న మహాకుంభాభిషేకం

**తిరుమల,మార్చి 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తమిళనాడు చెన్నై జిఎన్ చెట్టివీధిలో నిర్మితమైన పద్మావతి అమ్మవారిఆలయంలో విగ్రహప్రతిష్ట, మహా కుంబాభిషేకం మహోత్సవ కార్యక్రమాలు శాస్త్రో క్తంగా జరగనున్నాయి.

ఈరెండు వేదోక్త కార్యక్ర మాల్లో భాగంగా సోమవారం ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు వాస్తు హోమం, పర్యాగ్నికరణం, అగ్నిమథనం, చతుష్టా నార్చన, అగ్నిప్రతిష్ట, మూర్తిహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఆలయ అర్చకులు పాంచరాత్ర ఆగమం ప్రకారం నిర్వహించారు. చెన్నైవాసులకు పద్మావతి అమ్మవారి ఆలయం నూతనంగా నిర్మించిన విషయం విదితమే. తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో జరిగే రీతిలోనే చెన్నై ఆలయంలోనూ నిత్య కైంకర్యాలు, సేవలు నిర్వహిస్తారు.

భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగు తుండటంతో భక్తులకు మరింతగా పద్మావతి అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేప ట్టారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తవ్వడంతో ప్రస్తుతం అమ్మవారి విగ్రహప్రతిష్టలో భాగంగా మహా కుంబాభిషేకం, ప్రాణప్రతిష్టచేస్తున్నారు.



సోమ వారం సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు చతుష్టానార్చన మూర్తి హోమం, ప్రాయశ్చిత్తం, పూర్ణాహుతి, విమానాధి వాసం కార్యక్రమాలు జరిపించారు.

ఈ కార్యక్ర మాల్లో చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎలక్ట్రికల్ ఎస్ఇ వేంకటేశ్వర్లు, ఇఇ మనోహరం, విజిఒ మనోహర్, ఆలయ డిప్యూటీ ఇఒలు గుణభూషణ్‌రెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.

## ముస్లిం సంక్షేమానికి ఎపి ప్రభుత్వం కట్టుబడివుంది

### జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 13, ప్రభాతవార్త :** ఎపి ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అన్ని విధాలుగా కట్టుబడివుందని, వక్ఫ్‌బోర్డు ద్వారా, సంక్షేమ- అభివృద్ధి కార్యక్రమాలు విశేషంగా కొనసాగుతాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు.

# 'నాటు నాటు..'కు ఆస్కార్...



**ప్రపంచ సినిమా అవార్డుల వేదికపై రాజమౌళి 'ఆర్ఆర్ఆర్' రికార్డు**

తెలుగు చలన చిత్ర పరిశ్రమచరిత్రలో సోమ వారం అపూర్వ అధ్యాయం ఆవిర్భవించింది.. గగన వీధులను ముద్దాడిన ఘన చరిత్రను తెలుగు 'తెర' సొంతం చేసుకుంది.. ప్రపంచ యవనికపై రికార్డు సృష్టించే స్థాయికి చేరింది.. ఇవన్నీ కలిసి 'ఆర్ఆర్ఆర్' 10 కోటన లమంది తెలుగు ప్రజల ఆశలను సజీవం చేస్తూ ప్రపంచ అవార్డును దక్కించు కుంది. ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్‌ను సొంతం చేసు కుంది. కాగా ఉత్తమ ఒరిజినల్ సాంగ్ విభాగంలో 'నాటు నాటు .'పాట ఆస్కార్ అవార్డును గెలుచు కుంది..

## భారత్‌కు తొలి ఆస్కార్

తాజాగా 96వ ఆస్కార్ అకాడమీ అవార్డుల ప్రదానోత్స వంలో భారత్ తొలి ఆస్కార్ అవార్డును కైవసం చేసుకుంది.. ప్రపంచ వేదికపై భారత చలనచిత్ర రంగాన్ని సగర్వంగా నిల బెట్టింది.. ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మనదేశం నుంచి నామినేట్ అయిన 'ది ఎలిఫెంట్ విస్ప రర్స్'చిత్రానికి ఆస్కార్ గౌరవం దక్కింది.. డాక్యుమెంటరీ దర్శకురాలు కార్తికి గోన్సా ల్వెస్, నిర్మాత గునీత్ మోగ్న.. అవార్డు



ను అందుకున్నారు. తమ శ్రమను గుర్తించి ప్రతిష్టాత్మక అవార్డును అందించిన అకాడమీ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కాగా ప్రకృతితో మనిషికి ఉన్న సంబంధాన్ని , ప్రకృతికి రక్షించుకోవాలనే ప్రధాన ఇతివృత్తంతో ఈ డాక్యుమెంటరీని నిర్మించారు.. అడవుల పరిరక్షణ మూగ జీవాల రక్షణకు ఈ డాక్యుమెంటరీ పెద్దపీట వేసింది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ దీనికి నిర్మాతగా వ్యవహరించింది.. 97 శాతం మంది ఇష్ట పడటం విశేషం..

## 'ఆస్కార్'తోపాటు పాటందుకున్న కీరవాణి

ఆస్కార్ అందుకునేందుకు వేదికపై వెళ్లిన ఎంఎం కీరవాణి తన స్పీచ్‌తో ఆకట్టు కున్నారు. అవార్డు దక్కిన ఆనందం లో ఆయన మాట్లాడుతూనే పాట రూపంలో తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన చిన్నపుడు తాను కార్పెంటర్స్ (అమెరికన్



సింగర్స్) మ్యూజిక్ వినేవాడినని ఇపుడు ఆస్కార్ అవార్డును అందుకుని ఇక్కడ ఉన్నాని చెబుతూ తన బట్టతలను సవ రించుకున్నారు.. ఆ తర్వాత ఆయన పాట పాడుతూ, ఆస్కార్ అవార్డు అందుకోవటం చాలా సంతోషంగా ఉందని. నామైండ్‌లో ఒకే ఒక కోరిక ఉండేదని, రాజమౌళి సహా మా కుటుంబం అలాగే ప్రతి భారతీయుడు గర్వించేలా ఆర్ఆర్ఆర్ ఆస్కార్ అవార్డు అందుకోవాలని, ఆర్ఆర్ ఆర్ అలానే అవార్డు అందుకుందన్నారు. నన్ను ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంచింది ఇది పాజిబుల్ అవటానికి కృషిచేసిన కార్తికేయ కు థాంక్స్ అని పాట పాడి అలరించారు.. ఇక మరోవైపు లిరిసిస్ట్ చంద్రబోసన తన ఆనందాన్ని అదుపు చేసుకోలేక కీరవాణి స్పీచ్ అయ్యాక వెంటనే నమస్తే అంటూ అందరినీ పలకరించారు. తెలుగు వాళ్ల చేసిన ఆర్ఆర్ఆర్ సినిమాలోని నాటు నాటు. సాంగ్‌కు ఆస్కార్ వరించటం పట్ల సినీ సెలబ్రిటీలు దేశంలోని ప్రముఖులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రతి భారతీయుడు గర్వపడే క్షణం ఇది అంటూ సోషల్‌మీడియాలో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## ఆస్కార్ చరిత్రలో అత్యంత ఖరీదైన డ్రెస్

ప్రపంచ ప్రశిద్ధిగాంచిన సినిమా అవార్డుల వేడుక ఆస్కార్ 2023. ఈసారి ఈ వేడుక తెలుగువారికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయుల్లో ఆసక్తిని పెంచింది.. రాజమౌళి, ఎన్టీఆర్, రామ్‌చరణ్, కీరవాణి సహా ఆర్ఆర్ఆర్ కు పనిచేసిన పలువురు ఆస్కార్కు ఈ వేడుకలో పాల్గొన్నారు.. లాస్ ఏంజెల్స్‌లో నైట్ పార్టీల్లో మన స్టార్లంతా హంగామా చేశారు. ఇదిలా ఉంటే ఆస్కార్స్‌లో మొదటిసారి 2.65



లక్షల డాలర్ల ఖరీదైన డ్రెస్ హాట్ టాపిక్ గా మారింది.. నిజానికి ఇక్కడ ధరించే డ్రెస్ విలువ స్టార్‌డమ్ ఆధారంగా మారుతూ ఉంటుంది. కాబట్టి ఆస్కార్స్ ఒక లుక్ సగటు ధర సుమారు 1.5 మిలియన్ డాలర్లుగా ఉంది. కేట్ బ్లాంచెట్ 2014లో 18.1 మిలియన్ల డాలర్ల ఖరీదైన రూపంతో ఆస్కార్స్‌లో చరిత్ర సృష్టించింది.. ఆమె లక్ష డాలర్ల అర్మానీ ప్రైవ్ గౌను ధరించగా, కేవలం నగల కోసం 16 మిలియన్ల డార్లు ఖర్చుచేసిందని అంచనా...

## ఆస్కార్ వేదికగా ఎన్టీఆర్ 30' అప్‌డేట్



ఆస్కార్ వేడుకకు యంగ్‌టైగర్ ఎన్టీఆర్, రామ్‌చరణ్, ఉపాసన సహా మిగతా యూనిట్ పాల్గొంది.. ఈ అవార్డును అందుకున్న తర్వాత ఎన్టీఆర్ చాలా ఎమోషనల్ అయ్యారు. మా ఆనందాన్ని వ్యక్తపరచటానికి నాకు ప్రస్తుతం అసలు పదాలే దొరకటం లేదని, ఈ ఆర్ఆర్ఆర్ యూనిట్‌కు మాత్రమే కాదు.. భారతదేశానికి కూడ గర్వకారణం అన్నారు. ఇది ప్రారంభం మాత్రమే అని.. నేను నమ్ముతున్నానని అన్నారు. ఇంకా ఇండి యన్ సినిమా ఎంతదూరం వెళుతుందో తాను చెప్పలేనని, కీరవాణి చంద్రబోస్‌కు అభినందనలు అన్నారు. అలాగే దర్శకుడు రాజమౌళి అనే మాస్టర్ స్టోరీ టైలర్ లేకుంటే ఇవి సాధ్యం కాదని, చెబుతూనే ఇవాళ్ల విజయం సాధించిన ఎలిఫెంట్ విస్పరర్స్ టీంకు కూడ అభినందనలు అని పేర్కొన్నారు. ఇంతకు ముందు మీడియా ఛానల్స్‌తో ఆయన మాట్లాడారు. తన తదుపరి ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ, మార్చి 29 నుంచి ఎన్టీఆర్ 30 షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్టు తెలిపారు. ఇంకా టైటిల్ ఫిక్స్ చేయని ఈచిత్రానికి కొరటాల శివ దర్శకుడిగా వ్యవహరిస్తున్నారని ఎన్టీఆర్ తెలిపారు.



## ఆకట్టుకున్న జోడీ...



విశ్వవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకట్టుకున్న ఆస్కార్ 2023 వేడుకల్లో రామ్‌చరణ్, ఉపాసన దంపతుల వస్త్రధారణ మెప్పిస్తోంది.. కస్టమ్ మేడ్ ఎటైర్‌లో చూపుల దృష్టిని ఆకర్షించారు. ఈ జంట అత్యంత ప్రతిభావంతులైననిపుణుల పనితనాన్ని ప్రదర్శించేలా వారి దస్తులు కన్పించాయి.. రామ్‌చరణ్ సతీమణి ఉపాసన కాస్ట్యూమ్స్ కూడ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాయి.. జయతిరెడ్డి డిజైన్ చేసిన స్కాప్ రిసైలిక్డ్ సిల్క్‌శారీని ఆమె ధరించారు. బీనా గోయెంకా మెరుగులు దిద్దిన లిలియమ్ నెక్‌ఫేస్ అదనపు ఆకర్షణగా నిలిచింది..

## మనసుకు నచ్చిన సినిమాలే చేస్తున్నా: మాళవిక నాయర్

యువ హీరో నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి.. ఈ ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఫిల్మ్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. టీజీ విశ్వప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలు.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఈనెల 17న ఈచిత్రం విడుదలకానుంది. ఈసందర్భంగా హీరోయిన్ మాళవిక నాయర్ సోమవారం మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. ఈచిత్రం ట్రైలర్‌నుమళ్లీమళ్లీ చూస్తేనే ఉన్నాను. నటిగా నేను ఎవరనేది చూపించే చిత్రమిది.. ఇప్పటిదాకా ఒక నటిగా సినిమాలు చేశాను. నటిగా ఏం చేయాలో అంతవరకే చేశాను.. కానీ ఇది అన్నివిభాగాల పరంగా నాకు దగ్గరైన సినిమా.. ప్రతిభగల దర్శకుడితో పనిచేయటం సంతోషంగా ఉంది.. ఈచిత్రంలో అనుపమ పాత్రలో కన్పిస్తాను. నా నిజ జీవితానికి దగ్గరగా ఏముండదు. నాగశౌర్య పోషించిన సంజయ్ పాత్ర మాత్రం కాస్త దగ్గరగా ఉంటుంది.. అయితే పాత్రలు, సన్నివేశాలు సహజంగా నిజజీవితంలో మనకు ఎదురైనట్టుగా ఉంటాయి.. ఇది ఒకింత ప్రయోగాత్మక సినిమానే.. అలా అని మనకు తెలియని భావోద్వేగాలు కాదు. చూస్తున్నంత సేపు ఓ మంచి అనుభూతి కలుగుతుంది.. ఏం చేసినా ప్రేక్షకులను మెప్పించగలిగేలా తీస్తే చాలు.. ఇందులో సందేశాలు ఇవ్వటం లేదు.. సహజమైన సన్నివేశాలు, సంభాషణలతో స్వచ్ఛమైన వినోదాన్ని పంచుకోబోతున్నాం.. నటిగా చాలా సంతృప్తిగా ఉంది.. ఈ పదేళ్ల ప్రయాణంలో ఎన్నో మార్పులు, మన



ఆలోచనా విధానం మారుతుంది.. మన భావోద్వేగాలు మారుతుంటాయి.. అందుకే నాపాత్రలో నటనకి ఎంతో ఆస్కారం ఉంది. ఈ సినిమాలో ముద్దుసీను నాకు ఇబ్బందిగా అన్పించ లేదు.. ఎందుకంటే అది కావాలని పెట్టిన సన్నివేశం కాదు. కథలోభాగమైన కథకి అవసరమైన సన్నివేశం.. వచ్చిన ప్రతిసినిమానుచేయటం లేదు.. నా మనసుకి నచ్చిన సినిమాల ను మాత్రమే ఎంపిక చేసుకుని నటిస్తున్నాను.. కళ్యాణ్‌మాలిక్‌గారు మంచి సంగీతం అందించారు.. తదుపరి చిత్రాలు అన్నీ మంచి

## 'కబ్జ' అందరినీ మెప్పిస్తుంది: ఉపేంద్ర

ఇండియన్ రియల్‌స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ కబ్జ... పునీత్ రాజ్‌కుమార్ జయంతి సందర్భంగా మార్చి 17న తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.. ఆర్‌చంద్రు దర్శక నిర్మాణంలో రూపొందిన ఈచిత్రం తెలుగులో ప్రముఖ నిర్మాత ఎన్.సుధాకర్‌రెడ్డి సమర్పకుడిగా హీరో నితిన్ బ్యానర్స్



రుచిరా ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎన్ సినిమాస్‌పతాకాలపై తెలుగులో రిలీజ్ అవుతుంది.. తాజాగా ఈచిత్రం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఉపేంద్రమాట్లాడుతూ, ఇవాళ చాలా స్పెషల్ డే అన్నారు. ఆర్ఆర్ఆర్ ఆస్కార్ అందుకోవటం పట్ల యూనిట్‌కు అభినందనలు అని తెలిపారు. కాగా ఈచిత్రం విజువల్ వండర్‌గా ఉంటుందన్నారు. దీని క్రెడిట్‌అంతా ఆర్‌చంద్రుగారికే దక్కుతుదన్నారు. ఈ మూవీ అద్భుతంగా వచ్చిందన్నారు..ఈచిత్రాన్నిప్రేక్షకులు ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, కోప్రొడ్యూర్ ఆర్కా సాయికృష్ణ, శ్రియాశరణ్ ప్రసంగించారు.

## ఉగాదికి వస్తున్నా.. విశ్వక్‌సేన్



విశ్వక్‌సేన్ తొలి పాన్‌ఇండియా మూవీ దాస్ కీ ధమ్కీ... ఈ నెల 22న విడుదల కానుంది.. మేకర్స్ ప్రమోషన్స్ జోరును పెంచారు.. తాజాగా కరీంనగర్‌లో పబ్లిక్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఈచిత్రం ఈచిత్రం ట్రైలర్‌ను మంత్రి గంగుల కమలాకర్ లాంచ్ చేశారు.. ఈసందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లాడారు.. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుందన్నారు.. ఈనెల 17న జరిగే ప్రీరిలీజ్ ఈవెంట్‌కు ఎన్టీఆర్‌గారు వస్తున్నారని అన్నారు. ఉగాదికి ఈనెల 22న ఈచిత్రం విడుదల అవుతుందన్నారు.. నేను పూర్తిగా నమ్మకంతో చెబుతున్నానని, వస్తున్నా కొడుతున్నా ఇది విశ్వక్‌సేన్ 2.0 అని అన్నారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్ బెజవాడ,నివేదా పేతురాజ్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరాటే రాజు, మహేష్, లియోన్ జేమ్స్ మాట్లాడారు.. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది..

## ప్రఖ్యాత నిర్మాణ సంస్థల ప్రాజెక్టుల్లో...

రోషన్ మేకా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో యువ నటుడు.. సీనియర్ నటుడు శ్రీకాంత్, నటి ఊహల కుమారుడు ..ఈ కుర్రాడు మొదట బాలనటుడిగా రుద్రమదేవి



చిత్రంలో తెరపై కన్పించారు. తర్వాత ప్రధాన పాత్రలో తొలిసారిగా నటించారు. నిర్మలా కాన్వెంట్ 2016లో.. మరియు త్తుమ నటుడిగా సైమా అవార్డును అందుకున్నారు.. తర్వాత డాక్టర్ కె.రాఘవేంద్రరావు పర్యవేక్షణలో గౌరి రోణంగి దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ చిత్రం పెళ్లిసంద-డి చిత్రంలో హీరోగా నటించారు. రోషన్ మేకా నటనలో ప్రవేశించే ముందు అధికారికంగా శిక్షణ పొందారు. ముంబైలో బాలీవుడ్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గాపనిచేశారు. రోషన్ ఇప్పటికీ తన లుక్స్, ఆన్‌స్క్రీన్ ప్రెజెన్స్,డైలాగ్ డెలివరీతో తన విలువైన సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. పెళ్లిసంద-డి విజయం తర్వాత రోషన్ కొత్త సినిమాపై అంచనాలు పెరిగాయి.. ఈ యువ హీరో ఇపుడు వైజయంతీ మూవీస్ , వేదాంస్ పిక్చర్స్ ప్రొడక్షన్స్ చిత్రాలతో పఖ్యాత నిర్మాణ సంస్థ ల్లో రాబోతున్నాయని రోషన్ చాలా ఉత్సాహంగా వెల్లడించారు.

## గొప్ప సినిమా చేశానని అభినందిస్తున్నారు:

దిల్‌రాజు సారధ్యంలో శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత నిర్మించిన చిత్రం బలగం... ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్ హీరోహీరోయిన్లుగా నటించారు. ఈ మూవీని వేణు ఎల్దండి తెరకెక్కించారు.. మార్చి3న విడుదలైన ఈ చిత్రం హిట్ అయ్యింది.. ఈసందర్భంగా



ప్రియదర్శి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.చాలా మంది ఈచిత్రాన్ని చూసి ఓ గొప్ప చిత్రం అని అంటున్నారు. చాలా సంతోషంగా ఉంది.. మనిషిని లోలోతుగా కదిలించిన చిత్రమని అంటున్నారు. ఈచిత్రం స్టార్టింగ్‌లో నేను కూడ ఎంజాయ్ చేశాను. అప్పటికింకా బుడగ జంగం దేవర పాట రాలేదు. పాట యాడ్ చేసిన తర్వాత ఇంకా హార్ట్ టచింగ్‌గా అన్పించింది.. హాట్‌స్టార్‌లో సేవ్ ది టైగర్స్ వెబ్‌సిరీస్ చేశాను. సుయోధన అనే మరో సినిమాలో నటిస్తున్నాను.. ఇదొక క్రైమ్‌డ్రామా.. కొన్ని రోజులు మాత్రమే షూటింగ్ బ్యాలెన్స్ ఉంది..

## సరిపడినన్ని నీళ్లు తాగుతున్నారా ?



నీరు.. జీవక్రియలకు ఎంతో అవసరం. సరిపడినన్ని నీళ్లు తాగితే మనకెదురయ్యే సగం ఆరోగ్య సమస్యలను ఇట్టే తగ్గించవచ్చుట! ఇది తెలిసినా సరే.. నీళ్లు తాగడానికి ఇష్టపడని వారు చాలామందే ఉంటారు. అందుకే నీళ్లు తాగడానికి కాస్త భిన్నమైన మార్గాలను వెతుక్కోవడం ద్వారా ప్రత్యేకించి వేసవిలో శరీరంలో నీటి మోతాదు తగ్గకుండా జాగ్రత్తపడచ్చు. తద్వారా ఎన్నో సమస్యల నుంచి దూరంగా ఉండే వీలుంటుంది.

ఈ క్రమంలో రోజూ కొన్ని వేళల్లో నీళ్లు తాగడం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు.

- ఉదయం లేవగానే తప్పనిసరిగా రెండు గ్లాసుల నీళ్లు తాగాలన్నది నిపుణుల సలహా. దీనివల్ల అన్ని అవయవాలు సక్రమంగా పని చేస్తాయి.
- టిఫిన్ లేదా భోజనం ఇలా ఏ ఆహారానికైనా అరగంట ముందు గ్లాసు నీళ్లు తాగాలి. దీనివల్ల జీర్ణవ్యవస్థ బాగా పనిచేస్తుంది.
- స్నానం చేసే ముందు ఒక గ్లాసు నీళ్లు తాగాలి. దీనివల్ల రక్తపోటు రాకుండా కాపాడుకోవచ్చు.
- రాత్రి పడుకోవడానికి అరగంట ముందు ఒక గ్లాసు నీళ్లు తాగడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశాలు తక్కువట.

**అందంగా తయారుచేస్తే...** ఏదైనా అందంగా, కంటికి ఇంపుగా ఉంటే ఆ పని ఇట్టే చేయాలనిపిస్తుంది. సాధారణంగా జిమ్‌కి వెళ్లడం ఇష్టం లేని వారికి కూడా అందమైన ట్రాక్‌సూట్ కొనుక్కుంటే దాన్ని వేసుకోవాలన్న ఆత్రుత జిమ్‌కి పరిగెత్తిస్తుంది. అలాగే అందంగా సర్దుకున్న డెస్క్ పనిలో ఉత్సాహాన్ని పెంచుతుంది. ఇదే సూత్రం నీటికి కూడా వర్తిస్తుంది. అందుకే ఒక అందమైన రంగురంగుల లేదా మీకు నచ్చిన ఆకారంలో ఉన్న బాటిల్‌ని కొనుక్కోండి. దాని నిండా నీటిని నింపి మీకు ఎదురుగా పెట్టుకోండి. దీనివల్ల నీరు తాగే అవకాశాలు మెరుగవుతాయి. దాన్ని చూసినప్పుడల్లా నీళ్లు తాగాలన్న విషయం గుర్తొస్తుంది.

**ఫ్లేవర్ కలపండి...** నీటికి ఎలాంటి రుచి ఉండదు కాబట్టి తాగాలనిపించదు' అని చాలా మంది అనుకోవడం సహజం. ఇలాంటప్పుడు నీటికి కొన్ని రకాల ఫ్లేవర్లను జోడించడం ద్వారా దాన్ని రుచిగా మార్చి సులభంగా తాగేందుకు ప్రయత్నించవచ్చు. అయితే దీనికోసం మార్కెట్లో దొరికే ఆర్టిఫిషియల్ ఫ్లేవర్లను కలపాల్సిన అవసరమేమీ లేదు. ఇంట్లోనే అందుబాటులో ఉన్న పండ్లతో నీటికి నోరూరించే రుచి తీసుకురావచ్చు. నీటిలో పండ్లు లేదా పుదీనా వంటి ఆకులు కలిపి కూడా వాటికి రుచిని తీసుకురావచ్చు. దీనికోసం పుదీనా, పుచ్చకాయ ముక్కలు, స్ట్రాబెర్రీలు, కీరా వంటి వాటిలో ఏదైనా ఎంచుకొని దాని ముక్కలను నీటిలో వేసి ఫ్రిజ్‌లో పెడితే సరి. పండ్లలో ఉన్న పోషకాలతో పాటు వాటి రుచి కూడా నీళ్లలోకి చేరిపోతుంది.

**ఆకలి వేసినప్పుడు......** మన శరీరం కొన్నిసార్లు దాహాన్ని సైతం ఆకలిగా భావిస్తుందట. అందుకే మనకు దాహం వేసినప్పుడల్లా ఆకలేసినట్లుగా అనిపించి ఎక్కువగా తినేస్తుంటాం. దీనివల్ల అనవసరమైన క్యాలరీలు శరీరంలోకి చేరి, మరింత లావవుతాం. అందుకే ఆకలిగా



అనిపించినప్పుడు కొన్ని నీళ్లు తాగి చూడండి. ఆపై పది నిమిషాలు ఆగండి. ఒకవేళ ఆకలి తగ్గిపోతే ఫర్వాలేదు. లేదంటే మాత్రం ఏదైనా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి. ఇలా చేయడం వల్ల బరువు పెరగకుండా జాగ్రత్తపడచ్చు.

**నీటితో ఆట...** నీళ్లు తాగడాన్ని ఒక పనిలా భావిస్తే అది కొన్నాళ్లకే బోర్ కొట్టే అవకాశం ఉంటుంది. అందుకే రోజు సరిపడినన్ని నీళ్లు తాగేందుకు ఓ చక్కటి పద్ధతిని పాటించవచ్చు. ఒక చిన్న పని పూర్తయితే చాలు. కొన్ని నీళ్లు తాగేయండి. ఇదేవిధంగా నీళ్లు తాగాలని గుర్తు చేయడానికి వివిధ రకాల యాప్స్‌ని కూడా ఉపయోగించుకోవచ్చు. ❑

## నీటి కాలుష్యంపై అధ్యయనం..



చుట్టూ ఏం జరిగినా 'మనకెందుకులే'! అనుకునే వారే ఎక్కువ. అందులోనూ కాలుష్యాన్ని తగ్గించడమంటే అది మన పని కాదన్నట్లుగా వ్యవహరిస్తుంటారు చాలామంది. కానీ చేయీ చేయీ కలిపితేనే ఈ పెను విపత్తును సమూలంగా అంతమొందించగలమంటోంది యువ పర్యావరణవేత్త సాహితీ పింగళి. ఓ చేదు అనుభవంతో చిన్న వయసు లోనే నీటి కాలుష్యానికి సంబంధించిన పూర్వాపరాల్ని అర్థం చేసుకున్న ఆమె. నదులు, సరస్సుల పరిరక్షణకు నడిపించింది. దీనికి సాంకేతికతను జత చేసి.. నీటి నాణ్యతా ప్రమాణాల్ని పరిశీలించడానికి ఓ యాప్‌ను కూడా రూపొందించింది. ఇలా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆమె చేస్తోన్న కృషికి గుర్తింపుగా మన పాలపుంతలోని ఓ చిన్న గ్రహానికి 'పింగళి సాహితి'గా నామకరణం కూడా చేశారు. డిజిటల్ పరిజ్ఞానంతో నీటి కాలుష్యానికి అడ్డుకట్ట వేస్తోన్న ఈ యువ ఇంజినీర్ గురించి తెలుసుకుందాం...

సాహితి తనకు ఎనిమిదేళ్ల వయసొచ్చే దాకా ఆంధ్రప్రదేశ్‌లోనే చదువుకుంది. ఆపై తన కుటుంబంతో కలిసి బెంగళూరులో స్థిరపడిన ఆమె.. అక్కడి 'ఇన్వెంచర్ అకాడమీ'లో స్కూలింగ్ పూర్తిచేసింది. చిన్న వయసు నుంచే పర్యావరణంపై మక్కువ పెంచుకున్న సాహితి. స్కూలింగ్ దశ నుంచే డిజిటల్ పరిజ్ఞానంపై దృష్టి సారించింది.

**ఆ అనుభవం కదిలించింది....** మన జీవితంలో ఎదురయ్యే కొన్ని అనుభవాలు మనలో సరికొత్త ఆలోచనల్ని రేకెత్తిస్తాయి. కొత్త మార్గాన్ని ఎంచుకునేందుకు ఊతమిస్తాయి. సాహితి విషయంలోనూ ఇదే జరిగింది. బెంగళూరులో తాను నివసించే ఇంటికి సమీపంలో ఒక ఎరువు ఉండేది. అందులోకి వ్యర్థాలు రసాయనాల పెద్ద ఎత్తున చేరడంతో అది దాదాపు కలుషితమైపోయింది. అయితే ఓ రోజు ఆ చెరువు ఉపరితలపై అనుకోకుండా మంటలు చెలరేగాయి. దాంతో ఆ చుట్టు పక్కల ఉన్న ఇళ్ల సముదాయాలు ఇబ్బంది పడడం గమనించిన ఆమె. నీటి కాలుష్యానికి అడ్డుకట్ట వేయాలని ఆ క్షణమే నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే కలుషితమవుతోన్న చెరువులు, సరస్సులు, నదులు గురించి తెలుసుకోవడానికి ఓ చిన్నపాటి అధ్యయనమే చేసింది సాహితి. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న 80 శాతం మంచి నీటి వనరులు ఇప్పటికే కలుషితమైనట్లు గుర్తించింది. ఇక ఈ నీటి కాలుష్యానికి అడ్డుకట్ట వేసేక్రమంలో తొలి అడుగుగా.. బెంగళూరులోని అత్యంత కలుషితమైన నది సరస్సులపై అధ్యయనం చేపట్టేందుకు నిధులు సమీకరించింది. మరోవైపు ఈ అధ్యయనంలో భాగంగా.. అక్కడి 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ 'ప్రొఫెసర్స్‌ని కలిసి అందులోని ప్రయోగశాలల్లో ప్రయోగాలు చేసేందుకు అనుమతి కోరింది. ఈ క్రమంలో కొంతమంది 'ఇంత చిన్న వయసులో ఎందుకింత శ్రమపడుతున్నావు. అయినా నీ వయసు, అనుభవం ఈ అధ్యయనానికి సరిపోవు. కాబట్టి ప్రయోగాలు మానుకో' అంటూ నిరుత్సాహపరిచినా వెనకడుగు వేయలేదు సాహితి.

**'యాప్'తో పరిష్కారం ...** తన అధ్యయనంతో పాటు నీటి కాలుష్యం పై మరింత లోతుగా పరిశోధనలు చేసేందుకు దేశవిదేశాల్లో పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఇంటర్న్‌షిప్ కూడా చేసింది సాహితి. ఇలా ఈ గ్లోబల్ సమస్య పూర్వాపరాలు తెలుసుకున్న ఆమె. నీటి కాలుష్యానికి అడ్డు కట్ట వేసే క్రమంలో 'వాటర్ ఇన్‌సైట్స్' అనే యాప్‌ను అభివృద్ధి చేసింది. దీంతో పాటు సెన్సార్ ఆధారిత కిట్‌ను కూడా రూపొందించింది. ఈ కిట్‌తో నీటి నాణ్యతా ప్రమాణాల్ని కొలిచి, దానికి సంబంధించిన సమాచారాన్ని యాప్ ద్వారా అందిస్తోంది. ఈ యాప్‌ను, కిట్‌ను.. ఇంట్లో.. .స్కూల్లో, ఇతర ప్రదేశాల్లో.. ఇలా ఎక్కడైనా ఉపయోగిస్తూ నీటి కాలుష్యాన్ని గుర్తించి.. ప్రతి ఒక్కరూ దాన్ని తగ్గించేందుకు కృషి చేయడమే తన లక్ష్యమంటోంది సాహితి.

ఇలా పర్యావరణ పరిరక్షణ గురించి అందరిలో అవగాహన కల్పిస్తూ... సమాజంలో మార్పు దిశగా ప్రయత్నిస్తోన్న సాహితి స్ఫూర్తి గాథను 'ఇన్వెంటింగ్ టూమారో' అనే డాక్యుమెంటరీలో భాగంగా చిత్రీకరించారు. ఇప్పటికే ఇది ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రతిష్ఠాత్మక చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై.. పలు అవార్డులూ అందుకుంది. అంతేకాదు.. 'టీన్ వోగ్ 21 అండర్ 21' జాబితాలోనూ చోటు దక్కించుకుంది సాహితి. దీంతో పాటు పలు ప్రతిష్ఠాత్మక అవార్డులూ అందుకుంది. ఈ క్రమంలో పాలపుంతలోని ఓ చిన్న గ్రహానికి 'పింగళి సాహితి'గా నామకరణం చేయడం విశేషం.



**డ్యాన్సర్ కూడా !.....** క్యాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో డిగ్రీ, మాస్టర్స్ పూర్తిచేసిన సాహితి. ప్రస్తుతం 'సస్టైనబిలిటీ-కన్సల్టెంట్ ఇంజినీర్'గా కొనసాగుతోంది. ఇలా అమెరికాలో చదువుకునే క్రమంలోనూ అక్కడి నీటి కాలుష్యం పైనా అధ్యయనం చేసిందామె. ప్రస్తుతం తన యాప్‌తో భారత్, అమెరికా దేశాల్లో నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేస్తోన్న సాహితి మంచి డ్యాన్సర్ కూడా! 'నాకు భరతనాట్యంలో ప్రవేశం ఉంది. వీణ కూడా బాగా వాయించగలను. పుస్తకాలు చదవడమన్నా, కథలు రాయడమన్నా నాకు మక్కువే ఎప్పుడూ కొత్త విషయాలు నేర్చుకోవడానికి, కొత్త వ్యాపకాలు అలవాటు చేసుకోవడానికి ఆసక్తి చూపుతా. అయితే నిరంతరం రీసెర్ అంటూ బిజీగా గడిపే మీకు వీటన్నింటికీ సమయమెలా దొరుకుతుందని అడుగుతుంటారు చాలామంది. కానీ నచ్చిన పనులు చేయడానికి సమయం వెచ్చించడం పెద్ద కష్టం కాదేమోనన్నది నా భావన' అంటూ తన బహుముఖ ప్రజ్ఞ గురించి బయటపెట్టిందీ బెంగళూరు టీన్. ❑

### చెలి చిట్కా



బ్రెడ్‌మీద ఒకటి లేదా రెండు చుక్కల పాలు రాసి.. వాటిని తక్కువ ఉష్ణోగ్రతలో అవెన్‌లో కొద్దిసేపు ఉంచితే ఎప్పటిలా ఎప్పటిలా మృదువుగా మారతాయి. ❑

## పదోన్నతి రావడం లేదా?

కొంతమంది ఉద్యోగులకు పదేళ్ల అనుభవం ఉంటుంది. అయినా తన తర్వాత వచ్చినవారందరికీ పదోన్నతి దొరుకుతున్నా. వారికి మాత్రం దూరమవుతూనే ఉంటుంది. విధుల్లో చేసే పొరపాట్లు దీనికి కారణవుతాయంటున్నారు కెరియర్ నిపుణులు.

కొందరు ఉద్యోగినులు తమ పని పూర్తిచేయడంపై మాత్రమే ఏకాగ్రత ఉంచుతారు. బృందసభ్యురాలిగా ఎంత కృషి చేసినా, అవసరమైనప్పుడు చొరవ తీసుకొని మిగతావారి పనుల్లో చేయూతనందించడానికి ఆసక్తి చూపించరు. కొన్ని అత్యవసర సందర్భాల్లో ముఖ్యమైనదేదైనా పని పూర్తకాకపోవచ్చు. చుట్టుపక్కల ఏం జరుగుతోంది. ఏదైనా పూర్తిచేయాల్సిన పని ఉందేమో అని దృష్టి పెట్టాలి. వాటిలో సహకారం అందించడానికి ప్రయత్నించాలి. ఇది బృందంతో కలిసి పనిచేసిన అనుభవంతోపాటు పై అధికారులకు మీ నైపుణ్యాలపై అవగాహన వచ్చేలా చేస్తుంది. ఎటువంటి బాధ్యతనప్పగించినా పూర్తిచేయగల సమర్థత మీలో ఉందని, అవసరమైనప్పుడు చొరవ తీసుకుంటుందని తెలుసుకుంటారు. దాంతో పదోన్నతికి మీ పేరు జాబితాలో చేరుతుంది.

**ధైర్యంగా..** కెరియర్‌లో అవకాశం అదే వస్తుందని ఎదురు చూడకుండా ధైర్యంగా ముందడుగు వేయగలగాలి. అవకాశమిస్తే ఏ పనైనా విజయవంతంగా చేసిచూపిస్తా అని కూర్చోవద్దు. ఎవరో వచ్చి అడుగుతారనీ ఎదురుచూడొద్దు. ఫలానా పని నేను చేయగలనని చెప్పి మరీ



ముందుకెళ్లాలి. కేటాయించిన సమయంలోపే. పూర్తిచేసి అందించాలి. అప్పుడే మీ నైపుణ్యాలు పై అధికారులకు తెలిసే అవకాశం ఉంటుంది. అలాకాకుండా ఎవరూ ముందుకెళ్లడం లేదని, నలుగురతోపాటు మీరూ మౌనంగా ఉండిపోతే అందరిలో మీరూ ఒకరిగా మిలిగిపోతారు. మీకంఊట ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోలేరు. ధైర్యంతో ముందడుగు వేస్తే విజయంతోపాటు పదోన్నతికీ మీ పేరు నమోదవుతుంది.

**నైపుణ్యాలు..** ఉద్యోగ బాధ్యతల్లో సమయపాలన అత్యంత ముఖ్యం. సమయంలోపు పూర్తిచేయాల్సిన పనుల ప్రాముఖ్యతపై అవగాహన లేకపోతే కెరియర్‌లో నష్టపోవాల్సి ఉంటుంది. మిమ్మల్ని మీరు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటే కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండొచ్చు. బృందంతో కలిసి పనిచేయడం, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడం వంటివన్నీ కెరియర్‌లో వియాలను అందిస్తాయి. ❑

## లక్ష్యం లేకుండా ఉంటే..


కొంత మంది పిల్లలకు లక్ష్యమటూ ఉండదు. చదువుసహా సమయపాలన, అభిరుచి వంటి ఏ విషయల్నోఊ తనకంటూ అభిప్రాయం ఏర్పరుచుకోదు. ఎలాంటి కెరియర్‌నెంచుకోవాలనేదానిపై చిన్నప్పటి నుంచి అవగాహన ఉండాలంటున్నారు నిపుణులు. వారి దిశా మార్గాన్ని వారే నిర్ణయించుకొనేలా పెద్దవాళ్లు ప్రోత్సమించాలని సూచిస్తున్నారు.



పిల్లల్లో లక్ష్యం ఏర్పడాలంటే ఆయా రంగాలపై ముందుగా పూర్తి అవగాహనను తల్లిదండ్రులే కల్పించాలి. లక్ష్య నిర్దేశం వల్ల కలిగే లాభాలను చెప్పాలి. పోటీల్లో పాల్గొనాలన్నా కూడా.. లక్ష్యం తప్పనిసరి అని చెప్పాలి. ఇవే వారిలో భవిష్యత్తు లక్ష్యానికి పునాది అవుతాయి. నైపుణ్యాలను పెంచుతాయి. తమను తాము మెరుగుపరుచుకుంటూ.. ఏ రంగంలో అడుగుపెడితే అనుకున్నది సాధిస్తారో నిర్దేశించుకునే స్థాయికెదుగుతారు.

**చిన్నగా...** కొందరు పిల్లలు పాఠశాల నుంచి వచ్చిన వెంటనే హోంవర్క్ పూర్తిచేయడం లక్ష్యమని చెబుతుంటారు. రెండుమూడు రోజులకే దాన్ని మర్చిపోయి దాటవేయడం మొదలుపెడతారు. మరికొందరు పిల్లలకు లక్ష్యమే ఉండదు. సమయం బట్టి పని పూర్తిచేస్తారు లేదా వాయిదా వేస్తారు. ఈ రెండు విధానాలూ సరైనవి కాదు. లక్ష్యమంటే భయపడేంత విషయం కాదని వాళ్లకు చెప్పగలగాలి. చిన్న చిన్న అంశాల్లో వారిని ముందుకు అడుగు వేయించాలి. హోం వర్క్ అంతా ఒకేసారి పూర్తిచేయలేకపోతే రెండు భాగాలుగా చేసి నిర్ణీత సమయంలోపు రాయాలన్నట్టు నేర్పించాలి. అలా చేయడంతో కలిగే ప్రయోజనాలను క్రమేపీ వారే తెలుసుకుందాం.

**ఒక్కొక్కటిగా...** ఇంట్లో అందరికీ అవసరమయ్యే నీళ్లను మంచినీళ్ల సీసాల్లో నింపే పనిని పిల్లలకు అప్పజెప్పాలి. తోటలోని మొక్కలకు నీళ్లు పోయడం, అక్వేరియంలో చేపలకు ఆహారం వేయడం వంటి చిన్నచిన్నవాటిని బాధ్యతలుగా అందించాలి. రోజూ ఆ పనులను వారే పూర్తిచేయాలనే నియమం పెట్టాలి. క్రమేపీ ఇవన్నీ వారికి క్రమశిక్షణ నేర్పుతాయి. ఆయా సమయాలకు వాటిని చేయడం అలవడి, సమయపాలన నేర్చుకుంటారు. క్రమేపీ ఇవన్నీ పిల్లల్లో అభిరుచులను ఏర్పడేలా చేస్తాయి. వాటి నుంచి లక్ష్యాలంటే ఏంటో తెలుసుకుంటారు. మనసుకు నచ్చిన మార్గాన్నెంచుకోవడం మొదలుపెడతారు. అందులో కావాల్సిన ప్రోత్సాహాన్ని పెద్దవాళ్లు అందించి చేయూతనిస్తే చాలు. ❑



## నిష్పక్షపాత అధ్యయనం

రామాయణ, భారత, ఆగవతాది గ్రంథాలు కొందరికి కల్ప వృక్షాలుగా, అమూల్య జ్ఞాన రత్నాల నిధిలా, అన్ని రోగాల నివారణకు పయోగపడే ఔషధాల నిలయంగా గోచరిస్తాయి. మరి కొందరికేమో అవి విష వృక్షాలుగా, మూఢ విశ్వాసాల పుట్టలుగా, పిచ్చి పట్టించే అభూత కల్పనల గుట్టల్లా కనిపిస్తాయి. మనపై వారి ప్రభావం ఉండరాదు. వీరి ప్రభావము ఉండరాదు. మన తలలను వాళ్లకు తాకట్టుపెట్టరాదు. వీరికీ తాకట్టు పెట్టరాదు. ఏది నిజమో, ఏది అబద్ధమో, ఏది మూఢ విశ్వాసమో, ఏది స్వచ్ఛమైన జ్ఞాన రత్నమో, ఏది విషమో, ఏది అమృతమో, ఏది ఉపయోగకరమో ఏది కాదో మనమే తెలుసుకోవాలి, తేల్చుకోవాలి. అంటే మనమే శ్రద్ధగా, నిష్పక్ష పాతంగా ఆగ్రంథాలను అధ్యయనం చేయాలి. కల్పవృక్షము అనువారు ఆ గ్రంథాలను ఒకవైపు నుంచే అధ్యయనం చేసి ఉంటారు. విషవృక్షము అనువారూ మరొక్క వైపు నుంచే అధ్యయనం చేసి ఉంటారు, విషవృక్షము అనువారూ మరొక్కవైపు నుంచే చూసి ఉంటారు. నాణాన్ని రెండు వైపుల నుంచి చూస్తేనే దాని విలువ తెలిసేది. ఒంటి కన్ను చూపు యదార్థాన్ని చూపలేదు, ఒంటి కాలి నడక సజావుగా లక్ష్యాన్ని చేర్చ లేదు. ఆ గ్రంథాల్లో వున్నదంతా పవిత్రమైనదే, సత్యమైనదే అనేవారు మూఢులు కావచ్చు. అట్లే ఆ గ్రంథాల్లో వున్నదంతా పరమచెత్త అనేవారు మూర్ఖులు కావచ్చు. మనము వారెవర్ని నమ్మి వారి వెంట గుడ్డిగా నడువరాదు. మన వివేకాన్ని వినియోగించిలోతైన అధ్యయనం అత్యంత శ్రద్ధగా చేసి వాటిలో ఉండే విలువైన విషయాలను వేరు చేసి, ఇతరులకూ చూపి, ఆచారణలోకి తీసుకెళ్ళాలి. అట్లే సత్యాలను, మూఢ విశ్వాసాలను, మూర్ఖ ఆచారాలను, కాలం చెల్లిన విషయాలను బయటికి తీసి, వాటిని రూపు మాపేదానికి కృషి చేయాలి. అప్పుడే మన బాధ్యతను నిర్వర్తించిన వారమవుతాం. ఊరకే వాటిన్నన్నిటినీ పవిత్రగ్రంథాలని నెత్తిన పెట్టుకొన్నా, పనికిమాలిన గ్రంథాలని పారేసినా మూర్ఖులమే అవుతాం. మన ధర్మాన్ని విస్మరించిన వారమవుతాం. సంఘద్రోహులమవుతాము.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం


## నిమిషాల్లో ఐస్‌క్రీమ్



ఐస్‌క్రీమ్ అనగానే మన బుడతలు పరుగులు పెడుతుంటారు. చిన్న నుంచి పెద్ద వరకు దీన్ని మెచ్చని వారుండరు. అసలే ఎండా కాలం. దీనికి ఉండే డిమాండ్ అంతా ఇంతా కాదు. పాలు, పంచదార, క్రీమ్, కస్టర్డ్ పౌడర్ కలిపి నచ్చిన పండ్లను వేసి తయారు చేసే ఐస్‌క్రీమ్‌ను.. చెబుతుంటేనే నోరూరుతోంది కదూ.. ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా లేకుండా ఇంట్లోనే ఐస్‌క్రీమ్‌ను తయారు చేసుకునే డిజిటల్ మేకింగ్ మెషిన్ ఇది. ఫ్రీజర్‌లో పెట్టాల్సిన పని ఏలకుండా గ్రైండ్ అవుతున్నప్పుడే ఉష్ణోగ్రతలను సమతుల్యం చేస్తూ నిమిషాల్లో నోరూరించే ఐస్‌క్రీమ్ మనకి అందించేస్తోంది.

**ఎలా వాడాలంటే..** ముందుగా ఐస్‌క్రీమ్ తయారీకి కావాల్సిన పదార్థాలన్నింటిని రెడీ ఉంచుకోవాలి. నచ్చిన పండ్ల జ్యూస్‌ను తీసి పెట్టుకోవాలి. ఐస్‌క్రీమ్ మిక్స్ గిన్నెను మెషిన్‌లో పెట్టి, గ్రైండ్ చేసే పెడల్‌ను బిగించాలి. టైమర్‌ను సెట్ చేసి స్విచ్ ఆప్ చేస్తే సాఫ్ట్‌గా, క్రీమీగా ఉండే ఐస్‌క్రీమ్ నిమిషాల్లో మన ముందుంటుంది. స్కూబ్స్ కావాలనుకుంటే బౌల్‌మార్చ ఫ్రీజర్‌లో పెట్టేస్తే సరి. రుచికి, రుచి.. ఆరోగ్యానికి, ఆరోగ్యం అందించే డిజిటల్ ఐస్‌క్రీమ్ మేకింగ్ మెషిన్ భలే ఉంది కదూ.. మీకూ కావాలనిపిస్తుందా.. లేట్ ఎందుకు? ఆన్‌లైన్ వేదికల్లో వెతికేయండి మరి. ❑

## సీజన్‌కు తగ్గట్టుగా మార్పులు ..



సీజన్‌తోపాటు చర్మసంరక్షణలో మార్పులు చేసుకోవడం చాలా అవసరం. వాతావరణంలో మార్పులు చర్మం మీద ప్రభావం చూపుతాయి. ఈ సీజన్‌లో అందాన్ని కాపాడుకునేందుకు ఏం చేయాలంటే..

ఒక టీస్పూన్ చొప్పున కాఫీ పొడి, కొబ్బరినూనె, సగం టీస్పూన్ బియ్యప్పిండి తీసుకొని ఫేస్‌ప్యాక్ తయారుచేసు కోవాలి. ఈ ఫ్యాక్‌ను ముఖం, మెడ చుట్టూ వేళ్లతో మర్దనా చేసినట్లు రాసుకోవాలి. పది నిమిషాల తరువాత వేడినీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ మృతకణాలను తొలగించి, చర్మానికి తాజాదనాన్ని, బిగుతుగుణాన్ని ఇస్తుంది. కొబ్బరినూనెలోని ఫ్యాటీ ఆమ్లాలు చర్మానికి తేమను అందిస్తాయి. కాఫీపొడిలోని యాంటీ ఆక్సిడెంట్లు యవ్వనంగా ఉంచుతాయి. బియ్యపిండి చర్మానికి గట్టిదనాన్ని ఇస్తుంది. వారం రోజులు ఇలా చేస్తే చర్మం కాంతిమంతంగా మారుతుంది. ❑

# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ భారత్ కైవసం




అహ్మదాబాద్: బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో చివరి మ్యాచ్ డ్రాగా ముగియడంతో అప్పటికే అగ్రగామిగా ఉన్న టీమిండియా ట్రోఫీని గెలుచుకుంది. చివరి టెస్టు డ్రాగా ముగిసింది. 3/0తో ఐదోరోజు ఆట ప్రారంభించిన ఆస్ట్రేలియా చివరిరోజుఆటను 175/2 వద్ద ముగించింది. చివరి టెస్టు డ్రాగా ముగిసినప్పటికీ టీమిండియా 2:1 తేడాతో బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీని గెలుపొందింది. స్పిన్ ద్వయం అశ్విన్ జడేజా ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలవగా విరాట్ కోహ్లీ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. 2017 నుంచి ఇప్పటివరకూ నాలుగు బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలను టీమిండియా వరుసగా 2:1 తేడాతో గెలుచుకోవడం గమనార్హం. భారత్‌కు సొంత గడ్డపై వరుసగా 16వ టెస్టు సిరీస్ విజయం కావడం గమనార్హం. శ్రీలంకతోజరిగిన టెస్టులో న్యూజిలాండ్ విజయం సాధించడంతో రోహిత్‌సేన వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరింది. జూన్ ఏడో తేదీ జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో భారత్ తలపడనుంది. అహ్మదాబాద్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఉస్మాన్ ఖవాజా 180, కామెరాన్‌గ్రీన్ 114 సెంచరీలు చేయడంతో ఆస్ట్రేలియా 480 పరుగులుచేసింది.

## చివరిటెస్ట్ మ్యాచ్ డ్రా

## 2:1 తేడాతో భారత్ విజయం

భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 571 పరుగులకు ఆలౌట్ అయింది. శుభ్‌మన్‌గిల్ 128 సెంచరీచేయగా కోహ్లీ 186పరుగులుచేసి కొద్దిలో డబుల్ సెంచరీచేసే ఛాన్స్ కోల్పోయాడు. అక్షర్ పటేల్ 113 బంతుల్లో 79 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగోరోజు మరికాసేపట్లో ముగుస్తుందనగా భారత్ ఆలౌట్ కావడంతో బ్యాటింగ్‌ప్రారంభించిన ఆసీస్ వికెట్ నష్టపోకుండా ఆరోజు ఆటను ముగించింది.

నైట్‌వాచ్‌మెన్‌గా క్రీజ్‌లోకి వచ్చిన కునేమాన్ ఆరుపరుగులుచేసి చివరిరోజు ఉదయాన్నే అశ్విన్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ట్రావిస్ హెడ్ 90, మార్నస్ లబుషేన్ 213 బంతుల్లో 63 పరుగులుచేసి నాటౌట్‌గా కొనసాగాడు. రెండో వికెట్‌కు వీరు 139 పరుగులు జోడించారు. లబుషేన్ భారత బౌలర్లను తీవ్రంగా విసిగించాడు. చివరకు ఆస్ట్రేలియా స్కోరు 173/2 వద్ద మ్యాచ్ డ్రాగా ముగిసినట్లుప్రకటించారు. నాగ్‌పూర్‌వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధిం చింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 177 పరుగులకు ఆలౌట్‌కాగా 400 పరుగులుచేసిన టీమిండియాకు 223 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 91పరుగులకే ఆలౌట్ అయింది. ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్ట్‌లో భారత్ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్‌కాగా ఒదశలో 125 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన అక్షర్‌పటేల్ 74 పోరాటంతో 262 పరుగులకు ఆలౌట్ అయింది. రెండో ఇన్నింగ్స్‌లో జడేజా ఏడు వికెట్లతో చెలరేగడంతో ఆసీస్ 113 పరుగులకే ఆలౌట్ అయి భారత్ ఆరువికెట్ల తేడాతో గెలిచింది. ఇక ఇండోర్ వేదికగా జరిగిన మూడో టెస్టులో ఆసీస్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయంసాధించింది. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 109 పరుగులకే ఆలౌట్ అయింది. బదులుగా ఆస్ట్రేలియా 197 పరుగులుచేసింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో టీమిండియా 163 పరుగులే చేయగా 78/1తో ఆసీస్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో లియాన్ ఏకంగా ఎనిమిది వికెట్లు తీసాడు.




## రెండోసారి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు భారత్

న్యూఢిల్లీ: రెండోసారి వరుసగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌చేరిన తొలి జట్టుగా భారత్ చరిత్రసృష్టించింది. క్రైస్ట్‌చర్చ్ వేదికగా శ్రీలంకతో జరిగిన టెస్టులోన్యూజిలాండ్ థ్రిల్లింగ్‌విక్టరీ అందుకోగానే టీమిండియా అనుకోకుండా డబ్ల్యుటిసి ఫైనల్‌కు అర్హత సాధించింది. గత సైకిల్‌లోనూ డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరిన భారత్ తుదిసమరంలో న్యూజిలాండ్‌చేతిలో ఓడింది. ఇపుడు అదే న్యూజిలాండ్ సాయంతో వరుసగా రెండోసారి టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో అదృష్టం పరీక్షించుకోనుంది. రెండోసారి భారత్ డబ్ల్యుటిసి ఫైనల్‌కు చేరడానికి అనేక సమీకరణాలుకలిసి వచ్చాయి. గత ఏడాదిచివరిలో పాకిస్థాన్ గడ్డపై ఇంగ్లండ్ టెస్టుసిరీస్‌ను క్వీన్‌స్వీప్ చేయడంతోపాటు భారత పర్యటనకు రావడానికిముందు ఆస్ట్రేలియా తమ సొంత గడ్డపై దక్షిణాఫ్రికాను కూడా ఓటమి పాలుచేయడం టీమిండియాకు కలిసి వచ్చింది. బంగ్లాదేశ్‌తోజరిగిన ఏకైక టెస్టులో గెలిచిన భారత్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాలపై కచ్చితంగా గెలిస్తేనే డబ్ల్యుటిసికి అర్హత సాధించే విధంగా ఉంది. తొలిరెండు టెస్టుల్లో ఆస్ట్రేలియాను ఓడించిన రోహిత్‌సేన డబ్ల్యుటిసి ఫైనల్‌దిశగాముందడుగు వేసింది కానీ ఇండోర్‌టెస్టులో ఆస్ట్రేలియా గెలిచింది. అప్పటికే దక్షిణాఫ్రికా రేసునుంచి దాదాపు విరమించగా శ్రీలంకమాత్రమే ఫైనల్‌రేసులో ఉంది. శ్రీలంక డబ్ల్యుటిసి ఫైనల్‌చేరాలంటేన్యూజిలాండ్‌ను ఓడించాలి. కానీ తొలిటెస్టులో న్యూజిలాండ్ గెలవడంతో భారత్‌కు అడ్డంకులు తొలగిపోయాయి. జూన్ ఏడో తేదీ లండన్‌లోని ఓవల్ వేదికగా భారత్ ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యుటిసి జరుగుతుంది. 2021లో తొలిసారి జరిగిన ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతుల్లో ఓడిన భారత్‌ముందు ఇపుడు మరోసారి ఐసిసిట్రోఫీని గెలుచుకునే అవకాశం ఉంది. 2003 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ తర్వాత భారత్ ఆస్ట్రేలియా ఐసిసి ఫైనల్‌లో తలపడనుండటం ఇదే తొలిసారి.

## చివరి బంతికి కివీస్‌ను గెలిపించిన కేన్‌విలియమ్సన్!

క్రైస్ట్‌చర్చ్: శ్రీలంకతోజరిగిన తొలిటెస్టులో న్యూజిలాండ్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించడంతో అహ్మదాబాద్‌టెస్టు విక్టరీతో సంబంధం లేకుండానే భారత్‌ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరింది. ఐదోరోజు న్యూజిలాండ్ విజయానికి 257 పరుగులు అవసరం కాగా శ్రీలంక విజయానికి తొమ్మిది వికెట్లదూరంలో నిలిచింది. కేన్ విలియమ్సన్ అజేయ సెంచరీకి డారెల్‌మిచెల్ 81 పరుగులతో తోడు కావడంతో కివీస్ విజయం సాధించింది. ముందు బ్యాటింగ్‌చేసిన ఎలంక 355 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ కుణరత్నే 50, కుశాల్‌మెండిస్ 87, అర్ధసెంచరీలుచేసారు. మాథ్యూస్ 47, ధనుంజయ డిసిల్వా 46 పరుగులతో రాణించారు. బదులుగా న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 373 పరుగులుచేసింది. కివీస్ ఒదశలో 260 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. కానీ డారెల్‌మిచెల్ 102, మ్యాట్‌హెన్రీ 72పరుగులతోరాణించడంతో శ్రీలంకపై తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించారు. మాథ్యూస్ సెంచరీతో శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 302 పరుగులకు ఆలౌట్ అయింది. నాలుగోరోజు ఆటముగిసేసమయానికి డెవాన్ కాన్వే వికెట్ కోల్పోయి 28/1వద్ద ఆటముగించింది. ఐదోరోజు ఉదయం లాథమ్ 24, నికొలస్ 20 వికెట్లనుకోల్పోయిన కివీస్ 90 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఈదశలో కేన్ విలియమ్సన్ 194 బంతుల్లో 121పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచారు. డారెల్‌మిచెల్ 86బంతుల్లో 81 పరుగులుచేసి న్యూజిలాండ్‌నుఆదుకున్నారు. వర్షం కారణంగా మ్యాచ్‌కు కాసేపు అంతరాయం కలిగింది. మ్యాచ్ తిరిగిప్రారంభం అయ్యాక కేన్, మిచెల్ శ్రీలంక బౌలర్లతో ఆడుకున్నారు. జట్టుస్కోరు 266 పరుగులవద్ద ఆరోవికెట్‌గా మిచెల్ ఔట్ అయ్యాడు. ఓ ఎండ్‌లో వికెట్లుపడుతున్నా మరోఎండ్‌లోనిలిచిన విలియమ్సన్ కివీస్‌ను రెండువికెట్ల తేడాతో గెలిపించాడు.

## డబ్ల్యుటిసి ఫైనల్‌కు రోహిత్‌ప్లాన్!



అహ్మదాబాద్: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాను ఓడించిన టీమిండియా సిరీస్ గెలవడంతోపాటు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు అర్హతసాధించింది. జూన్‌ఏడో తేదీ లండన్‌వేదికగా భారత్ ఆస్ట్రేలియాలమధ్య ప్రపంచ టెస్ట్‌ఫైనల్స్ జరుగుతుంది. ఈలోపే ఇరుజట్లమధ్య వన్డేసిరీస్‌తోపాటు ఐపిఎల్‌జరుగుతుంది. ఐపిఎల్ ఫైనల్‌ముగిసిన తొమ్మిదిరోజులకే భారత ఆటగాళ్లు డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆసీస్‌తో తలపడాల్సి ఉంది. వేర్వేరు ఫ్రాంచైజీల తరపున ఆడుతున్న ఆటగాళ్లు అంతాకలిసి ఓచోట చేరి లండన్ వెళ్లడం, బలమైన ఆస్ట్రేలియా జట్టును ఓడించడం అంత తేలికేమీ కాదు. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్‌సైతం ఇదే అన్నాడు. కానీ డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం ఆటగాళ్ల సన్నద్ధతను పెంచడంకోసం కెప్టెన్‌రోహిత్ ఓప్లాన్ వేసాడు. ఐపిఎల్‌లో పది ఫ్రాంచైజీలు ఆడుతున్నాయని,మే 21నాటికి ఆరుజట్లు ప్లే ఆఫ్‌రేసునుంచి విరమిస్తాయని,ప్లేఆఫ్స్ చేరలేని జట్లకు ఆటగాళ్లను త్వరగా లండన్ విమానం ఎక్కించి అక్కడిపరిస్థితులను అలవాటుపడేలాచూస్తామని అక్కడ వాళ్లు వీలనంతగా ఎక్కువ ప్రాక్టీస్‌చేసేలాచూస్తామని అహ్మదబాద్ టెస్టుముగిసిన అనంతరం రోహిత్‌శర్మ అన్నాడు. అయితేప్రాక్టికల్‌గా అమలుచేయలేమని చెపుతున్నారు. ముంబయి జట్టులో రోహిత్, బుమ్రా, ఆర్సీబీలో కోహ్లీసిరాజ్, చెన్నైలో జడేజా,రాజస్థాన్‌రాయల్స్‌లో అశ్విన్ గుజరాత్ టైటాన్స్‌లో శుభ్‌మన్‌గిల్, లక్నోలో కెఎల్‌రాహుల్ ఇలా వేరువేరు ఫ్రాంచైజీలకు ఆడుతున్నారు. ఐపిఎల్‌తోపాటు ఐసిసిట్రోఫీ గెలవడంకూడా ప్రతిష్టాత్మకమే టీమిండియాకు తొలిప్రాధాన్యంయిచ్చి డబ్ల్యుటిసికి ఎంపికయని ఆటగాళ్లంతా ఐపిఎల్‌ను పక్కనపెట్టి ముందుగానే లండన్ విమానం ఎక్కడం మంచిదనిక్రికెట్ పండితులు చెపుతున్నారు. అటు ఐపిఎల్, ఇటు డబ్ల్యుటిసి ఫైనల్ బిసిసిఐ ముందు పెద్ద సవాలే. ఎలా డీల్‌చేస్తారో చూడాలి. మొదటిసారి ఫైనల్‌లో ఓడినా లక్కీగా రెండోసారి ఫైనల్‌లో తలపడే అవకాశాన్ని బిసిసిఐ రెండు చేతులా ఒడిసిపట్టుకోవాల్సిందే.

## అఫ్ఘాన్‌తో టి20 సిరీస్‌కు పాక్ కెప్టెన్ షాదాబ్!




కరాచి: పాకిస్థాన్ జట్టుకు కొత్త కెప్టెన్ వచ్చాడు. ఆఫ్ఘనిస్తాన్‌తోజరిగే టి20 సిరీస్‌కోసం పాక్‌జట్టు కీలక ఆటగాళ్లకు విశ్రాంతికల్పించడంతో కొత్త కెప్టెన్‌ను ఎంపికచేసింది. గత రెండేళ్లుగా పరిమిత ఓవర్లలో క్రికెట్‌లోవైస్‌కెప్టెన్‌గా కొనసాగుతున్న ఆల్‌రౌండర్ షాదాబ్‌ఖాన్‌కు పిసిబి కెప్టెన్సీ పగ్గాలు అప్పగించింది. ఈనెల 24న ప్రారంభం కానున్న మూడు టి20 సిరీస్‌లో ఆతడి నాయకత్వంలోనే పాక్‌జట్టు బరిలోకి దిగనుంది. రెగ్యులర్‌కెప్టెన్ బాబర్ ఆజమ్ ఓపెనర్ ఫకార్ జమాన్‌పేసర్లు హారీస్ రవూఫ్ షాహీన్ అఫ్రదిఈలతోపాటు వికెట్‌కీపర్ బ్యాటర్ మహ్మద్‌రిజ్వాన్‌కు పాకిస్థాన్‌మేనేజ్‌మెంట్‌విశ్రాంతి కల్పించింది. 2024 టి20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని ఆటగాళ్లపై పనిభారం తగ్గించడానికి కొత్త ఆటగాళ్లనుపరీక్షించడానికి పిసిబి ఈ నిర్ణయం తీసుకుంది. ఆసిఫ్ ఆలీ, హైదర్ ఆలీ, మహ్మద్ హస్నైన్, ఖుష్దిల్‌షా లాంటి ఆటగాళ్లు పాక్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయారు. గత ఏడాది చివరిలో ఆసీస్ గడ్డపై జరిగిన టి20 ప్రపంచకప్‌లో పేలవమైన ఫామ్ రావడంతో పిసిబి వీరిపై వేటువేసింది. ఈ నలుగురి స్థానంలో ఆన్‌క్యాప్డ్ ఆటగాళ్లు ఇహ్సానుల్లా సయిమ్ ఆయుబ్ తయ్యాబ్ తాహిర్ జమాన్‌ఖాన్‌లను 15 మంద ఇసభ్యులున్న జట్టులోకి తీసుకుంది. అబ్దుల్లా షఫీక్, ఆజమ్‌ఖాన్,ఫహీమ్ అష్రాఫ్, ఇమాద్ వసీమ్‌లకు సైతం పిలుపునిచ్చింది. ఆఫ్ఘనిస్తాన్‌తో టి20 సిరీస్‌కె షాహీన్‌అఫ్రిదిని కెప్టెన్‌గా ఎంపికచేయాలని పిసిబి భావించింది. అయితేచివరకు షాదాబ్‌ఖాన్‌పేరును కెప్టెన్‌గా తెరపైకి తెచ్చారు. పూర్తిఫిట్‌గా ఉన్న బాబర్‌కు విశ్రాంతికల్పించి వేలిగాయంతో ఇబ్బందిపడుతున్న షాదాబ్‌ఖాన్‌ణు కెప్టెన్ చేయడం ఏంటని పాకిస్థానీ నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. ఇక పాక్‌జట్టులోకెప్టెన్ షాదాబ్‌ఖాన్‌తోపాటు అబ్దుల్లా షఫీక్, ఆజమ్‌ఖాన్,ఫహీమ్ అష్రాప్, ఇఫ్తికార్ అహ్మద్, ఇహ్సానుల్లాహ్, ఇమాద్ వసీమ్, మహ్మద్ హ్యారిస్, మహ్మద్‌నవాజ్ మహ్మద్ వసీం జూనియర్, నసీమ్‌షా, జమాన్‌ఖాన్, తయ్యాబ్ తాహిర్, షాన్ మసూద్, నయిమ్ ఆయూబ్‌లు ఉంటారు.

## బంగారం ధరలు పైపైకి



ముంబై, మార్చి 13: బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. వరుసగా నాలుగు రోజులుగా బంగారం ధరలు పెరిగాయి. నాలుగు రోజుల్లో దాదాపు రూ.1500కుపైనే పెరిగింది. సోమవారం హైదరాబాద్‌లో బంగారం ధరలు చూస్తే ఆభరణాల తయారీకి ఉపయోగించే బంగారం 10 గ్రాముల ధర రూ.290 పెరిగి రూ.52,160 నుంచి రూ.51,450 ధరలకు చేరుకుంది. ఇక గతవారం స్వచ్ఛమైన బంగారం ధర రూ.56వేలలోపు ఉండగా, ఇప్పుడు రూ.57 వేల మార్క్ దాటేసింది. హైదరాబాద్‌లో స్వచ్ఛమైన బంగారం ధర 10 గ్రాముల ధర రూ.330 పెరిగి రూ.56,890 నుంచి రూ.57,220 ధరకు చేరుకుంది. మరోవైపు వెండి ధర కూడా రూ.800 పెరిగి రూ.69,500లుగా ఉంది. గత మూడు రోజుల్లో కిలో వెండిపై రూ.2,200 ధర పెరిగింది. మార్చి 10 నుంచి మార్చి 13 వరకు 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,550 పెరగ్గా, 24 క్యారెట్ల ధర రూ.1,690 పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్‌లో కూడా బంగారం, వెండి ధరలు భారీగాపెరిగాయి. గోల్డ్ 2023 ఏప్రిల్‌ఫ్యూచర్స్ 0.79శాతం అంటే రూ.445 పెరిగి రూ.56,595 వద్ద ట్రేడవుతోంది. ఎంసిఎక్స్‌లో సిల్వర్ 2023మే ఫ్యూచర్స్ 1.03శాతం అంటే రూ.645 పెరిగి రూ.63,535 వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో కూడా బంగారం ధర భారీగా పెరిగింది. ప్రస్తుతం ఔన్స్ బంగారం ధర 1,880.20 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ధర స్వల్పంగా పెరిగింది. ఔన్స్ సిల్వర్ ధర 21.00 డాలర్ల దిగువలోనేఉంది. ప్రస్తుతం 20.82 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## యుఎస్ సిగ్నేచర్ బ్యాంకు క్లోజ్

వాషింగ్టన్, మార్చి 13: సిలికాన్ వ్యాలీ బ్యాంకు ఉదంతం ఇంకాప్రకంపనలు సృష్టిస్తుండగానే, అమెరికాలో మరో బ్యాంకు మూతపడింది. క్రిప్టో పరిశ్రమతో ఎక్కువగా సంబంధాలున్న సిగ్నేచర్ బ్యాంకును మూసివేస్తున్నట్లు అక్కడి నియంత్రణ సంస్థలు ఆదివారం సాయంత్రం ప్రకటించాయి. కేవలం రెండురోజుల వ్యవధిలోనే అమెరికాలో ఇలా కీలక బ్యాంకులు మూతపడడంతో బ్యాంకింగ్ రంగంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. సిగ్నేచర్ బ్యాంకును 'ది ఫెడరల్ డిపాజిట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎఫ్‌డిఐసి)' తన నియంత్రణలోకి తీసుకుంది. సిగ్నేచర్‌కు గత యేడాది ముగిసే నాటికి 110.36 బిలియన్‌డాలర్ల ఆస్తులు, 88.59 బిలియన్ డాలర్ల డిపాజిట్లున్నాయి. అయితే ప్రస్తుతం బ్యాంకు డిపాజిటర్లు తమ నిధులను ఉపసంహరించు కునేందుకు అనుమతి ఉంటుందని ఎఫ్‌డిఐసి పేర్కొంది. అందుకోసం తాత్కాలికంగా ఓ 'బ్రిడ్జ్ బ్యాంకు'ను ఏర్పాటు చేశామని తెలిపింది. దీని ద్వారా సిగ్నేచర్ కస్టమర్లు, డిపాజిటర్లు తమ నిధులకు యాక్సెస్ పొందవచ్చని పేర్కొంది. ఈ తాత్కాలిక బ్యాంకు గ్రెగ్ కార్మికేల్ అనే బ్యాంకింగ్ నిపుణుడిని సిఇఒగా నియమించింది. సిగ్నేచర్ బ్యాంకు న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న ఓ వాణిజ్య బ్యాంకు. స్థిరాస్తి, డిజిటల్ అసెట్స్ బ్యాంకింగ్ సహా మొత్తం తొమ్మిది విభాగాల్లో ఈ బ్యాంకు సేవలందిస్తోంది. గత యేడాది సెప్టెంబరు నాటికి ఈ బ్యాంకు డిపాజిట్లలో మూడో వంతు క్రిప్టో రంగం నుంచి వచ్చినవే. అయితే తమ క్రిప్టో ఆధారిత డిపాజిట్లను త్వరలోనే 8 బిలియన్ డాలర్లకు కుదించుకుంటామని డిసెంబరులో బ్యాంకు ప్రకటించింది. మరోవైపు తమ సిఇఒ జోసెఫ్ డీపావోలో సీనియర్ సలహాదారుగా మారనున్నారని ఫిబ్రవరిలోనే తెలిపింది. ఆయన స్థానంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎరిక్ హోవెల్ బాధ్యతలు స్వీకరిస్తారని పేర్కొంది. బ్యాంకు ప్రారంభమైన 2001 నుంచి డీపావోలో సిఇఒ, అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకు పతనానికి కారణమైన వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. అలాగే డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, పన్ను చెల్లింపుదారులు సహా మొత్తం ఆర్థిక వ్యవస్థను రక్షించేలా నియంత్రణ సంస్థలు ఒక పరిష్కారాన్ని కనుగొన్నాయని, అందుకు తాను హర్షిస్తున్నానని తెలిపారు.




## ఎస్ బ్యాంకు షేర్లు పతనం




ముంబై, మార్చి 13: ఎస్ బ్యాంకు షేర్లు సోమవారం నష్టాల్లో కొనసాగాయి. ఉదయం దాదాపు 12శాతం క్షీణించి రూ.14.40 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరింది. కొనుగోళ్ల మద్దతుతో తర్వాత కనిష్టాల నుంచి పుంజుకుంది. ఇంట్రాడేలో 3.94శాతం క్షీణించి రూ.15.85 వద్ద ట్రేడయింది. ఆర్‌బిఐవిధించిన మూడేళ్ల లాకిన్ గడువు సోమ వారం ముగియనుంది. దీంతో వ్యక్తిగత ఇన్వెస్టర్లతో పాటు ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల నుంచి ఎస్ బ్యాంకు షేర్లకు అమ్మకాలు వెల్లువెత్తొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నేతృత్వంలోని 9 బ్యాంకుల కన్సార్టియం 2020 మార్చిలో ఎస్ బ్యాంకులో సుమారు 49శాతం వాటాను కొనుగోలు చేసింది. రూ.2 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరును రూ.8 ప్రీమియంతో కలిపి రూ.10కి కొనుగోలు చేసింది. ఆర్‌బిఐ ఉద్దీపన ప్రణాళికలో భాగంగా, ఈ వాటా కొనుగోలుకు ఎస్‌బిఐ ముందుకొచ్చిన విషయం విదితమే. ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు కూడా ఈ షేర్లను విక్రయించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మొత్తం మీద రిటైల్, హెచ్‌ఎన్‌ఐలు, ఎన్‌ఆర్‌ఐలు వంటి వ్యక్తిగత ఇన్వెస్టర్ల వద్ద 135 కోట్ల ఎస్ బ్యాంకు షేర్లు లాకిన్ గడువులో ఉన్నాయి. మరో 6.7 కోట్ల షేర్లు ఈటిఎఫ్‌ల వద్ద ఉన్నాయి.

## జనరల్ మోటార్స్‌తో హ్యుండాయ్ డీల్

న్యూఢిల్లీ, మార్చి 13: మహారాష్ట్రలో ఉన్న తలెగావ్‌లోని జనరల్ మోటార్స్ తయారీ కేంద్రాన్ని కొనుగోలు చేసేందుకు 'టర్మ్ షీట్'పై సంతకం చేసినట్లు హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ సోమవారం ప్రకటించింది. భూమి, భవనాలు, యంత్రాలు, ఇతర సామగ్రి కొనుగోలు ఒప్పందంలో ఉన్నట్లు వెల్లడించింది. ఈ ఒప్పందం విలువ ఎంత అనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఈ ఒప్పందం ఇంకా ప్రాథమిక దశ మాత్రమేనని పేర్కొంది. నియంత్రణా సంస్థల అనుమతికి ముందే ఇంకా కొన్ని అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని తెలిపింది. అవన్నీ ఖరారైతేనే కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది. హ్యుండాయ్ మోటార్ ఇండియా గత 26యేళ్లుగా చెన్నై ప్లాంట్‌లోనే



వాహనాల తయారీ చేపడుతోంది. ఆ ప్లాంట్ వార్షిక సామర్థ్యం 7.50 లక్షల యూనిట్లు. గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో తయారీ సామర్థ్యాన్ని కూడా పెంచుకోవాలని కంపెనీ భావిస్తోంది. పైగా హ్యుండాయ్ మోటార్ కార్పొరేషన్‌కు హెచ్‌ఎంఐఎల్ ప్రధాన ఎగుమతి వనరుగా ఉంది. ప్రస్తుతం ఇక్కడి నుంచే ఆఫ్రికా, పశ్చిమాసియా, లాటిన్ అమెరికా, ఆస్ట్రేలియా, ఆసియా-పసిఫిక్ ప్రాంతాలకు వాహనాలు ఎగుమతి అవుతున్నాయి.

## టాప్‌గేర్‌లో బాలెనో సేల్స్

ముంబై, మార్చి 13: భారతదేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ 'మారుతి సుజుకి' గత నెలలో మంచి అమ్మకాలను సాధించింది. అమ్మకాలపరంగా కంపెనీ 2022 ఫిబ్రవరి కంటే 10శాతం పెరుగుదలను నమోదు చేసింది. మారుతి సుజుకీ అమ్మకాల్లో బాలెనో 18,592 యూనిట్లను విక్రయించి క్రితం యేడాది ఇదే నెలకంటే 47.91 శాతం వృద్ధిని నమోదుచేసింది. 2022 ఫిబ్రవరిలో దీని అమ్మకాలు 12,570 యూనిట్లు. తర్వాత వరుసలో 18,114 యూనిట్ల అమ్మకాలతో స్విఫ్ట్ నిలిచింది. అయితే స్విఫ్ట్ అమ్మకాలు మునుపటి సంవత్సరం కంటే 4.11శాతం తగ్గాయి. 56.82శాతం పెరుగుదలతో మారుతి ఆల్టో మూడవ స్థానంలో నిలిచింది. ఆల్టో అమ్మకాలు గత నెలలో 18,114 యూనిట్లు. వ్యాగన్-ఆర్ అమ్మకాలు 16,889 యూనిట్లు కాగా, డిజైర్ సేల్స్ 16,798 యూనిట్లతో ఐదవ స్థానంలో నిలిచింది. డిజైర్ అమ్మకాలు 2022లో 3.67శాతం తగ్గాయి. బ్రెజ్జా, ఈకో అమ్మకాలు వరుసగా 15,787, 11,352 యూనిట్లు. ఈ యేడాది దేశీయ మార్కెట్లో విడుదలైన గ్రాండ్ విటారా ఏకంగా 9,183 యూనిట్ల అమ్మకాలతో టాప్10లో ఒకటిగా నిలిచింది. ఎర్టిగా, ఇగ్నిస్ రెండూ 6,472 యూనిట్లు, 4,749యూనిట్లను విక్రయించి తొమ్మిది, పదవ స్థానాల్లో నిలిచాయి. ఎస్‌విబి, సిగ్నేచర్ బ్యాంకు పతనానికి కారణమైన వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. అలాగే డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయని హామీ ఇచ్చారు. ఉద్యోగులు, చిన్నవ్యాపారాలు, పన్నుచెల్లింపుదారులు మొత్తం ఆర్థికవ్యవస్థను రక్షించేలానియంత్రణ సంస్థలు ఒక పరిష్కారాన్ని కనుగొన్నాయని, అందుకు తాను హర్షిస్తున్నానని తెలిపారు.



# వాణిజ్యం

## స్టాక్‌సూచీలపై ఎస్వీబి ఎఫెక్ట్

### బ్యాంకు సూచీలు భారీ పతనం

ముంబై, మార్చి 13: దేశీయ స్టాక్ మార్కెట్లలో సూచీలు సోమవారం భారీ నష్టాలు మూటగట్టుకున్నాయి. మూడోరోజు కూడా మార్కెట్లు నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాల్లో సూచీలు లాభాలతో ట్రేడింగ్ ప్రారంభించిన కొద్దిసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. మార్కెట్ల సమయం గడిచేకొద్దీ దిగజారుతూనే ఉన్నాయి. ఇంట్రాడే గరిష్టాల నుంచి సెన్సెక్స్ ఏకంగా 1200 పాయింట్లకుపైగా నష్టపోయింది. నిఫ్టీ ఫిబ్రవరి నెల కనిష్టం కంటే కిందకు దిగజారింది. సిలికాన్‌వ్యాలీ బ్యాంక్ పతనం, సిగ్నేచర్ బ్యాంక్ మూసివేతతో ప్రపంచ మార్కెట్ల సెంటిమెంట్ బలహీనపడింది. ఈ సంక్షోభం తీవ్రత ఇంకా ఏస్థాయిలో ఉంటుందోనన్న ఆందోళనలున్నాయి. సెన్సెక్స్ 59.033.77వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 58,094.55 వద్ద కనిష్టాన్ని నమోదుచేసింది. చివరకు 897.28 పాయింట్ల నష్టంతో 58,237.85 వద్దస్థిరపడితే నిఫ్టీ 17,421.90 వద్దప్రారంభం అయి 17,113.45 వద్ద కనిష్టానికి చేరింది. చివరకు 258.60 పాయింట్లు నష్టపోయి 17,154.30 వద్ద ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువలు 82.11 రూపాయల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో టెక్ మహీంద్రా మినహా అన్ని షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్‌బిఐ, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, ఇన్ఫోసిస్ అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు ఎక్కువ నష్టపోయాయి. బ్యాంకు నిఫ్టీ సుమారుగా 850 పాయింట్లు నష్టపోయింది. ఇండస్ ఇండ్ బ్యాంకు 7.33శాతం, ఎస్‌బిఐ 3.15శాతం, యాక్సిస్ బ్యాంకు 2.11 శాతం నష్టపోయాయి. సిఎస్ ఇండస్ట్రియల్ సర్వీసెస్‌లో వాటాను కొనుగోలు చేసేందుకు ఎల్గీ ఎక్విప్‌మెంట్స్ అమెరికా యూనిట్ ఒప్పందం కుదుర్చుకుంది. దీనితో ఎల్గీ షేరు 1.81శాతం లాభపడి 477.50 వద్ద ముగిసింది. అదానీగ్రూప్‌లోని పది కంపెనీల్లో ఐదు షేర్లు ఎగువకు చేరాయి. మిగిలినవన్నీ నష్టపోయాయి. బలహీన మార్కెట్‌లోనూ అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పవర్, అదానీ టోటల్‌గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్ అప్పర్ సర్క్యూట్‌ని తాకడం గమనార్హం. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.49శాతం నష్టపోయింది. రిలయన్స్ షేర్లు ఇంట్రాడేలో 1.8శాతం నష్టపోయి 2281వద్ద 52 వారాల కనిష్టానికి చేరింది. చివరకు 1.65శాతం నష్టపోయింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.